# కరీంనగర్ వార్త



కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

గురువారం 20 నవంబర్ 2025 16 పేజీలు


## సిబిఐ విచారణతో మంథనిలో వేడెక్కిన రాజకీయం

### న్యాయవాద దంపతుల హత్య కేసులో దూకుడు పెంచిన సిబిఐ





మంథని ప్రభాతవార్త: దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన న్యాయవాద దంపతులు వామన్ రావు నాగమణిల దారుణ హత్య కేసులో సుప్రీంకోర్టు ఆదేశంతో సిబిఐ చేస్తున్న విచారణలో దూకుడు పెంచడంతో మంథని ప్రాంతంలో రాజకీయంగా వేడెక్కింది. మంథని మండలం గుంజపడుగు గ్రామానికి చెందిన గట్టు వామన్ రావు దంపతులను రామగిరి మండలం కల్వచర్ల వద్ద నడిరోడ్డు పైన దారుణంగా నరికి చంపిన కేసు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే.

2లో

# మంథని టు మహారాష్ట్ర

### రేషన్ బియ్యం అక్రమ రవాణా

### ప్రేక్షక పాత్ర వహిస్తున్న అధికారులు

### డీలర్లే పాత్రధారులు, సూత్రధారులు





మంథని ప్రభాతవార్త: ప్రభుత్వాలు పేదలకు అందిస్తున్న సబ్సిడీ సన్న బియాన్ని రేషన్ డీలర్లు అధికారులతో కుమ్మక్కై పేదలకు దక్కాల్సిన బియ్యాన్ని యదేచ్చగా సరిహద్దులను దాటిస్తు మహారాష్ట్ర కు తరలిస్తున్నారు. మండలంలోని పలువురు డీలర్లు సిండికేట్‌గా ఏర్పడి పేదలకు అందించాల్సిన బియ్యాన్ని వారికి మాయమాటలు చెప్పి వేలిముద్రలు వేయించుకుని లబ్దిదారులకు నిత్యవసర సరుకులు అందించి లేని పక్షంలో డబ్బులు ఆశ చూపెట్టి వారికి దక్కాల్సిన బియ్యాన్ని సమీకరించి వాహనాల్లో యదేచ్చగా సరిహద్దులను దాటిస్తున్నారు. ఇదంతా సంబంధిత అధికారుల కన్ను సన్నల్లో జరుగుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.

2లో




3లో

## మారేడుమిల్లిలో మరో ఎన్ కౌంటర్

7మంది మావోయిస్టు హతం

మృతుల్లో ముగ్గురు మహిళలు

రంపచోడవరం చేరుకున్న హిడ్మా

కుటుంబ సభ్యులు..?

మృతదేహాలను అప్పగించే అవకాశం..



## టెంపరేచర్ టెన్షన్..!

ఎండలో చలి ! ఆపై ఈదురుగాలులు

పడిపోతున్న ఉష్ణోగ్రతలు.. వణికి పోతున్న జనం

చలి పులి ఉగ్రరూపం.. వాహనదారులు ప్రయాణాలు జాగ్రత్త!

2లో

మల్యాల, ప్రభాత వార్త : ఉదయం 7 గంటల వరకు చలి... పగలేమో ఎండ అందులోనే చలిగాలులు.. ఇక సాయంత్రం ఆరు దాటితే మళ్లీ చలి పులి బయలుదేరి ఉదయం 7 గంటల దాకా మంచు గడ్డలు కట్టేలా చలి కుమ్మరిస్తూ చలి తీవ్రత మరింత పెరగడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు, గత వారం రోజుల నుండి కనిష్ట ఉష్ణోగ్రతలు పడిపోవడంతో చలి తీవ్రత పెరిగి పోతుంది.



2లో

## ఖనిలో దారి మైసమ్మ గుళ్ల కూల్చివేతపై హైకోర్టు ఆగ్రహం

### అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని పిటిషన్

### చట్టం ప్రజలకు ఒకటి.. అధికారులకు మరోకటా..? హైకోర్టు ప్రశ్న

గోదావరిఖని, ప్రభాతవార్త: రామగుండం నగర పాలక సంస్థ అధికారులు దారి మైసమ్మ గుళ్ల కూల్చివేత ఘటనపై గౌరవ హైకోర్టు లో పిటిషన్ దాఖలైంది. సామాజిక కార్యకర్త మద్దెల దినేష్ వారిచే దాఖలైన ఈ పిటిషన్‌లో, గుళ్లను అక్రమంగా కూల్చిన అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరినట్టు తెలిపారు. నవంబర్ 5 అర్ధరాత్రి వేళలో 'దొంగల్లా' అధికారులు జేసీబీలతో గుళ్లను కూల్చివేసారని దినేష్ ఆరోపించారు.

# మంథని టు మహారాష్ట్ర

## రేషన్ బియ్యం అక్రమ రవాణా

### ప్రేక్షక పాత్ర వహిస్తున్న అధికారులు

### డీలర్లే పాత్రధారులు సూత్రధారులు



మంథని ప్రభాతవార్త: ప్రభుత్వాలు పేదలకు అందిస్తున్న సబ్సిడీ సన్న బియ్యాన్ని రేషన్ డీలర్లు అధికారులతో కుమ్మకై పేదలకు దక్కాల్సిన బియ్యాన్ని యదేచ్ఛగా సరిహద్దులను దాటిస్తు మహారాష్ట్ర కు తరలిస్తున్నారు. మండలంలోని పలువురు డీలర్లు సిండికేట్ గా ఏర్పడి పేదలకు అందించాల్సిన బియ్యాన్ని వారికి మాయమాటలు చెప్పి వేలిముద్రలు వేయించుకుని లబ్ధిదారులకు నిత్యావసర సరుకులు అందించి లేని పక్షంలో డబ్బులు ఆశ చూపెట్టి వారికి దక్కాల్సిన బియ్యాన్ని సమీకరించి వాహనాల్లో యదేచ్ఛగా సరిహద్దులను దాటిస్తున్నారు. ఇదంతా సంబంధిత అధికారుల కన్ను సన్నల్లో జరుగుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. రేషన్ బియ్యాన్ని పలు సార్లు అక్రమంగా తరలిస్తున్న వారిని పోలీసులు పట్టుకొని కేసు నమోదు చేసినను ఆ కేసులు నామమాత్రంగా ఉండటంతో తిరిగి అక్రమ దారులు రేషన్ బియ్యాన్ని యధావిధిగా ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. మంథని పట్టణానికి చెందిన పలువురు వ్యక్తులు ఈ బియ్యం దందాను బాహాటంగా నడిపిస్తున్నారు. మంథని మండలం సిరిపురం గ్రామ శివారులోని సిరిపురం బ్యారేజ్ వద్ద ఉన్న వంతెన పై నుండి ఈ రేషన్ బియ్యాన్ని మహారాష్ట్ర తో పాటు ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. ప్రతిరోజు రేషన్ బియ్యం ప్రత్యేక వాహనాల్లో సిరిపురం బ్యారేజ్ నుండి మహారాష్ట్రకు తరలి వెళ్తున్న పోలీసులు గాని రెవెన్యూ సిబ్బంది గాని వాటిని పట్టుకోలేక పోతున్నారు. మంథని ప్రాంతానికి చెందిన కొంతమంది వ్యక్తులు అక్రమంగా రేషన్ బియ్యం తరలించే వారితో కుమ్మక్కై రేషన్ బియ్యం తరలించే వాహనాలను వారు దగ్గరుండి సరిహద్దులను దాటిస్తున్నట్లు తెలుస్తుంది. వీరు పోలీసులు, రెవెన్యూ అధికారుల తో సంబంధాలు కలిగి ఉండటంతో రేషన్ బియ్యం సులువుగా సరిహద్దులు దాటి మహారాష్ట్ర చేరుకుంటున్నాయి. రేషన్ దుకాణాలపై నిఘా కరువుమంథని మండలంలోని రేషన్ దుకాణాల పైన నిత్యం ఆరోపణలు వస్తున్న ను సంబంధిత అధికారులు మాత్రం వాటి పైన ఎలాంటి నిఘాను పెట్ట లేక పోతున్నారు. కేవలం నామ మాత్ర తనిఖీలు నిర్వహించి చేతులు దులుపుకుంటున్నారు. అధికారులు పెద్దగా రేషన్ దుకాణాల పైన దృష్టి పెట్టక పోవడంతో డీలర్లు యదేచ్ఛగా తమ దందాలను తాము చేసుకుంటున్నారు. పట్టణంలోని పలు దుకాణాల నుండి పేదలకు అందించాల్సిన రేషన్ బియ్యాన్ని అక్రమంగా నిల్వ ఉంచుకున్న వారి పైన కేసులు నమోదు చేసినను సదరు డీలర్ల లో ఎలాంటి మార్పు రావడం లేదు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా సన్న బియ్యాన్ని పేదలకు అందిస్తున్నాను డీలర్లు తమ అక్రమ దందాలు మాత్రం వదిలిపెట్టడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రేషన్ దుకాణాల పైన సరైన నిఘాను పెట్టి ఎప్పటికప్పుడు స్టాక్ రిజిస్టర్ల ను పర్యవేక్షి స్తూ అక్రమ చర్యలకు పాల్పడే వారి పైన చర్యలు తీసుకోవాలని మంథని ప్రాంత ప్రజలు కోరుతున్నారు. సిరిపురం బ్యారేజ్ వద్ద చెక్ పోస్ట్ ను ఏర్పాటు చేయాలిమంథని , కమాన్పూర్ రామగిరి మండలాల నుండి ప్రతిరోజు వందలాది క్వింటాల్ల రేషన్ బియ్యం సిరిపురం బ్యారేజ్ పైనుండి మహారాష్ట్ర తో పాటు ఇతర ప్రాంతాలకు అక్రమంగా తరలి వెళ్తుంది. అనేకసార్లు ఇదే వంతెన పై నుండి తరలిస్తున్న రేషన్ బియ్యం అధికారులు పట్టుకున్న సందర్భాలు అనేకం ఉన్నాయి. పోలీసులు రెవెన్యూ సిబ్బంది పర్యవేక్షణలో సిరిపురం బ్యారేజీ వద్ద చెక్ పోస్ట్ ను ఏర్పాటుచేసి అక్రమంగా సరిహద్దులు దాటుతున్న సబ్సిడీ బియ్యాన్ని నివారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ విషయం పైన జిల్లా అధికారులు స్పందించి ప్రత్యేక దృష్టిని సారించాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.



# వయోవృద్ధుల చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ కలెక్టరేట్,ప్రభాతవార్త: తల్లిదండ్రులు వయోవృద్ధుల పోషణ సంరక్షణ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని, వయోవృద్ధులకు త్వరితగతిన న్యాయం అందించాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ వేడుకలను మహిళలు, పిల్లలు, వికలాంగులు, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఆడిటోరియంలో బుధవారం నిర్వహించారు. (అక్టోబర్ 1న ఎన్నికల షెడ్యూల్ కారణంగా ప్రస్తుతం నిర్వహించారు). ఈ కార్యక్రమానికి హాజరైన కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ వయోవృద్ధుల కోసం ప్రభుత్వం అందిస్తు న్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. వృద్ధుల సామా జిక భద్రతకు సంబంధించిన ఫిర్యాదులను వేగవంతంగా పరిష్కరిం చాలని అధికారులను ఆదేశించారు. తల్లిదండ్రులు వయోవృద్ధుల పోషణ, సంరక్షణ చట్టం ద్వారా వయోవృద్ధుల నుండి వచ్చిన ఫిర్యాదులను వెను వెంటనే పరిష్కరించి వారికి న్యాయం చేయాలని అన్నారు. అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ జిల్లాలో ఈ ఏడాది వయో వృద్ధుల సమస్యలకు సంబంధించి 200 కు పైగా ఫిర్యాదులను పరిష్క రించామని తెలిపారు. వారి సామాజిక భద్రతకు అన్ని విధాలుగా కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా వయోవృద్ధుల సంక్షేమం కోసం కృషి చేసిన పలువురిని కలెక్టర్ సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మహేశ్వర్, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, వయోవృద్ధుల సంక్షేమ సంఘం నాయకుడు పెండ్యాల కేశవరెడ్డి, మోసం అంజయ్య, అడ్వకేట్ ఎర్రం రాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఖనిలో దారి మైసమ్మ గుళ్ల కూల్చివేతపై హైకోర్టు ఆగ్రహం

### అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని పిటిషన్

### చట్టం ప్రజలకు ఒకటి...అధికారులకు మరోకటా..? హైకోర్టు ప్రశ్న

గోదావరిఖని, ప్రభాతవార్త: రామగుండం నగర పాలక సంస్థ అధికారులు దారి మైసమ్మ గుళ్ల కూల్చివేత ఘటనపై గౌరవ హైకోర్టు లో పిటిషన్ దాఖలైంది. సామాజిక కార్యకర్త మద్దెల దినేష్ వారిచే దాఖలైన ఈ పిటిషన్‌లో, గుళ్లను అక్రమంగా కూల్చిన అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరినట్టు తెలిపారు. నవంబర్ 5 అర్ధరాత్రి వేళలో 'దొంగల్లా' అధికారులు జేసీబీలతో గుళ్లను కూల్చివేసారని దినేష్ ఆరోపించారు. ప్రజలు 30-35 ఏళ్లుగా భక్తిశ్రద్ధలతో కొలిచిన దారి మైసమ్మ గుళ్లను సునాయాసంగా నేలమట్టం చేశారు. జీ.ఓ, సుప్రీంకోర్టు ఆదేశాల పేరుతో తప్పును కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తున్నారు" అని ఆయన విమర్శించారు. పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో, అధికారులు చట్టానికి పైబడిన వారిగా ప్రవర్తిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై హైకోర్టులో WP No. 35220/2025గా పిటిషన్ దాఖలు చేసినట్టు తెలిపారు.

### కోర్టు ఆగ్రహం

అధికారుల ఒప్పుకోలుగుళ్ల కూల్చివేతపై నేడు విచారణ జరిగిన సందర్భంగా మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ హాజరై వివరణ ఇచ్చారు. కోర్టును తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేసినప్పుడు న్యాయమూర్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అదే సమయంలో మున్సిపల్ అధికారులు"తమయే కూల్చివేశాం" అని కోర్టులో ఒప్పుకున్నట్టు సమాచారం.ప్రజలకు ముందుగా సమాచారం ఇచ్చారా? గుళ్లకు ప్రత్యామ్నాయంగా భూమి కేటాయించారా? అని కోర్టు ప్రశ్నించగా, అధికారులు భూమి కేటాయించామని పేర్కొన్నారు. కానీ "అలాట్‌మెంట్ లేఖ ఎక్కడ?" అని అడిగినప్పుడు ఎలాంటి సమాధానం ఇవ్వలేక మౌనం వహించారు.పేర్ల తొలగింపుపు హైకోర్టు నిరాకరణఇంచార్జ్ మున్సిపల్ కమిషనర్ అరుణశ్రీ, టౌన్‌ప్లానింగ్ అధికారి నవీన్ పేర్లను పిటిషన్ నుంచి తొలగించాలని స్టాండింగ్ కౌన్సిల్ కోరగా, హైకోర్టు నిరాకరించింది. "కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేసిన తర్వాత అవసరమైతే పరిగణిస్తాం" అని కోర్టు పేర్కొంది.రెండు వారాల గడువు - కౌంటర్‌పై ఆదేశాలుగుళ్లను ఎందుకు కూల్చారో స్పష్టత ఇచ్చే కౌంటర్ అఫిడవిట్‌ను రెండు వారాల్లో దాఖలు చేయమని హైకోర్టు మున్సిపల్ అధికారులను ఆదేశించింది. అదేకేసులో పోలీసు శాఖ కూడా విపులమైన కౌంటర్ సమర్పించాలని సూచించింది. జిల్లా కలెక్టర్ కూడా ప్రత్యేక కౌంటర్ దాఖలు చేయాలని కోర్టు ఆదేశాలు జారీ చేసింది.ఈ కేసులో పిటిషనర్ తరపున సీనియర్ న్యాయవాది ఏ. రవీందర్ రెడ్డి, అడ్వకేట్ సావన్ చక్రవర్తి హాజరయ్యారు.

# టెంపరేచర్ టెన్షన్..!

### ఎండలో చలి ! ఆపై ఈదురుగాలులు

### పడిపోతున్న ఉష్ణోగ్రతలు వణికి పోతున్న జనం

### చలి పులి ఉగ్రరూపం.. వాహనదారులు ప్రయాణాలు జాగ్రత్త!

మల్యాల, ప్రభాత వార్త : ఉదయం 7 గంటల వరకు చలి... పగలేమో ఎండ అందులోనే చలిగాలులు.. ఇక సాయంత్రం ఆరు దాటితే మళ్లీ చలి పులి బయలుదేరి ఉదయం 7 గంటల దాకా మంచు గడ్డలు కట్టేలా చలి కుమ్మరిస్తూ చలి తీవ్రత మరింత పెరగడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు, గత వారం రోజుల నుండి కనిష్ఠ ఉష్ణోగ్రతలు పడిపోవడంతో చలి తీవ్రత పెరిగి పోతుంది, చలి తీవ్రత వల్ల ఇంట్లో ఉండే జనాలు కూడా వణికిపోతున్నారు, రోజురోజుకి ఈ చలి ప్రభావం పెరిగిపోవడం వలన జనాలు ఇండ్ల నుండి బయటకు వెళ్లడం లేదు, దీంతో వ్యాపారాలు కూడా అంతంత మాత్రమే నడుస్తున్నాయి, రాత్రి వేళలో తిరగడమానేసుకోవడం తో బస్సుల రాకపోకలు కూడా తగ్గిపోయింది, మరోవైపు ప్రధానం రోడ్లపై కూడా టూ వీలర్ ప్రయాణం చేసేందుకు చలికి భయపడి వణికి పోతున్నారు, అయితే చలి తీవ్రత ఎంత ఉన్నప్పటికీ పనిలోకి వెళ్లే కార్మికులు, ప్రైవేటు ఉద్యోగులు మాత్రం రక్షణ దుస్తులు మాస్క్ ధరించి బయట వెళ్తున్నారు, 10 డిగ్రీల లోపే కనిష్ఠ ఉష్ణోగ్రతలు పడిపోవడంతో చలి తీవ్రతతో పాటు ఈదరగాలులు కూడా తోడు కావడం వల్ల చంటి పిల్లలు, వ్యాధిగ్రస్తులు, వృద్ధులు మరింత ఇబ్బందుల పాలవుతున్నారు, మంగళ వారం జగిత్యాల జిల్లాలోని భీమారంలో కనిష్ఠ ఉష్ణోగ్రత 7 డిగ్రీలకు పడిపోయింది. రాబోయే రోజుల్లో మరింత ఉష్ణోగ్రతలు తగ్గుతాయని వాతావరణ శాఖ అధికారులు పేర్కొంటున్నారు. అయితేఈ చలి గాలుల వలన మరింత ఆరోగ్య సమస్యలు ఎదురయ్యే ప్రమాదం ఉందని, తగు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. వాహన దారులు జాగ్రత్తలు తీసుకోవాలి చలి తీవ్రత రోజురోజుకి రెట్టింపు అవుతున్నందున వాహనదారులు తగు జాగ్రత్తలు తీసుకొని వాహనాలు నడపాలని పోలీసులు సూచిస్తున్నారు, ఈ మేరకు జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్ కూడా వాహ నదారులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు, పొగ మంచు తోపాటు చలి పెరిగినందున రాత్రిపూట వాహనాలను వేగం తగ్గించి తగు జాగ్రత్తలు వహించాలన్నారు, చలిగాళ్ల వలన వాహనాలను అధిక స్పీడులో వెళ్లకుండా ప్రమాదాలకు లోను కాకుండా వాహనదారులు జాగ్రత్తలు వహించాలని ఈ సందర్భంగా కోరారు.



## సిబిఐ విచారణతో మంథనిలో వేడెక్కిన రాజకీయం

### న్యాయవాద దంపతుల హత్య కేసులో దూకుడు పెంచిన సిబిఐ

మంథని ప్రభాతవార్త: దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన న్యాయవాద దంపతులు వామన్ రావు నాగమణిల దారుణ హత్య కేసులో సుప్రీంకోర్టు ఆదేశంతో సిబిఐ చేస్తున్న విచారణలో దూకుడు పెంచడంతో మంథని ప్రాంతంలో రాజకీయంగా వేడెక్కింది. మంథని మండలం గుంజపడుగు గ్రామానికి చెందిన గట్టు వామన్ రావు దంపతులను రామగిరి మండలం కల్వచర్ల వద్ద నడిరోడ్డు పైన దారుణంగా నరికి చంపిన కేసు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. కాగా ఈ కేసులో తమ కుటుంబానికి న్యాయం జరగలేదని అసలైన నిందితులు తప్పించుకున్నారని గట్టు వామన్ రావు తండ్రి కిషన్ రావు సుప్రీంకోర్టును ఆశ్రయించి తమకు న్యాయం చేయాలని సిబిఐ విచారణ జరిపించాలని కోరగా సిబిఐ విచారణకు సుప్రీంకోర్టు ఆదేశాలు ఇచ్చింది. కాగా సుప్రీం ఆదేశాల మేరకు సిబిఐ అధికారులు రామగుండం పోలీస్ కమిషన్ రేట్ లో ప్రత్యేక గదిని ఏర్పాటు చేసి కొని వామన్ రావు దంపతుల హత్య కేసు పై విచారణ ప్రారంభించారు. దీనిలో భాగంగా సిబిఐ అధికారులు వామన్ రావు సొంత గ్రామమైన గుంజపడుగు గ్రామంలో పలువురిని విచారణ చేసి అక్కడి నుండి మంథని పట్టణంలో పలు ప్రాంతాల్లో వారు పర్యటించి వివరాలు సేకరించారు. అనంతరం సంఘటన స్థలాన్ని పరిశీలించి పెద్దపెల్లి ప్రభుత్వ ఆసుపత్రి ని సైతం సందర్శించారు. అనంతరం ఈ హత్య కేసులో ప్రత్యక్ష పరోక్షంగా ఉన్న వారిని అదేవిధంగా సాక్షులను ఇతరత్రా అనుమానితులను సిబిఐ అధికారులు పిలిపించుకొని విచారణ సాగిస్తున్నారు. ఇప్పటివరకు దాదాపు 200 మంది వరకు సిబిఐ అధికారులు విచారణ చేశారు. ఇదిలా ఉండగా గత సోమవారం మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు అతని సతీమణి మాజీ మున్సిపల్ చైర్మన్ పుట్ట శైలజ లను సిబిఐ అధికారులు పిలిపించి విచారణ చేశారు. సిబిఐ అధికారులు మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు దంపతులను వామన్ రావు దంపతుల హత్య కేసులో విచారణకు పిలవ దంతో ఒక్కసారిగా మంథని ప్రాంతంలో రాజకీయ వేడి మొదలైంది. వామన్ రావు తండ్రి కిషన్ రావు తన కుమారుని కోడలు హత్య కేసులో పరోక్షంగా నిందితులకు సహాయ సహకారాలు అందించినది మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు దంపతులేనని బహిరంగంగా ఆరోపణలు చేయటం తో పాటు సుప్రీంకోర్టులో సైతం పిటిషన్ దాఖలు చేశారు. ఈ నేపథ్యం లో సిబిఐ అధికారులకు వామన్ రావు తండ్రి తన వద్దనున్న సమాచారాన్ని అందించారు. మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు సిబిఐ విచారణ ఎదుర్కొన్న తర్వాత మీడియా సమావేశంలో మాట్లాడుతూ తనపైన అధికార కాంగ్రెస్ పార్టీ రాజకీయ ఒత్తిడితో సిబిఐ అధికారులకు తప్పుడు సమాచారాన్ని ఇచ్చి విచారణకు పిలి పించారని ఆరోపించారు. సీబీఐ అధికారులు వామన్ రావు దంపతుల హత్య కేసును త్వరితగతిన విచారణ పూర్తి చేసే విధంగా ముందుకు అడుగులు వేయడంతో మంథని ప్రాంతంలో రాజకీయంగా ఈ కేసు చర్చనీయాంశంగా మారింది.

# మారేడుమిల్లిలో మరో ఎన్ కౌంటర్

7మంది మావోయిస్టు హతం

మృతుల్లో ముగ్గురు మహిళలు

రంపచోడవరం చేరుకున్న హిడ్మా కుటుంబ సభ్యులు..?

మృతదేహాలను అప్పగించే అవకాశం..

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:**

అల్లూరి జిల్లా మారేడుమిల్లి అటవి ప్రాంతంలో మరో ఎన్ కౌంటర్ జరిగింది.ఈ ఎన్ కౌంటర్ లో 7గురు మావోయిస్టులు మృతిచెందారు. మృతుల్లో ముగ్గురు మహిళలు ఉన్నారు.మంగళవారం ఉదయం జరిగిన ఎన్ కౌంటర్ మావోయిస్టు అగ్రనేత హిడ్మా అతని భార్య రాజేతోపాటు మరో ఆరుగురు మృతిచెందిన సంఘటన మరువక ముందే మరోమారు మారేడుమిల్లి అటవీప్రాంతం కాల్పుల మోతతో దద్దరిల్లింది.భుదవారం జరిగిన ఎన్ కౌంటర్లో మెట్టూరి జోగారావు ఆలియాస్ టెక్ శంకర్ (శివ) మృతిచెందాడు.శ్రీకాకులం జిల్లా వజ్రపు కొత్తూరు మండలం బాతుపల్లి గ్రామానికి చెందిన జోగారావు రెండు దశాబ్దాలుగా మావోయిస్టు ఉద్యమంలో పనిచేస్తు అంచెలంచెలుగా ఎదిగాడు.ప్రస్తుతం ఆంధ్ర ఒరిస్సా బోర్డర్ ( ఏవోవి) స్పెషల్ జోనల్ కమిటి సభ్యుడిగా పనిచేస్తున్నాడు.మావోయిస్టు అగ్రనేత నంబాల కేశవరావుకి గార్డు పనిచేసి ప్రస్తుత డివిజన్ కమిటి సభ్యురాలిగా జ్యోతి ఆలియాస్ సరిత( బూరుగులంక) సిజిలోని కిష్టారం ఏరియా.జేగురుకొండకు చెందిన సురేష్ ఆలియాస్ రమేష్ లోకేష్ వాసు అనిత షమ్మిలు ఉన్నట్లు పొలీసు ఉన్నతాధికారులు వెల్లడించారు.ఎన్ కౌంటర్ అనంతరం ఆ ప్రాంతంలో భారీ పేలుడు పదార్ధాలను మందుగుండి సామగ్రిని పొలీసు స్వాధీనం చేసుకున్నారు.పొలీసులు స్వాధీనం చేసుకున్న వాటిలో 2ఏకే 47 రైఫిల్స్ ఏకే47 మ్యాగజైన్లు 5 ఏఎం 47 మ్యాగజైన్ల మందుగుండి సామాగ్రి 72రౌండ్లు ఎస్బీబీఎల్ తుపాకులు 5 ఎస్బీబీఎల్ రైఫిల్ మందుగుండి సామాగ్రి 34 రౌండ్లు 303 రైఫిల్ డిటోనేటర్ల ఇతర కిట్ బ్యాగ్ లు స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు.

### మృతదేహల తరలింపులో గోప్యత..

మారేడుమిల్లి అటవి ప్రాంతంలో జరిగిన ఎన్ కౌంటర్ మృతిచెందిన మృతదేహల తరలింపులో పొలీసులు గోప్యత వహించినట్లు తెలిసింది.ఎన్ కౌంటర్ అనంతరం మృతదేహలను రంపచోడవరం ప్రభుత్వ వైద్యశాలకు తరలించే క్రమంలో మీడియా అటువైపుగా రాకుండా ముందస్తు పధకం ప్రకారమే ప్రెస్ మీట్ పెట్టి మీడియా దృష్టిని మళ్లించినట్లు సమాచారం. మృతదేహలను మీడియాకు చూపించేందుకు పొలీసులు నిరాకరించినట్లు తెలిసింది.

### మృతదేహలకు పొస్టుమార్టం..

మంగళవారం జరిగిన ఎన్ కౌంటర్లో మృతిచెందిన మావోయిస్టు అగ్రనేత హిడ్మా అతని భార్య మృతదేహంతో పాటు మరో ఆరుగురుకి పొస్టుమార్టం పూర్తి చేసారు.విజయవాడ నుండి వచ్చిన వైద్యులు ఫొరెన్సిక్ నిపుణుల సమక్షంలో అత్యంత భద్రత నడుమ తతంగం పూర్తిచేసారు.

### రంపచోడవరం చేరుకున్న హిడ్మా బంధువులు ఇతర కుటుంబ సభ్యులు..

మావోయిస్టు అగ్రనేత హిడ్మా కుటుంబ సభ్యులు రంపచోడవరంలోని ప్రభుత్వ వైద్యశాలకు చేరుకున్నారు.ఎన్ కౌంటర్లో మృతిచెందిన కుటుంబ సభ్యులు ముందుగా పొలీసు ఉన్నతాధికారులులను సంప్రదించగా వారందరిని భారీ భద్రత నడుమ ప్రత్యేక వాహనంలో వైద్యశాలకు తరలించి అక్కడ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాహనం ( కంటేనర్ ) ఉంచినట్లు తెలిసింది.వారిని కలిసేందుకు ప్రయత్నించినా భద్రతా బృందం అనుమతి ఇవ్వలేదు.వారిని కలిసేందుకు ఎందుకు అనుమతి ఇవ్వడంలేదని ప్రశ్నించిన మిడియాకు ఉన్నతాధికారుల నుండి ఆదేశాలు లేవని సమాదానం చెప్పినట్లు తెలిసింది.పొస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు మృతదేహలను అప్పగించే అవకాశం ఉంది.కాగా మావోయిస్టు మోస్టు వాంటెడ్ నేత మడివి హిడ్మా బ్లెడ్ శాంపిల్ కలెక్ట్ చేసి హిడ్మా తల్లి బ్లెడ్ శాంపిల్ కలెక్ట్ చేసి నిర్ధారణ ( డిఎన్ ఏ) టెస్టు కోసం ల్యాబ్ పంపినట్లు ఊహగానాలు వినిపించాయి.

## నేరాలు-దారుణాలు

## ఉరివేసుకుని వ్యక్తి ఆత్మహత్య

**జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త**



జగిత్యాల మండలం రూరల్ వడ్డెర కాలనీ అంతర్గంకి చెందిన కంది రాజు, 32 గత కొద్ది రోజుల నుండి ఏదో శక్తి కలలో కనబడుతుందని,చెడ్డ కలలు వస్తున్నాయని భయపడుతూ ఉండేవాడని 2025 నవంబర్ 18 మంగళవారం రోజున మధ్యాహ్నం 2 గంటల సమయంలో అంతర్గంలోని తన ఇంట్లో ఉరి వేసుకొని మరణించాడని అతని భార్య కంది గంగవ్వ ఫిర్యాదు మేరకు జగిత్యాల రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు.

## కారుకు దారి ఇవ్వలేదని ఆర్టీసీ డ్రైవర్‌పై దాడి

**ఇల్లంతకుంట,ప్రభాత వార్త**



కారుకు దారి ఇవ్వలేదని కోపముతో ఆర్టీసీ డ్రైవర్ పై ఓ వ్యక్తి దాడి చేసిన ఘటన మండలములో చోటు చేసుకుంది.ప్రయాణికుల సమా చారం ప్రకారంసిరిసిల్ల డిపోకు చెందిన ఆర్టీసీ బస్ సికింద్రాబాద్ నుండి వయా ఇల్లంతకుంట మీదుగా సిరిసిల్లకు చేరుకునే సమయములో వల్లంపట్ల శివారు వద్ద బస్ వెనుకాల వస్తున్న కారు డ్రైవర్ ఆర్టీసీ డ్రైవర్ బాలరాజుపై దాడి చేసి విధులకు ఆటంకం కలిగించినట్లు ప్రయాణికులు తెలిపారు.బస్ ముందు కారు నిలిపి డ్రైవర్ ను చితక బాదినట్లు పేర్కొన్నారు. ఆర్టీసీ డ్రైవర్ బాలరాజు ఫిర్యాదు మేరకు విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్.ఐ అశోక్ తెలిపారు.

## ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

కొడిమ్యాలలో కాంగ్రెస్ నేతల నివాళులు

**కొడిమ్యాల, ప్రభాతవార్త:**




భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రి, భారతరత్న స్వర్గీయ ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా కొడిమ్యాల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఆమె విప్లవాత్మక నాయకత్వాన్ని స్మరించుకుంటూ నేతలు పుష్పాంజలులు అర్పించారు. నాయకులు ఇందిరాగాంధీ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, దేశ రక్షణ కోసం తీసుకున్న కీలక నిర్ణయాలను స్మరించారు. ఆమె చూపిన ధైర్యసాహసాలు నేటి తరానికి స్ఫూర్తి మార్గమని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చిలువేరి నారాయణ, టీపీసీసీ రాష్ట్ర నాయకుడు మహిపాల్ రెడ్డి, కేడీసీసీబీ మాజీ డైరెక్టర్ మల్లికార్జున్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గాజుల అజయ్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ పర్లపెల్లి ప్రసాద్, సింగిల్ విండో మాజీ వైస్ చైర్మన్ తాళ్లపెల్లి అంజయ్య గౌడ్, బిసి సెల్ అధ్యక్షుడు కంచర్ల రవి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాపిరెడ్డి, మాజీ ఉప సర్పంచ్ రమేష్, లక్ష్మారెడ్డి, చిలువేరి ప్రసాద్, చిర్ర చింటూ, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి

**కోనరావుపేట ప్రభాతవార్త:**



విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి అని మండల విద్యాధికారి మురళి నాయక్ అన్నారు బుధవారం మండలం కేంద్రం లోని ప్రాథమిక పాఠశాలలో బాలల దినోత్సవం ఘనంగానిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మనిషి జీవితంలో విద్యార్థి దశనే కీలకమన్నారు. దశనే మనిషి జీవతాలను నిర్ణయిస్తుందన్నారు. అనంతపరం పిల్లలు ఉపాధ్యా యులుగా తోటి విద్యార్థులకు పాఠాలు భోదించారు విద్యార్థులను ఎంఈఓ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మదన్ లాల్ అభినందించారు

## ఎన్.ఐ.సీకి ఎంపికైన మహేశ్వరికి ఘన సన్మానం

**గోదావరిఖని, ప్రభాతవార్త:**

ఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థిని, ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్ దుర్గం మహేశ్వరి గుజరాత్‌లో జరగనున్న నేషనల్ ఇంటిగ్రేషన్ క్యాంప్ (ఎన్.ఐ.సీ)లో పాల్గొనే ప్రతినిధిగా ఎంపికైన సందర్భంగా కళాశాల నిర్వాహకులు బుధవారం అభినందన సభను నిర్వహించారు.ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ ప్రభుత్వ కళాశాల విద్యా జాయింట్ డైరెక్టర్ (మల్టీజోన్–I), కెప్టెన్ మరియు ప్రొఫెసర్ డి.ఎస్.ఆర్. రాజేంద్ర సింగ్ జ్యోతిప్రజ్వలన చేసి సభను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ “ఎన్.ఎస్.ఎస్. కార్యక్రమాలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, సేవాభావం, సమాజపట్ల బాధ్యతా భావం పెంపొందిస్తాయి” అని అన్నారు. విద్యార్థులు పాఠ్యాంశాలతో పాటు క్రీడలు, సాంస్కృతిక, సామాజిక కార్యకలాపాలలో పాల్గొని సమగ్ర అభివృద్ధి చెందాలని సూచించారు. ప్రిన్సిపల్ ఆచార్య జై కిషన్ ఓఝా మాట్లాడుతూ, “శాతవాహన విశ్వ విద్యాలయ పరిధిలోంచి గుజరాత్‌లో జరిగే ఏడు రోజుల జాతీయ సమైక్యత శిబిరానికి ఎంపికైన ఇద్దరు వాలంటీర్లలో దుర్గం మహేశ్వరి ఒకరై ఉండటం కళాశాలకు గౌరవకరం.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.



## పేదవారి ఆరోగ్యమే కాంగ్రెస్ లక్ష్యం

కనగర్తి లో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



**కోనరావుపేటరూరల్,ప్రభాత వార్త:** ప్రజారోగ్యమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, ప్రజా ప్రభుత్వంలో పేద ప్రజల అభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని కనగర్తి గ్రామంలో సీఎం సహాయ నిధి నుండి మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. 71 మంది లబ్ధిదారులకు రూ.26 లక్షల 14 వేల విలువైన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఆలోచనలతో సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలన సాగిస్తున్నారన్నారు. పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం అనునిత్యం కృషి చేస్తుందని అన్నారు. ఇందిరమ్మ దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన వీర వనిత అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఫిరోజ్ పాషా, ఏఎంసీ చైర్మన్ ఎల్లయ్య, సింగిల్ విండో చైర్మన్ బండ నరసయ్య, వైస్ చైర్మన్ ప్రభాకర్, డైరెక్టర్లు,జడ్పీ డిప్యూటీ సీఈవో గీత, ఎంపీడీఓ స్నిగ్ధ రెడ్డి,సీనియర్ నాయకులు రుక్మిణి, బొర్రా రవి,సత్యం,వెంకన్న, శ్రీనివాస్ గౌడ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల పక్షాన రాష్ట్ర ప్రభుత్వం

శాసనసభ్యులు సంజయ్ కుమార్

**సారంగాపూర్ ప్రభాతవార్త:** పేద ప్రజల పక్షాన రాష్ట్ర ప్రభుత్వం ఉంది అని జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ పేర్కొన్నారుసారంగాపూర్ మండల కేంద్రంలో రైతు వేదికలో బుధవారం మండలానికి మంజూరైన 89 మంది ఆడబిడ్డలకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల ను జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ పంపిణీ చేశారు అనంతరంఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు పంపిణీ చేయటం ఆనందంగా ఉంద న్నారు.ఇందిరమ్మ ఇళ్ల పథకం తో పేద మధ్య తరగతి ప్రజలు చిరకాల సొంతింటి కల సాకారం అవుతుం దన్నారునేడు 89 మంది ఆడబిడ్డలకు ఇండ్ల మంజూరు పత్రాలు ఇస్తున్నామన్నారుసారంగా పూర్ మండలానికి 571 ఇండ్లు మంజూరు చేయటం జరిగింద న్నారుమండలానికి 1 కోటి 62 లక్షలు నిధులు ఇండ్ల నిర్మాణ లబ్ధిదారుల ఖాతాల్లో జమ అయ్యా యన్నారు. 299 మంది ముగ్గు పోయడం జరిగిందన్నారు. పాక్స్ చైర్మన్ లు గురునాధం మల్లారెడ్డి, నరసింహారెడ్డి, ఎంపీడీవో గంగాధర్ ఎమ్మార్వో వహీద్, ఎంపీవో సలీం, మండల గ్రామ నాయకులు పాల్గొన్నారు .

**వేలం పాట**

ప్రభుత్వ జూనియర్ కళాశాల (బాలురు)లో పాత కర్రలు, ఇనుప సామానులు వేలం వేయడానికి నిర్ణయించడం జరిగింది. ఈ వేలం పాటలో ఆసక్తి గల అభ్యర్థులు పాల్గొనగలరు.

**తేది:** 26.11.2025 బుధవారం రోజున మధ్యాహ్నం 2 గం||లకు,


**స్థలం:** ప్రభుత్వ జూనియర్ కళాశాల (బాలురు), కోరుట్ల

సం/- గౌసూర్ రెహమాన్, Principal,
Govt. Junior College, Korutla
కె.గంగాధర్, కన్వీనర్, JL in Botany,
GJC (G), Korutla, Cell: 94924 56612

## కోరుట్ల మున్సిపాల్టీ వాహనాల వినియోగంపై ఆర్టీఐ దరఖాస్తు

**కోరుట్ల, టౌన్, ప్రభాతవార్త :**

కోరుట్ల పురపాలక సంఘంలో వాహనాల వినియోగం, ఇంధన ఖర్చులు, బిల్లుల విధానంపై పూర్తిస్థాయి స్పష్టత ఇవ్వాలని కటుకం చంద్రశేఖర్ అనే ఔత్సాహికుడు బుధవారం ఆర్టీఐ దరఖాస్తు ద్వారా అధికారులను కోరారు. సమాచార హక్కు చట్టం-2005 ప్రకారం సమర్పించిన ఈ విన్నపం మున్సిపాల్టీ వ్యవహారాలపై కొత్త చర్చకు తావిస్తోంది.



**వాహనాల సంఖ్య.. ఇంధన వాడకంపై లెక్కలు చెప్పాలంటూ..**

దరఖాస్తుదారు కటుకం చంద్రశేఖర్, 2025 జూన్ 27 నుంచి మున్సిపల్ కమీషనర్ గా రవిందర్ బాధ్యతలు చేపట్టిన నాటినుండి తాము అడిగిన వివరాలు కావాలని విన్నవించుకున్నారు. మున్సిపాల్టీ వద్ద ప్రస్తుతం ఎన్ని వాహనాలు ఉన్నాయో, వాటి వినియోగానికి 2025 జూన్ 27 నుంచి ఇప్పటివరకు ఎంత పెట్రోలు, డీజిల్ వాడారో పూర్తి లెక్కలతో వెల్లడించాలని అభ్యర్థించారు. ప్రతి వాహనానికి జరిగిన మరమ్మత్తుల వివరాలు, ఖర్చుల రికార్డులను కూడా అందించాలని చెప్పారు.

**మాన్యువల్ బిల్లులపై సందేహం.. వివరణ కోరుతూ..**

ఇంధన కొనుగోలుకు కంప్యూటర్ బిల్లులు అందుబాటులో ఉన్నప్పటికీ, మున్సిపాల్టీ ఎందుకు మాన్యువల్ బిల్లులనే తీసుకుంటుందో స్పష్టత ఇవ్వాలని దరఖాస్తులో ప్రశ్నించారు. దీనిపై మున్సిపల్ అధికారులు ఏ ప్రక్రియను అనుసరిస్తున్నారో ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.

**ట్రాక్టర్లు, ఆటోలు, స్వీపింగ్ మెషిన్ల లెక్కలు తెలియాలి.!**

పురపాలక సంఘం వద్ద ఉన్న ట్రాక్టర్లు, ఆటోలు, స్వీపింగ్ మెషిన్లు ఎన్ని ఉన్నాయో స్పష్టమైన లెక్కలు ఇవ్వాలని ఆయన కోరారు. పట్టణ శుభ్రత, చెత్త నిర్వహణలో కీలకమైన ఈ వాహనాల లభ్యతపై వివరాలు తెలియకపోవడంతో పౌరుల్లో సందేహాలు ఉత్పన్నమవుతున్నాయని పేర్కొన్నారు. ఈ ఆర్టీఐకి సంబంధించిన సమాధానాలను పారదర్శకంగా ప్రకటించాలని చంద్రశేఖర్ కోరారు.




## అంబేద్కర్ నగర్ పాఠశాల ను సందర్శించిన జిల్లా విద్యాధికారి

**కోరుట్ల, టౌన్, ప్రభాతవార్త :**



కోరుట్ల పట్టణంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల అంబేద్కర్ నగర్ ను జిల్లా విద్యాధికారి కె రాము సందర్శించారు. ఈ సందర్భంగా తరగతి భోధనను, విద్యార్థుల ప్రగతిని, పాఠశాలలో నిర్వహిస్తున్నటువంటి రికార్డులు రిజిస్టర్లను తనిఖీ చేశారు .ప్రతి విద్యార్థి నిత్యం పాఠశాలకు వచ్చే విధంగా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని సూచించారు, మధ్యాహ్న భోజనం ను మెనూ ప్రకారం పెట్టాలని, పాఠశాల ఆవరణను నిత్యం పరిశుభ్రంగా ఉంచుకోవాలని, బడికి రాని పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్టోరియల్ అధికారి కొక్కుల రాజేష్, ప్రధానోపాధ్యాయులు జి. మధుసూదన్ రావు, సిఆర్పి టి సత్యనారాయణ రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## సనాతన ధర్మ ప్రచార సమితి ఆధ్వర్యంలో అన్నపూర్ణ అమావాస్య అన్న ప్రసాద సేవ

**కోరుట్ల, ప్రభాతవార్త :**

కార్తీక అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం కోరుట్ల శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణం బైబి రోడ్డులో అన్నప్రసాద వితరణ ఘనంగా నిర్వహించారు. మొదట అన్నపూర్ణ మాతకు, గోమాతకు పూజలు నిర్వహించి, అన్నప్రసాద వితరణ ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా సుమారు 1500 మంది భక్తులు అన్నప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేకతగా, పర్యావరణ హిత దృక్పథంతో ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నివారించి స్టీల్ ప్లేట్లు, గ్లాసులు వాడటం జరిగింది. కార్యక్రమానికి సుమారు 250 మంది సభ్యులు సమిష్టి సహకారం అందించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతీ అమావాస్య రోజున పట్టణంలోని వివిధ కూడళ్లలో ఈ అన్నప్రసాద వితరణ కార్యక్రమం కొనసాగుతుందని, ఈ సత్కార్యం ద్వారా పితృదేవతల అనుగ్రహం లభించి, సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం మరింత విస్తరించాలని ఆకాంక్షిస్తున్నాం" అని పేర్కొన్నారు. 'అన్నదానం మహాదానం" అనే సూత్రాన్ని ఆచరణలో పెడుతూ, భక్తి, సేవా భావం, పర్యావరణ పరిరక్షణ లక్ష్యంతో చేపట్టిన ఈ కార్యక్రమం ఆదర్శంగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో సనాతన ధర్మ ప్రచార సమితి అధ్యక్షులు మంచాల జగన్, ప్రధాన కార్యదర్శి బట్టు హరికృష్ణ, కోశాధికారి రేగుంట రాజారాం, అన్నపూర్ణ అన్నప్రసాద సేవ చైర్మన్ వనపర్తి చంద్రమోహన్, కన్వీనర్ గంప శివకుమార్, నిర్వాహకులు మంచాల రమేష్, పల్లెర్ల మహేందర్, కట్కం రంజిత్, సాదిగే మహేష్, ఎలిమి బుచ్చన్న, మంచాల రాజలింగం, రాచమడుగు శ్రీనివాసరావు, శ్రీపతి రమేష్, మరియు సేవలో భాగంగా కట్కం సునీత, పడాల లత, వడ్లకొండ జయశ్రీ, బోగ సత్తెమ్మ, కూరగాయల శేఖర్, వడ్లకొండ అశోక్, దొంతుల రమేష్, దాసరి నరేష్, ఎలిమి శంకర్, తాటికొండ కృష్ణప్రహ్లాద్, కొత్త గణేష్, యాంసాని శంకర్, లోకేష్, నవీన్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.



## ఆర్టీసీ ఉద్యోగులకు అభినందన

**కోరుట్ల, ప్రభాతవార్త :**



కరీంనగర్ రీజినల్ మేనేజర్ ఆఫీస్ లో విలేజ్ బుకింగ్ ఆఫీసర్ మీటింగ్ లో అధిక పుణ్య క్షేత్రాల టూర్ ప్యాకేజీలు, పెళ్లిళ్లకు, విహార యాత్రాలకు, శబరిమల యాత్ర బస్ లను బుక్ చేసినందుకు గాను రీజినల్ మేనేజర్ రాజు, డిప్యూటీ రీజినల్ మేనేజర్ భూపతిరెడ్డి, బందెల రమేష్, పండిత్ లక్ష్మి నారాయణలను ప్రత్యేకంగా అభినంధించి శాలువాతో సన్మానించి ప్రశంస పత్రంను అందజేశారు. కోరుట్ల డిపో మేనేజర్ మనోహర్, సూపర్ వైజర్ లు, సెక్యూరిటీ సిబ్బంది, ఉద్యోగులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు..

## కోరుట్ల పురాతన కోట బురుజులు, స్థలాలు పరిరక్షణకు ఈనెల 22 న ధర్నా

**కోరుట్ల, ప్రభాతవార్త :**



కోరుట్ల పట్టణ చారిత్రక అస్తిత్వాన్ని ప్రతిబింబించే పురాతన కోట బురుజులు, వాటి స్థలాలు, మెట్ల బావి (కోనేరు) పరిరక్షణ కోసం అఖిల పక్షాలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 22 న ధర్నా నిర్వహించ నున్నట్లు కన్వీనర్ చెన్న విశ్వనాథం పేర్కొన్నారు. బుధవారం సి. ప్రభాకర్ భవన్ లో జరిగిన సమావేశంలో చెన్న విశ్వనాథం, ప్రజాసంఘాల నేతలు మాట్లాడుతూ 10వ శతాబ్దం చాళుక్య-కాకతీయ కాలంలో నిర్మించిన కోనేరు తీవ్రంగా శిధిలస్థితికి చేరిందని, పరిసర ప్రాంతాలు పూర్తిగా నిర్లక్ష్యానికి గురవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కోరుట్ల కాల్వగడ్డకు ప్రతీకలా నిలిచిన పురాతన బురుజులు కూడా ప్రభుత్వం, పట్టణాభివృద్ధి అధికారుల నిర్లక్ష్యంతో కూలిపోయే ప్రమాదంలో ఉన్నాయని ఆరోపించారు. ఈ చారిత్రక నిర్మాణాలు, స్థలాల సంరక్షణ కోసం అఖిల పక్షాలు, ప్రజాసంఘాలు కలిసి ఈ శనివారం 22న ధర్మ పోరాటం చేపట్టాలని సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శిపేట భాస్కర్, మహమ్మద్ ముజాహిద్, తుమ్మనపల్లి శ్రీనివాస్ బాబు, పోతని సత్యం, ఎండి. అన్వర్, భూపెల్లి నగేష్, నాయకులు రాస భూమయ్య, ఎఐటియుసి నేత సుతారి రాములు, ముత్రం, రాసకొండ పెద్ద దేవన్న తదితరులు పాల్గొన్నారు.

## పీఎం స్వనిధి యోజన అమలు పురోగతిపై సమీక్ష

**కోరుట్ల, ప్రభాతవార్త :**




పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో కోరుట్ల యుఎల్బి ఆధ్వర్యంలో పీఎం స్వానిది సమావేశం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ సంబంధిత శాఖల అధికారులు, బ్యాంకు ప్రతినిధులు, ఫీల్డ్ సిబ్బంది సమీక్ష సమావేశం నిర్వహించి, పీఎం స్వానిది పథక పరిధిలో పట్టణంలో వీధి వ్యాపారులకు వడ్డీ సబ్సిడీతో రుణాలు అందించే ప్రక్రియను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు అందిన దరఖాస్తుల సంఖ్య, బ్యాంకుల ద్వారా మంజూరు చేసిన రుణాలు, పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంపై వివరాలు తెలుసుకున్నారు. అధికారులు వీధి వ్యాపారులందరికీ పథకం ప్రయోజనాలు అందేలా సర్వేను వేగవంతం చేయాలని, అర్హులైన వ్యాపారులను గుర్తించి వారిని రుణ దరఖాస్తుదారులుగా నమోదు చేయాలని సూచించారు. బ్యాంకు శాఖలు రుణ మంజూరును ఆలస్యం చేయకుండా సమయానికి పూర్తి చేయాలని, అధికారులు, బ్యాంకులు, ఫీల్డ్ సిబ్బంది పరస్పర సమన్వయం ద్వారా పీఎం స్వానిది పథకం పట్టణం లోని అన్ని అర్హులైన వీధి వ్యాపారులకు చేరేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన చల్మెడ

**కథలాపూర్, ప్రభాతవార్త :**



కథలాపూర్లో బి ఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్ చెల్మెడ లక్ష్మీ నరసింహారావు పర్యటించారు. కాగా రాజారామ్ తండా లో భూక్య శరీరామ్ నాయక్, పోసానిపేట గ్రామం లో జెవిడి రఘుపతి రెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, గంభీర్పూర్, పోతారం గ్రామాల్లో ఇటీవల మర ణించిన కుటుంబాలను ఆయన పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన వెంట సీనియర్ బి ఆర్ ఎస్ నాయకులు మామిడిపల్లి రవీందర్, గడ్డం భూమారెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ బాలు, దేవేందర్, వంగ రవీందర్, మాజీ సర్పంచ్ రవి, ఆయా గ్రామాల బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# క్రీడలతో ఆత్మస్థైర్యం పెంపొందుతుంది

చదువుతోపాటు క్రీడలలో రాణించాలి

ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



క్రీడలతో ఆత్మస్థైర్యం పెంపొందుతుందని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారుబాలికల్లో చదువుతోపాటు క్రీడల ద్వారా ఆత్మస్థైర్యం పెంపొందించడానికి గాను చేపట్టిన అస్మిత ఖేలో ఇండియా క్రీడలను బాలికలు సద్వినియోగం చేసుకోవాలని, క్రీడా కోచ్ లు ఇందుకు సహకరిస్తునందుకు అభినందనలు తెలుపుతున్నామని జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ అన్నారు.కేంద్ర ప్రభుత్వం యువజన సర్వీసులు మరియు క్రీడా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన ఖేలో ఇండియా అస్మిత కిక్ బాక్సింగ్ లీగ్ 202526 కార్యక్రమంలో భాగంగా జగిత్యాల జిల్లా కేంద్రంలోని విరుపాక్షి గార్డెన్స్ లో బుధవారం నిర్వహించిన అండర్ 14 బాలబాలికలకు కిక్ బాక్సింగ్ రాష్ట్ర స్థాయి పోటీలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ తోపాటుగా జగిత్యాల జిల్లా కిక్ బాక్సింగ్ అసోసియేషన్ చైర్మన్ మంచాల కృష్ణ, నిత్య సాయి ట్రస్ట్ చైర్మన్ డా రఘు, కిక్ బాక్సింగ్ అసోసియేషన్ రాష్ట్ర శాఖ అధ్యక్షులు రామాంజనేయులు, ప్రధాన కార్యదర్శి మహిపాల్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కమిటీ సభ్యులు సిరిసిల్ల శ్రీనివాస్, రోటరీ క్లబ్ అధ్యక్షులు ఏ వి ఎల్ ఎన్ చారి, వివిధ జిల్లాలో నుండి వచ్చిన కోచ్ లు, రిఫ్రీ లు, సుమారు 300 మంది బాలబాలికలు పాల్గొన్నారు.

# మారేడుమిల్లి ఎన్‌కౌంటర్‌పై న్యాయ విచారణ జరిపించాలి

పెద్దపల్లి, ప్రభాతవార్త:



మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్కౌంటర్ ముమ్మాటికి బూటకపు ఎన్కౌంటర్ అని సిపిఐ, సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ, రైతు కూలీ సంఘం, విప్లవ రచయితల సంఘం, తెలంగాణ ప్రజా ఫ్రంట్, ఎఐఎఫ్టియు నాయకులు అన్నారు. పెద్దపల్లిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద పార్టీలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బుధవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామ్రాజ్య వాదుల కోసం భారత సైన్యం దేశ పౌరులనే వేటాడటం అమానుషమని, మోడీ అమిత్ షా ఓట్ చోర్‌లే కాదు రక్తపిపాసులు అనేది నగ్నసత్యమన్నారు.ఎన్కౌంటర్‌లో అమరులైన మాడవి హిడ్మా, హేమ మరో నలుగురి మృతిపై సుప్రీం కోర్ట్ సిట్టింగ్ జడ్జిచే న్యాయ విచారణ జరిపించాలని, ఆపరేషన్ కగార్ తక్షణమే నిలిపివేయాలని, మధ్యభారతంలోని పోలీస్ క్యాంపులనుఎత్తివేయాలని, ఆదివాసీ ప్రాంతాల్లో మోహరించిన సాయుధ పోలీస్ బలగాలను వెనక్కి రప్పించాలని, పోలీసుల అధీనంలో ఉన్న ఇతర మావోయిస్టు నాయకులకు ఎలాంటి ప్రాణహాని తలపెట్టకుండా వెంటనే కోర్టు లో హాజరుపరచాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఐ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, వెల్తురు సదానందం, కట్ట విశ్వనాథం, తాళ్లపల్లి లక్ష్మణ్, బాలసాని రాజయ్య, రత్నకుమార్, గుమ్మడి కొమురయ్య, స్టాలిన్, లక్ష్మణ్, ధీరజ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పేదవాడి గుండెల్లో చిరస్మరణీయంగా నిలిచి ఉన్న మాజీ ప్రధాని ఇందిరా గాంధీ

కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ

ముత్తారంలో మాజీ ప్రధాని

స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

**ముత్తారం, ప్రభాతవార్త:** దేశానికి మొట్టమొదటి మహిళా ప్రధానిగా ఎనలేని సేవలందించిన ఇందిరా గాంధీ ప్రతి పేదవాడి గుండెల్లో చిరస్మరణీయంగా నిలిచి ఉన్నారని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ అన్నారు. మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతిని పురస్కరించుకొని కాంగ్రెస్ ముత్తారం మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద బుధవారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరా గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రధానిగా ఇందిరా గాంధీ బ్యాంకుల జాతీయకరణ చేసి ప్రజలకు లావాదేవీల సదుపాయం కల్పించారని, రాజభరణాల రద్దు చేయడం, భూ సంస్కరణతో భూమిలేని నిరుపేదలకు భూ పంపిణీ ద్వారా భూమిని అందించడం జరిగిందని అన్నారు. గరీబీ హఠావో నినాదంతో ఈ దేశంలో ఉన్న పేదరిక నిర్మూలన కోసం ప్రతి ఒక్కరికి కూడు, గూడు, గుడ్డ అందించడం కోసం వారు ఎంతగానో కృషి చేశారన్నారు. 20 సూత్రాల ప్రణాళిక ద్వారా వారు దేశ అభివృద్ధి కోసం కృషి చేయడం జరిగిందని, అణు పరీక్షలు నిర్వహించి శత్రుదేశాలను గడగడ లాడిరచారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి డైరెక్టర్ బుచ్చం రావు, మైనారిటీ సెల్ అధ్యక్షుడు వాజిద్ పాషా, కిసాన్ సెల్ అధ్యక్షుడు గాదం శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బక్కతట్ల వినీత్, సీనియర్ నాయకులు తాటిపాముల శంకర్, సింగనవేన సమ్మయ్య, గుడికొండల్ రెడ్డి, ముతారం మండల యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ అనుము ప్రశాంత్, అనిత్ తదితరులున్నారు.



## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన చల్మెడ

చందుర్తి ప్రభాతవార్త



చందుర్తి మండల కిష్టంపేట గ్రామానికి చెందిన అంబిరి లింగం నాలుగు రోజుల క్రితం విద్యుత్ షాకు గురై మృతి చెందగా బాధిత కుటుంబాన్ని బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీ నంసింహారావు బుధవారం పరామర్శించారు. చెల్మడ వెంట టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మ్యాకలఅంబిరి నరేష్,కొమ్ము రమేష్, ఇస్మాయిల్ ఉన్నారు.

## హుజురాబాద్‌కు తరలిన బీజేపీ శ్రేణులు

కోనరావుపేటరూరల్,ప్రభాతవార్త:

హుజురాబాద్ లో జరిగే ఆత్మీయ సమ్మేళనంకు తరలి వెళుతున్నట్లు బిజేపీ మండల అధ్యక్షుడు మిర్యాల్ కార్ బాలాజీ తెలిపారు.బుధవారం ఆయన మాట్లాడుతూ మండలంలోని నాయకులు, వివిధ మోర్చాల అధ్యక్షులు, బూత్ అధ్యక్షులు కార్యకర్తలు ప్రత్యేక వాహనాల్లో హుజూరాబాద్ లో జరిగే ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమనికి వెళ్లామన్నారు. హుజూరాబాద్ లో ఆత్మీయ సమ్మేళనం పార్టీ బలోపేతానికి, కార్యకర్తల్లో నూతన ఉత్సాహాన్ని నింపడానికి దోహదపడుతుందని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో కేంద్ర ప్రభుత్వ పథకాలను, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్లాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.పార్టీ అధిష్టానం పిలుపు మేరకు మండలంలోని ప్రతి గ్రామం నుండి కార్యకర్తలు ఉత్సాహంగా తరలిరావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో పార్టీ విజయం పట్ల కోనరావుపేట శ్రేణుల్లో నూతన ఉత్సాహం ఆత్మవిశ్వాసాన్ని స్పష్టం చేస్తోందని అభిప్రాయపడ్డారు.ఇట్టి కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## కనువిందు చేసిన సాంస్కృతిక ఉత్సవాలు

వేములవాడ, ప్రభాతవార్త:





కార్తీక మహోత్సవాల సందర్భంగా వేములవాడలో గల బీమేశ్వర సదన్ ప్రాంగణంలో నిర్వహించిన సాంస్కృతిక ఉత్సవాలు కనువిందు చేశాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి ఉత్సవాలకు శుభారంభం పలికారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ, పరంపర సంస్థ హైదరాబాద్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ ఉత్సవాల్లో ఆంధ్రనాట్యం, పేరని శివతాండ నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ సాంస్కృతిక వేడుకల్లో ఆచార్య గురు కళా కృష్ణ నాయకత్వంలో వారి శిష్య–ప్రశిశ్యులు పుష్పాంజలి, దేవిసోత్రం, పంచలింగ స్తోత్రం, మేలాప్రాప్తి, శివపంచలింగ శబ్దాలు తదితర నృత్యావిష్కరణలు అందించారు. ఈ కార్యక్రమంలో డిఈలు రఘునందన్, మైపాల్ రెడ్డి, జి.శ్రావణ్ కుమార్, జయకుమారి, బ్రహ్మన్నగారి శ్రీనివాస్, జి.అశోక్ కుమార్ తదితరులున్నారు.

## సెల్ పాయింట్ అసోసియేషన్ అధ్యక్షునిగా రాము

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడ పట్టణ సెల్ పాయింట్ అసోసియేషన్ అధ్యక్షునిగా కోనమ్మగారి రాము ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం సెల్ పాయింట్ అసోసియేషన్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షునిగా రామును ఎన్నుకున్నారు. అదేవిధంగా ప్రధాన కార్యదర్శిగా పబ్బా ప్రవీణ్, ఉపాధ్యక్షులుగా అంబటి మహేష్, నేరెళ్ల సాయి, కోశాధికారిగా నాగుల వెంకటేశం, సంయుక్త కార్యదర్శులుగా తాటికొండ శ్రీనివాస్, చేపూరి ప్రణవ్, సాదిక్, బత్తిని సంతోష్, కార్యవర్గ సభ్యులుగా ఏదిగా తిరుపతి, దబ్బెటి సంతోష్, ఎం.సాయి, బి.సురేందర్, షఫీ, పెంట రాజు, సలహాదారులుగా మంచాల శ్రీనివాస్, సిరిపురం శ్రీనివాస్, ఎల్లా మల్లేశంలను ఎన్నుకున్నారు.

## భారత స్వాతంత్రోద్యమ చరిత్రలో గొప్ప వీరనారి ఝాన్సీ లక్ష్మిబాయి

– ప్రధానోపధ్యాయుడు వికృర్తి లక్ష్మినారాయణ

వేములవాడ, ప్రభాతవార్త:



భారత స్వాతంత్రోద్యమ చరిత్రలో గొప్ప వీరనారి ఝాన్సీ లక్ష్మిబాయి అని ప్రధానోపధ్యాయుడు వికృర్తి లక్ష్మినారాయణ అన్నారు. వేములవాడ న్యూ అర్బన్ కాలనీ ప్రాథమిక పాఠశాలలో వీరనారి ఝాన్సీ లక్ష్మిబాయి 197వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఝాన్సీ లక్ష్మిబాయి చిత్ర పటానికి ఆయన పూలమాలలు వేసి అర్పించారు. ఝాన్సీ లక్ష్మి బాయి వీరత్వానికి ప్రసిద్ధి అని, స్త్రీ సాధికారతకు చిహ్నంగా ఝాన్సీ లక్ష్మిబాయి నిలిచిపోయారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దురిసేటి లక్ష్మినారాయణ, దాసరి సుజాత, అంగన్‌వాడీ ఉపాధ్యాయురాలు లిక్కిడి మంజూల, ఉపాధ్యాయులున్నారు.

# రైతులకు నష్టం కలిగే విధానాలను ప్రభుత్వం పునః సమీక్షించాలి

## కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్

**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త :** కొనుగోలు కేంద్రాల్లో రైతులకు నష్టం కలిగించే విధానాలను ప్రభుత్వం వెంటనే పునః సమీక్షించాలని కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని వ్యవ సాయ మార్కెట్ యార్డు ను ఎమ్మెల్యే సందర్శించారు. మార్కెట్ యార్డుకు రైతులు తరలించిన ధాన్యాన్ని రైతులతో కలిసి పరిశీలించారు. మార్కెట్ యార్డులో తూకం యంత్రాల పనితీరు గోదాముల పరిస్థితి వంటి పలు అంశాలను ఎమ్మెల్యే పరిశీలించారు. నిల్వ ఉన్న మొక్కజొన్న, వరి ధాన్యాన్ని ఎమ్మెల్యే పరిశీలించి రైతులతో మాట్లాడి వారి సమస్యలను వివరంగా అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం విక్రయం జరిగేలా అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని అధికారులకు సూచించారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం తక్షణమే ఉన్నతాధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే సంజయ్ రైతులకు భరోసా ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మొక్కజొన్న పంటను విక్రయించి 20 రోజులు దాటిన చెల్లింపులు జరగకపోవడం, రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని వెంటనే ప్రభుత్వం రైతులకు చెల్లింపులు జరిపేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం తాజాగా అమలు చేస్తున్న కొన్ని విధానాల కారణంగా చెల్లింపుల జాప్యం జరుగుతూ... రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారని, ప్రభుత్వం



వెంటనే ఇట్టి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రైతులు వేలిముద్ర విధానం వల్ల తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని వెంటనే ప్రభుత్వం పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రైతుల ధాన్యం కొలిచిన వెంటనే డిజిటల్ ఎంట్రీలు పూర్తిచేసి చెల్లింపుల ప్రక్రియ వేగవంతం చేయాలని అధికారులను కోరారు.ఎమ్మెల్యే వెంట మెట్ పల్లి మాజీ ఎంపీపీ మారు సాయి రెడ్డి, మాజీ కౌన్సిలర్ అంగడి పురుషోత్తం, బిఆర్ఎస్ నాయకులు బండ రాజేందర్ యాదవ్, ఓజ్జల శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త

# కలివి వనం సినిమా పోస్టర్ ఆవిష్కరణ

**మెట్ పల్లి,ప్రభాతవార్త:**



పట్టణంలోని ఏషియన్ సాయికృష్ణ థియేటర్ లో లలిత కళా సమితి, అనుబంధ కళా సంస్థల ఆధ్వర్యంలో ఈనెల 21న విడుదల కానున్న కలివి వనం సినిమా పోస్టర్ ను బుధవారం ఆవిష్కరించారు. మండలంలోని జగ్గసాగర్ గ్రామ వాస్తవ్యులు పూసాల రాజ్ నరేంద్ర దర్శకత్వంలో రూపొందించబడిన కలివి వనం సినిమా విడుదల కాబోతున్న సందర్భంగా..ఈచిత్రంలో నటించిన గోదూర్ గ్రామానికి చెందిన చెట్ల చంద్రయ్య,జగిత్యాల కు చెందిన శ్రీనివాస్ గౌడ్, స్వామి గౌడ్, మాలతి,తదితర నటులకు ఆత్మీయ సత్కారం చేశారు. అనంతరం కళాకారులు గోధూర్ మురళి మాట్లాడుతూ..కలివి వనం సినిమా కు మన ప్రాంత వ్యక్తులు నటించడం,దర్శకత్వ వహించడం చాలా సంతోషకర విషయమని, కవులు కళాకారులు ఎందరో కష్టపడి సినిమా నిర్మాణానికి సహకారం అందించారని అన్నారు.అడవుల సంరక్షణకు,ప్రకృతి పై ప్రేమతో కలివి వనం సినిమా రూపొందించడం జరిగిందని,మన ప్రాంత సినిమా కావున మనం అందరం ఆదరించాలని కళాభిమానులు,ఆత్మీయులు, మిత్రులు అందరూ సినిమా చూసి విజయవంతం చేయాలని నటుడు గోదూర్ మురళి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో లలితకళాసమితి అధ్యక్షులు గోధూరు మురళి,వర్కింగ్ ప్రెసిడెంట్ మట్టెల గంగాధర్,సీనియర్ న్యాయవాది కోటగిరి వెంకట స్వామి, ప్రధానకార్యదర్శి కోటగిరి చైతన్య, లలితకళాసమితి సభ్యులు నాగభూషణ్,చంద్రశేఖర్ గౌడ్, అనంతం,అందే మారుతి,కోటగిరి గంగ శ్రీనివాస్,మానుకల గంగాధర్, ముత్యాల నరేష్,క్రాంతి కుమార్,పిడుగు తిరుపతి రెడ్డి, జగ్గసాగర్ గ్రామ యువకులు,లలితకళా సమితి సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశాన్ని శక్తివంతమైన దేశంగా తీర్చిదిద్దిన ఇందిరాగాంధీ

## కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు.



**మెట్ పల్లి,ప్రభాతవార్త:** భారతదేశాన్ని శక్తివంతమైన దేశంగా తీర్చిదిద్దడంలో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ కీలకపాత్ర పోషించారని కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు అన్నారు.మాజీ ప్రధాని ఇందిరాగాంధీ 108 జయంతి పురస్కరించుకొని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ రావు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద గల ఇందిరా గాంధీ విగ్రహానికి బుధవారం పూలమాలవేసి,ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించారు.ఈసందర్భంగా జువ్వాడి నర్సింగ రావు మాట్లాడుతూ..దేశంలో పేదల సంక్షేమం,వ్యవసాయ విప్లవం,హరిత విప్లవం వంటి అనేక చారిత్రక నిర్ణయాలలో ఇందిరాగాంధీ దేశ అభివృద్ధికి మార్గదర్శకులయ్యారని పేర్కొన్నారు. ఇందిరాగాంధీ దేశానికి చేసిన సేవలు,అభివృద్ధి పనులు, సంస్కరణలు, మహిళలకు, బడుగు బలహీన వర్గాల వారందరికీ ఆదర్శమన్నారు. దేశాన్ని నడిపించిన చరిష్మాగల రాజకీయ నాయకులలో ఇందిరాగాంధీ అగ్రగన్యులని, ఉక్కు మహిళ భారత తొలి మహిళ దేశ ఆర్థిక పరిస్థితిని చక్కబెట్టిన గొప్ప సంఘసంస్కర్త అని అన్నారు. అనంతరం స్వచ్ఛ మున్సిపాలిటీలో భాగంగా కోనేరు శుద్ధి పై మొదటి స్థానం వచ్చిన సందర్భంగా కోనేరును జువ్వాడి నర్సింగరావు పరిశీలించారు.అలాగే పక్కనే ఉన్న ప్రభుత్వ పాఠశాలను పరిశీలించి, ఉపాధ్యాయ బృందం అదనపు తరగతులు గదులు కావాలని కోరడంతో విద్యాశాఖ ఉన్నత అధికారులకు ఫోన్ చేసి వెంటనే గదుల నిర్మాణానికి నిధులు మంజూరు చేయవలసిందిగా కోరారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ,మండల అధ్యక్షులు జెట్టి లింగం,తిపిరెడ్డి అంజిరెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరి మహేందర్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి ఆకుల లింగారెడ్డి,ఎర్రోళ్ల హనుమాండ్లు,బిజ్జారపు శ్రీనివాస్, యామ రాజయ్య,యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు జెట్టి లక్ష్మణ్,పల్లి శేఖర్ గౌడ్,దేవేందర్,మర్రి సహదేవ్,పిప్పర రాజేష్,తుమ్మనపల్లి రాంప్రసాద్,నేరేళ్ల శ్రీనివాస్, రాజు,రాజేశ్వర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన సేవలు అందిస్తేనే ప్రజల్లో డాక్టర్లకు గుర్తింపు

## నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ రఘు



**మెట్ పల్లి టౌన్ , ప్రభాతవార్త :** ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తేనే ప్రజల్లో గుర్తింపు ఉంటుందని మెట్ పల్లి నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ రఘు పేర్కొన్నారు. ఇటీవల పట్టణంలో మహదేవ్ ఆసుపత్రి ప్రారంభం జరగగా ఆసుపత్రి వైద్యులు దీపక్ కుమార్ ఆహ్వానం మేరకు బుధవారం ఆస్పత్రిని సంద ర్శించారు. ఆసుపత్రికి వచ్చిన సందర్భంగా నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ రఘు కి ఆస్పత్రి నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. డాక్టర్ రఘు కి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ రఘు మాట్లాడుతూ... కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని ప్రజలకు అందించడానికి నూతనంగా ఆసుపత్రిని ప్రారంభించడం అభినందనీయమన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా వైద్య సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులతో పాటు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# అసంపూర్తి ఉన్న భవనాలకు నిధులు మంజూరు చేయాలని వినతి.

**మెట్పల్లి అర్బన్, ప్రభాతవార్త :**



తెలంగాణ రాష్ట్ర మైనారిటీ కమీషన్ ఛైర్మన్ తారిఖ్ అన్సారీ జగిత్యాల జిల్లా పర్యటనకు రాగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు ఆదేశాలతో బుధవారం ఏడో వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జాకీర్ అన్సార్ కి నిర్మాణ పనులు మధ్యలో అర్ధాంతరంగా ఆగి పోయిన షాది ఖానా, స్కూల్ భవనాలు కు నిధులు మంజూరుకై వినతి పత్రం అన్సారికి అందజేశారు. అనంతరం జాకీర్ మాట్లా డుతూ... మెటుపల్లి పట్టణంలో టి జి ఒ బి యం ఎస్ ద్వారా మైనారిటీలకు కుట్టు మిషన్ లు ఇప్పించుట కొరకు ఆన్ లైన్ లో ధరఖాస్తు చేసుకోవడం జరిగిందని,అట్టి అప్లికేషన్ లు ఇప్పటికీ పెండింగ్ లో ఉన్నాయి లబ్దిదారులకు కుట్టు మిషన్ లు ఇవ్వాల్సిందిగా మెటుపల్లి పట్టణంలో మైనారిటీ ఫంక్షన్ హాల్, మైనారిటీ స్కూల్ అసంపూర్తి నిర్మాణంతో గత ప్రభుత్వం వదిలి వేయడంతో నిధులు రాక నిర్మాణం పూర్తి కాలేదని విధులు మంజూరు చేసి అసంపూర్తిగా ఉన్న భవనాలకు పూర్తి చేసే విధంగా నిధులు మంజూరుకు సహకరించాలని కోరారు. అన్సారీ సానుకూలంగా స్పందిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన ప్రభుత్వం నిధులకు ఎలాంటి కొరత లేదు అభివృద్ధి కొరకై నిధులు మంజూరు చేయడానికి అన్ని రకాల కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# ఘనంగా మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి వేడుకలు




**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త :** ఇందిరా గాంధీ.. భారతదేశ మొట్టమొదటి మహిళా ప్రధాని. తన రాజకీయ చాణిక్య నీతితో, అసాధారణ సాహసోపేత నిర్ణయాలతో ప్రపంచ దేశాల ముందు భారతదేశ ఔన్నత్యాన్ని కీర్తి శిఖరాలకు ఎక్కించిన ఉక్కు మహిళ శ్రీమతి ఇందిరాగాంధీ. నేడు ఆమె జయంతి సందర్భంగా.. నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పెంట ప్రణయ్, సీనియర్ నాయకులు ఎండి రైసుద్దీన్ లు బుధవారం పార్టీ నాయకుల మధ్య మెట్పల్లిలోని కొమిరెడ్డి నివాస పార్టీ కార్యాలయంలో ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలు చల్లి, ఘనంగా నివాళులర్పించారు. ఈ మేరకు అధ్యక్షుడు ప్రణయ్ తేజ మాట్లాడుతూ.. ఇందిరా గాంధీ తన చివరి రక్త బొట్టు ఇంకిపోయే వరకు దేశం కోసం శ్రమిస్తానని వాగ్దానం చేసి, ప్రజలపై తనకున్న అపార ప్రేమాభిమానాలు చాటి చెప్పిందని అన్నారు. గరీబి హటావో నినాదంతో యావత్ భారతదేశం లో కొత్త విప్లవానికి నాంది పలికిందని, బడుగు, బలహీన వర్గాల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలతో.. ఇంటింట దేవతై నిలిచిందని, 20 సూత్రాల పథకం లాంటి ప్రజాకర్షక పథకాలు చేపట్టి దేశాన్ని అభివృద్ధి పథంలో నిలిపిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ రైట్ టు ఆక్ట్ జిల్లా అధ్యక్షులు కాజా అజీమ్, నాయకులు తాండ నరసయ్య, ముత్యాల రమేష్, గుమ్మరియాల పోచయ్య, షరీఫ్ఉద్దీన్ తదితరులు పాల్గొన్నారు

# మేజర్ పంచాయతీలో పడకేసిన పారిశుధ్యం

- ఎక్కడి చెత్త అక్కడే కంపు కొడుతున్న ప్రధాన రహదారి
- పేరుకుపోయిన చెట్లు చెదారంతో మురికి కాల్వల దుర్గంధం

గంభీరావుపేట, ప్రభాతవార్త:

పంచాయతీ పాలకవర్గం లేకపోవడం, పంచాయతీ సిబ్బంది బాధ్యతరాహితము ప్రజలకు శాపంలా పరిణమించింది. గంభీరావుపేట మేజర్ గ్రామపంచాయతీలో పారిశుద్ధం పడకేసింది. ఎక్కడి చెత్త అక్కడే అన్నట్లుగా మండల కేంద్రంలోని ప్రధాన రహదారి కంపు కొడుతుంది. మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో 16 వార్డులు ఉండగా పలు వార్డులలోని మురికి కాలువలు పిచ్చి చెట్లు, చెదారంతో దుర్గంధం వెదజల్లుతుంది. అధికారులు, పంచాయతీ సిబ్బంది నిత్యం తిరిగే ప్రధాన రహదారి వెంట చెత్తాచెదారము పేరుకపోయి కళ్ళ ఎదుట కనిపించిన చర్యలు తీసుకున్న దాఖలాలు కనిపించడం లేదు. రహదారి వెంట కనిపిస్తున్న చెత్తాచెదారాన్ని చూసి ప్రజలు సిబ్బంది పనితీరుపై ముక్కున వేలేసుకుంటున్నారు. గత కొద్ది రోజుల క్రితం తెల్లవారే లోపు పారిశుధ్య సిబ్బంది ప్రధాన రహదారి వెంట చెత్తాచెదారాన్ని శుభ్రం చేయగా నేడు పారిశుద్ధ్య సిబ్బందిలో ఆ పనితీరు కనిపించడం లేదు. ఇండ్లలోని చెత్తాచెదారాన్ని పంచాయతీకి చెందిన ట్రాక్టర్ వచ్చినప్పుడే అందులో వేయాలని పంచాయతీ సిబ్బంది కొత్త నిబంధన విధించడంతో, ట్రాక్టర్ వచ్చిన సమయంలో ఇండ్లలో ప్రజలు అందుబాటులో లేకపోవడంతో రోడ్డుపై చెత్తను పారబోసి చేతులు దులుపుకుంటున్నారు. పంచాయతీ ట్రాక్టర్ వచ్చినప్పుడే చెత్తను వేయాలని ప్రజలకు ముందస్తుగా అవగాహన కల్పించిన దాఖలాలు కనిపించడం లేదు. ప్రాంత ప్రజలు ఎప్పటిలాగా ఉదయం లేవగానే పారిశుద్ధ్య ట్రాక్టర్ రాకపోవడాన్ని చూసి



ఇంట్లోని చెత్తను రోడ్డుపై పడేసి వెళ్తున్నారు. ఇకపోతే మేజర్ పంచాయతీలోని వార్డులలోని మురికి కాలువలు అధ్వానంగా మారాయి. పిచ్చి చెట్లతో నిండిన చెత్తాచెదారంతో వార్డులలోని మురికి కాలువలు కంపు కొడుతున్నాయి. ఎప్పటికప్పుడు పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులు ఆదేశిస్తున్న ఇక్కడ పంచాయతీ సిబ్బంది మాత్రం పారిశుద్ధ్య నివారణకు చర్యలు తీసుకున్న దాఖలాలు కనిపించడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. మురికి కాలువల అద్వాన్నంగా మారి వార్డులలోని చెత్తాచెదారం పేరుకపోయిందని పంచాయతీ సిబ్బందికి పలుమార్లు విన్నవించిన తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. పేరుకపోయిన చెత్తాచెదారంతో వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున ఇప్పటికైనా చెత్తాచెదారం లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

## సిరిసిల్ల వార్త



### మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



భారత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి వేడుకలను కాంగ్రెస్ నాయకులు బుధవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రములోఉన్న ఇందిరాగాంధీ విగ్ర హానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, అధికార ప్రతినిధి పసుల వెంకటి, నాయకులు మచ్చరాజేశం, ఎలుక రామస్వామి, మామిడి నరేష్, ఎర్రోజు సంతోష్ కుమార్, మామిడి రాజు, ఒగ్గు రమేష్, గొడుగు నర్సయ్య, రవీందర్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, సత్తి రెడ్డి, బాబు, తిరుపతి రెడ్డి, నీలం అంజయ్య, ఒగ్గు మధు, ఎంౡ నరేష్, దాసరి శివరాం పాల్గొన్నారు.

# ఆర్టీసీ డ్రైవర్ పై దాడిని ఉపేక్షించేది లేదు

### చర్యలు తీసుకోవాలని మంత్రి పొన్నం ఆదేశాలు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండలంలోని వల్లంపట్ల గ్రామం వద్ద ఆర్టీసీ డ్రైవర్ పై దాడి చేసిన వ్యక్తి పై కఠిన చర్యలు తీసుకోవాలని బీసీ సంక్షేమ శాఖా మాత్యులు పొన్నం ప్రభాకర్ బుధవారం అధికారులను ఆదేశించారు. సిరిసిల్ల డిపోకు చెందిన బస్ సికింద్రాబాద్ నుండి వయా ఇల్లంతకుంట మీదుగా సిరిసిల్ల వెళ్తున్న సమయములో వల్లంపట్ల శివారుకు చేరుకున్న బస్సును ఓ వ్యక్తి ఆపి తన కారుకు దారి ఇవ్వలేదని సాకుతో డ్రైవర్ బాలరాజును చితకబాధడం ఎంత వరకు సమంజసం అన్నారు. దాడిని మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రంగా ఖండించారు. విధుల్లో ఉన్న ఆర్టీసీ ఉద్యోగిపై ఉద్దేశ్య పూర్వకంగా దాడి చేయడం హేయమైన చర్య అని, జిల్లా ఎస్పీతో చరవాణి ద్వారా మాట్లాడినట్లు పేర్కొన్నారు. ఆర్టీసీ డ్రైవర్ పై దాడి చేసిన వారిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజా రవాణా వ్యవస్థలో ప్రయాణికుల కోసం నిరంతరం శ్రమిస్తున్న ఆర్టీసీ సోదరులపై దాడి ఉపేక్షి ంచేది లేదని మంత్రి పొన్నం ప్రభాకర్ హెచ్చరించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా చూసుకుంటామని ఆర్టీసీ ఉద్యోగులకు మంత్రి పొన్నం ప్రభాకర్ మనోధైర్యాన్ని కల్పించారు.



### పోలీసుల కేసు నమోదు

సిరిసిల్ల డిపోకు చెందిన బస్ డ్రైవర్ బాలరాజుపై వల్లంపట్ల గ్రామం వద్ద దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐ అశోక్ తెలిపారు. డ్రైవర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని, విధులకు ఆటంకం కల్గించిన వ్యక్తిపై చట్ట రీత్యా చర్యలు తప్పవని ఎస్ ఐ పేర్కొన్నారు.

## స్వయం పరిపాలన దినోత్సవం

గంభీరావుపేట, ప్రభాతవార్త:



బాలల దినోత్సవం పురస్కరించుకొని గంభీరావుపేట మండలం గజ సింగవరం జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బుధవారమ స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. పాఠశాల చెందిన విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి విద్యార్థులకు పాఠాలు బోధించి అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మలోత్ రవి మాట్లాడుతూ విద్యార్థులు మంచి క్రమశిక్షణ, వినయంతో చదువు నేర్చుకుంటే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదుగుతారని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాశం తిరుపతి, ఎర్ర అంజయ్య, ఎర్ర సత్యనారాయణ, శాంత , సురేష్, సుమలత, రమ్య లతోపాటు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కబడ్డీ శిక్షణ శిబిరాన్ని ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వ విప్

సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త :

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ని మినీ స్టేడియం లో జిల్లా కబడ్డీ అసోసిషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా జూనియర్ కబడ్డీ శిక్షణ శిబిరాన్ని కబడ్డీ మ్యాటును రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు పెద్ద పీట వేస్తుందని తెలిపారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడా యూనివర్సిటీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలో క్రీడాకారులు ముందుకు వస్తే రాష్ట్ర స్థాయిలో క్రీడలను నిర్వహించడానికి తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. ఇటీవల క్రికెట్ క్రీడాకారులకు సిరిసిల్ల జిల్లా కేంద్రంలో క్రీడా మైదానాలు కేటాయించడం జరిగిందన్నారు. గతంలో కబడ్డీ క్రీడాకారులకు ఇచ్చిన మాట ప్రకారం కబడ్డీ మ్యాట్ మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, సంగీతం శ్రీనివాస్, గడ్డం నరసయ్య , బొప్ప దేవయ్య, చంద్రకళ, చందన , సూర దేవరాజ్, ఆకునూరి బాలరాజు , నాయకులు తదితరులు పాల్గొన్నారు



## ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త:



సిరిసిల్ల జిల్లా కేంద్రంలో గాంధీ చౌక్ లో కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. మంగళవారం ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా చిత్రపటానికి పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్ పూలమాల వేసి ఘనమైన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు సంగీతం శ్రీనివాస్, బ్లాక్ అధ్యక్షుడు సూర్య దేవరాజ్, ఆకునూరి బాలరాజు, గాజుల సాగర్, లక్ష్మీ నారాయణ, రాములు, చంద్రకళ, చందన, నాయకులు తదితరులు పాల్గొన్నారు

## మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతిని విస్మరించిన నాయకులు

గంభీరావుపేట, ప్రభాతవార్త:

భారతదేశ తొలి మహిళా ప్రధాని దివంగత ఇందిరాగాంధీ జయంతి వేడుకలను గంభీరావుపేట మండల కాంగ్రెస్ నాయకులు బుధవారము విస్మరించారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం దివంగత ఇందిరాగాంధీ పేరిట పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న నేపథ్యంలో ప్రాంత నాయకులు ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలవేసి స్మరించుకున్న దాఖలాలు కనిపించలేదు. అన్ని తానై ముందుండి కార్యక్రమాలు నిర్వహించే నాయకులకు జయంతి వేడుకలు నిర్వహించకపోవడం శోచనీయమని స్థానిక కొంతమంది కాంగ్రెస్ నాయకులు బహాటంగా విమర్శిస్తున్నారు.

## విద్యుత్ సర్క్యూట్ .. కాలిన పది క్వింటాల్ల పత్తి

**చిగురుమామిడి ప్రభాత వార్త :** చిగురుమామిడి మండలంలోని బొల్లోనిపల్లి గ్రామానికి చెందిన కౌలు రైతు గట్టు రాజేందర్ 2 ఎకరాలలో పత్తి పంట వేసుకున్నాడు. పంట చేతికి రాగానే పత్తి అంతా తీసుకొని వ్యవసాయ పొలం వద్ద భద్రపరుచు కున్నాడు. మొత్తం పత్తి అంతా ఒకేసారి కొనుగోలు చేయడానికి నిల్వ ఉంచుకున్నాడు. ఎప్పటిలాగే మంగళవారం రోజున వ్యవసాయ పొలం వద్ద ఉన్నటువంటి పత్తిని తగు రక్షణ జాగ్రత్తలు తీసుకొని ఇంటికి వచ్చాడు. బుధవారం ఉదయం రైతు వ్యవసాయ పొలం వద్దకు వెళ్లి చూడగా విద్యుత్ స్తంభం మీద మంటలు చెలరేగి సమీప దూరంలో ఉన్నటువంటి పత్తి మీద పడి కాలిపోతున్న దృశ్యం కనబడింది. అలా కాలుతూ కాలుతూ కరెంటు స్తంభం కూడా విరిగిపడింది. చూస్తుండగానే తను శ్రమించి పండించిన దాదాపు పది క్వింటాల్ల పత్తి కాలి బూడిద అయిపోయిందని రైతు గోళ్లుమన్నాడు. సంఘటన స్థలాన్ని విద్యుత్ శాఖ అధికారులు సిబ్బంది సందర్శించారు. రైతుకు జరిగిన నష్టాన్ని, ప్రమాదాన్ని అంచనా వేశారు. తాను శ్రమించి కౌలు తీసుకున్నటువంటి పత్తి పంట ద్వారా వచ్చిన దాదాపు పది క్వింటాల్ల పత్తి కాలి బూడిదైపోయిందని, తనకు నష్టపరిహారాన్ని అందించాలని, విద్యుత్ శాఖను సదరు రైతు, బొల్లోనిపల్లి గ్రామస్తులు కోరుతున్నారు.

# మహిళల అభివృద్ధితో కుటుంబాల అభివృద్ధి

### ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం

### ప్రారంభించిన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందితే వారి కుటుంబాలు అభివృద్ధి చెందుతాయని దీంతో తెలంగాణ దేశంలోనే ముందు వరసలో ఉంటుందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారుభారత రత్న , దేశ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ 108వ జయంతి సందర్భంగా కోటి మహిళలకు కోటి చీరల పంపిణీ చేయాలనే ఉద్దేశ్యంతో బుధవారం హైదరాబాద్ లో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంను ఘనంగా ప్రారంభించారు . అనంతరం అన్ని జిల్లాల కలెక్టర్లు జిల్లా,మండల సమాఖ్య , మెప్మా సభ్యులతో ,డిప్యూటి సిఎం మల్లు బట్టి విక్రమార్క, వివిధ శాఖల మంత్రులు , అధికారులతో కలిసి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించడం జరిగింది .సిఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఆడబిడ్డలకు పుట్టింటివారు సారె ,చీర పెట్టడం మన తెలంగాణ సంప్రదాయం . తెలంగాణ ప్రజా ప్రభుత్వం దేశ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ 108 వ జయంతి సందర్భంగా అర్హులైన ప్రతి మహిళకు సారె పెట్టడంలో భాగంగా మన ప్రజా ప్రభుత్వం కోటి మంది మహిళలకు కోటి చీరల పంపిణీ కార్యక్రమం ప్రారంభించడం జరుగిందని తెలిపారు. డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ మహిళలందరు సరైన గుర్తింపు, గౌరవం పొందే విధంగా తెలంగాణ ప్రభుత్వం చీరల పంపిణీ కార్యక్రమం ప్రారంభించడం ఆనందంగా ఉంది. ఎస్ హెచ్ జి మహిళలే కాకుండా రేషన్



కార్డు దారులు మరియు అర్హులైన మహిళలందరికి చీరలు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. పంచాయతీ రాజ్ , గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క మాట్లాడుతూదేశ మొదటి మహిళా ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ జయంతి సంధర్భంగా ఇందిరమ్మ రాజ్యంలో ప్రజా ప్రభుత్వం ఇందిరా గాంధీ ని ఆదర్శం గా తీసుకొని మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతూ ఉన్నత శిఖరాలు చేరుకునే విధంగా అలాగే మహిళలకు సరైన గుర్తింపు, గౌరవం దక్కేవిధంగా ఇందిరా మహిళ శక్తి చీరల పంపిణీ కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ , అదనపు కలెక్టర్లు బి ఎస్ లత, రాజ గౌడ్, డి ఆర్ డి ఓ రఘువరన్, డి పి ఓ రేవంత్, ఎ పి డి సునీత, ఎ ఓ మెప్మా శ్రీనివాస్, జిల్లా సమాఖ్య , మండల సమాఖ్య సభ్యులు , వివిధ స్థాయిల అధికారులు , డి ఆర్ డి ఏ,మెప్మా సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## చదువు సంస్కారం వల్లే జీవితంలో ఎదుగుతారు

రాయికల్ ప్రభాతవార్త:



చదువు సంస్కారం కు ప్రాధాన్యత ఇచ్చిన విద్యార్థులు భావి జీవితంలో ప్రత్యేకంగా ఎదిగి అనుకున్నది సాధించ గలుగుతారని తెలంగాణ రాష్ట్ర ఉద్యోగ ఉపాధి కల్పన ప్రాంతీయ అధికారి బెజ్జారపు రవీందర్ అన్నారు.బుధవారం రాయికల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురు లో పదవతరగతి విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, పఠనాసక్తిని పెంపొందించుకొని పాఠ్య పుస్తకాలలోని విషయాన్ని అవగాహన చేసుకొని చదవాలని సూచించారు.చదువెంత వస్తే అంత యోగ్యత ఉంటుందని విషయపరిజ్ఞానం కలవారు ఉన్నత స్థాయి విజయాలు పొందుతారని అన్నారు.మన ప్రాంతంలో ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయని శ్రమించే తత్వం ఉన్నవారికి నిరుద్యోగ సమస్యలు ఉండవని తెలిపారు విద్యార్థులు ఒక లక్ష్యం సాధించాలనే తపన పట్టుదల తో కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సముదాయం ప్రధానోపాధ్యాయులు కాపు శ్రీనివాస్, మండల విద్యాధికారి యస్. రాఘవులు, ప్రధానోపాధ్యాయులు గట్టు రమేష్ నర్సయ్య ఉపాధ్యాయులు చెరుకు మహేశ్వర శర్మ,పి.రాజశేఖర్, పి.రమేశ్,ఎ.పద్మ,ఎ రజిత,యస్. శోభ,రాజమహ్మద్ హాస్టల్ వార్డెన్ భన్సినాయక్ తదితరులు పాల్గొన్నారు.

# బీర్పూర్ మండలంలో స్పెషల్ ఎక్సైజ్ పార్టీ అధికారుల తనికి

### కల్లు తనిఖీ లో ఎటువంటి కల్తీ లేదని నిర్ధారణ

బీర్ పూర్ ప్రభాత వార్త



జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్పెషల్ ఎక్సైజ్ పార్టీ అధికారుల ఆధ్వర్యంలో కల్లు తనిఖీ చేశారు. మండలంలోని కొల్వాయి గ్రామంలో కల్లు మండవల లో కల్లు షాంపిల్స్ సేకరించి ప్రయోగాత్మకంగా తనిఖీ చేసి పరీక్షి ంచరు. తనిఖీలలో ఎలాంటి మత్తు పదార్థాలు కల్లులో కలవలేదని నిర్ధారించారు. ఎక్సైజ్ అధికారులు కల్లు తనికి తర్వాత నిర్ధారణ చేస్తూ ఆరోగ్యానికి హాని చేసే మత్తు పదార్థాలను వినియోగించకుండా నిరంతరం నిగా ఉంచి తనిఖీలు చేపడుతున్నట్టు తెలిపారు. కోల్వాయి గౌడ సంఘం కుల పెద్దమనిషి పెద్ద గౌడు రామచంద్రం గౌడ్ ఆధ్వర్యంలో తనిఖీ బృందంతో పాటు అన్ని కల్లు మండవలు సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పెద్దగౌడ్ రామచంద్రం మాట్లాడుతూ మండలంలో కోల్వయి గ్రామంలో ఎటువంటి కల్తీ లేని శుద్ధమైన కళ్ళను గౌడ కులస్తుల ద్వారా సేకరిస్తున్నామని, ప్రజల ఆరోగ్యమే తమకు ముఖ్యమని మత్తుపదార్థాలకు బానిస కాకుండా శుద్ధమైన ఆరోగ్యాన్ని కలగజేసే ఈతకల్లు తాటికల్లు, సేవించడం మంచిదని ఈరోజు ఎక్సైజ్ పార్టీ తనిఖీ ద్వారా తమ గ్రామంలో శుద్ధమైన ఎటువంటి కల్తీ లేని కల్లు అందిస్తున్నట్టు నిర్ధారణ జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఏ మజీద్ ఎస్ఐ, మరియు సిబ్బంది జాన్, హెడ్ కానిస్టేబుల్ మహమ్మద్ గోరి, వినయ్, రజిత, కానిస్టేబుల్స్ మరియు గౌడ కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటా గాయత్రి జపధ్యానము

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త .



సామాజిక సమరసతా వేదిక జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో విశ్వకర్మ సత్సంగ్ సభ్యులచే కార్తీక మాసంలో ఇంటింటా గాయత్రి జపధ్యానము శ్రీ వంగల భాస్కరాచారి ఆధ్వ ర్యంలో నిర్వహించారు దానిలో భాగంగా బుధ వారం భవాని నగర్ లో సామాజిక సమరసత వేదిక పట్టణ అధ్యక్షుడు బొందుకూరి శ్రీనివాస చారి గృహంలో నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో వారి కుటుంబ సభ్యులతో పాటు సమరసత వేదిక జిల్లా అధ్యక్షులు చిట్ల గంగాధర్ సత్సంగ్ సభ్యులు శ్రీపాద లక్షీ ్మ నరసింహ శాస్త్రి ఇల్లెందుల పురుషోత్తం తుమ్మనపల్లి సత్యనారాయణ తుమ్మనపల్లి గంగాధర్ మెట్ట రమేష్ చంద్ర గుగ్గిల జనార్ధన్ అంజన్న కడార్ల రత్నయ్య రాజేశం మండలోజు ఉదయభాస్కర్ రాజన్న తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ

బీర్ పూర్ ప్రభాత వార్త.




జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఆదేశాల మేరకు ఇందిరమ్మ కమిటీ సభ్యులు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు పొందిన లబ్ధిదారులు ఆనందంతో మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు అందజేయడానికి కృషిచేసిన స్థానిక కాంగ్రెస్ నాయకులకు మరియు మాజీ మంత్రి జీవన్ రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మసర్తి రమేష్,ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు సైండ్ల శ్రీనివాస్, తిరుమల రాజేందర్, బాదనపల్లి శంకర్, పూదూరి సునీత, రవీందర్, కొల్లూరి మల్లేష్, యాదగిరి కోసం, చెప్పెల్లి శ్రీధర్, సైండ్ల మల్లేష్, చిర్ణేని శ్రీనివాస్, సింగం రాజశేఖర్, కసారపు మహేష్ లబ్ధిదారులు మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా గాంధీ ఆశయ సాధనకు కృషి చేయాలి

### మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్లో మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి ఆద్వర్యంలో ఇందిరా గాంధీ జయంతి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇందిరా గాంధీ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం ఓల్డ్ బస్టాండ్ వరకు కాంగ్రెస్ జెండాలు పట్టుకొని, నినాదాలు చేస్తూ ర్యాలీగా తరలి వెళ్లారు. ఇందిరా గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి, నివాళులు అర్పించారు.మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూ..దేశ స్వతంత్రం కోసం ఎందరో ప్రాణాలు త్యాగం చేస్తే, స్వతంత్రం అనంతరం దేశ సమగ్రత, ఐక్యత కోసం తన ప్రాణాలు త్యాగం చేసిన ఘనత ఇందిరా గాంధీ. చివరి రక్తం బొట్టు వరకు దేశ సమగ్రత కోసంకృషి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బండ శంకర్ దుర్గయ్య పొలాస నందయ్య గాజుల రాజేందర్ కొత్త మోహన్ చల్లగాల రాజేందర్ రాధా కిషన్ స్వామి రెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి అనిత మనసుర్ పుప్పాల అశోక్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా సుదర్శన దీపోత్సవం

**జగిత్యాల, బ్యూరో ప్రభాత వార్త:**జగిత్యాల పట్టణంలోని నటరాజ్ చౌరస్తా లోని పూరనిపేట లో కోలువై ఉన్న శ్రీ శివ పంచాయతీ ఆంజనేయ, శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో ఆలయ అర్చకులు లక్ష్మీ నరసింహ స్వామి ఉపసకులు శ్రీ పూర్ణచంద్ర చార్యుల పర్యవేక్షణలో కార్తీకమాసం చతుర్దశి పురస్కరించుకుని మహిళలచే ఆలయ ప్రాం గణంలో 5116 దీపాలు వెలిగించి స్వామి వారి ఆశీర్వాదం పొందారు ఈ కార్యక్రమంలో భక్తులు మహిళలు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





# అల్ఫోర్స్ విద్యార్థులు జోనల్ స్థాయి క్రికెట్ పోటీలకు ఎంపిక



**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:**

విద్యార్థులకు క్రీడల ద్వారా ఎన్నో లాభాలు కలుగుతాయని,నూతన ఉత్సాహాన్ని పెంపొందించడంలో కీలకంగా వ్యవహరిస్తాయని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్రెడ్డి అన్నారు.బుధవారం కొత్తపల్లి లోని అల్ఫోర్స్ ఇటెక్నో పాఠశాల కు చెందినటువంటి విద్యార్థులు ఎస్జీఎఫ్ జోనల్ స్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికైన సందర్భంగా ఆయన మాట్లాడారు...క్రీడల్లో రాణించే విధంగా ప్రోత్సాహం అందించడంతోపాటు ప్రణాళికలను రూపొందించి వివిధ స్థాయిలలో నిర్వహింపబడేటువంటి పోటీలకు ఎంపిక చేస్తున్నామని చెప్పారు. ఈ క్రమంలో ఇటీవల కాలంలో కరీంనగర్ జిల్లా కేంద్రం జిల్లా శివారులోని మల్కాపుర్ లో నిర్వహించినటువంటి ఎస్జిఎఫ్ మండల స్థాయి క్రికెట్ పోటీలలో పాఠశాల కు చెందినటువంటి అనిక్ అశ్వత్ 9వ తరగతి,ఆర్. ఈశ్వ అనుకరన్ 6వ తరగతి, అండర్ 17,14 స్థాయిలో అత్యుత్తమ క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి త్వరలో నిర్వహించబోయేటువంటి జోనల్ స్థాయి పోటీలకు ఎంపికైనారని హర్షం వ్యక్తం చేశారు. పోటీలకు చక్కటి ప్రాతినిధ్యం ఇచ్చి జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక కావాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్,వ్యాయామ ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజల భాగస్వామ్యంతోనే పల్లెలు ప్రగతి..

### శంషాబాద్ జిపి నూతన భవనం ప్రారంభం..ఎమ్మెల్యే కవ్వంపల్లి..

**మానకొండూర్, ప్రభాతవార్త:**

ప్రజల భాగస్వామ్యంతోనే పల్లెలు ప్రగతి సాధిస్తాయని మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్. కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. బుధవారం మానకొండూరు మండల పరిధిలోని శంషాబాద్ గ్రామ పంచాయతీ నూతన భవన ప్రారంభోత్సవానికి, వన్నారం, గట్టుదుద్దనపల్లి గ్రామాల పంచాయతీ భవనం నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల అవసరాలకు అనుగుణంగా చేపట్టే అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజలు పాలుపంచుకోవాలన్నారు. అభివృద్ధి పనులపై ప్రజలు దృష్టి సారించినప్పుడే పనుల్లో నాణ్యతను పెరుగుతు ందన్నారు. సొంత భవనాలు లేని గ్రామ పంచాయతీలకు, అలాగే నూతన పంచాయతీలకు భవన నిర్మాణాలకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు కు కృషి చేస్తుందన్నారు. అన్నివర్గాల ప్రజల అభివృద్ధి, సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్ ్యమన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు పరుస్తున్నదని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వ నిరక్ష్ ్యం వల్లే ప్రజలు అభివృద్ధికి నోచుకోలేదన్నారు. ఈ కార్యక్రమాల్లో మానకొండూర్ మండల తాసిహల్దార్ విజయ్ కుమార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి వరలక్ష్ ్మి, డిటి సమ్మయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ తిరుమల్ రెడ్డి, పార్టీ నాయకులు తాళ్లపల్లి సంపత్ గౌడ్, రామిడి శ్రీనివాస్ రెడ్డి,ద్యావ శ్రీనివాస్ రెడ్డి, కోంద్ర సురేష్, మడుపు ప్రేమ్ కుమార్, పెంచాల రాజయ్య, ఆకుల నర్సింగరావు, కనుకం కుమార్, నీరడి మొగిలి, పెంచాల రంగయ్య, నాగపురి తిరుమల, కనకం సమ్మయ్య, బాకారపు సమ్మయ్య, బాకారపు రమేశ్, చెలిగంటి ఓదెలు, తాళ్లపల్లి శ్రీకాంత్, తాళ్లపల్లి కొముం ్యయ్య, బనుక తిరుపతి, బాకారపు సంపత్, కనకం లచ్చయ్య, ఆనంద్, కవిత, ప్రసూన, పోలాడి రామారావు, గొల్లెన కొమురయ్య, తమిశెట్టి రాజేశ్, సాయిరి దేవయ్య, బుర్ర శ్రీధర్, దుడ్డెల కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ఈజిఎస్ సోషల్ ఆడిట్ తనిఖీ గ్రామ సభలు

**మానకొండూర్: ప్రభాతవార్త :**

మండలంలోని వివిధ గ్రామాలలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సోషల్ ఆడిట్ గ్రామ సభలు బుధవారం జరిగాయి. మండలంలోని శంషాబాద్,కొండపల్కల,అన్నారం,వేగురుపల్లి,వెల్ది, నిజాయితీ గూడెం,ఊటూర్,లక్ష్ ్మపూర్,ఖాదర్ గూడెం,లింగాపూర్,ం ంగపేట,బంజేరుపల్లి, రాఘవాపూర్ గ్రామాలలో సామాజిక తనిఖీ గ్రామ సభలను నిర్వహించారు.ఆయా గ్రామాలలో నిర్వహించిన ఉపాధి హామీ పనులపై తనిఖీ బృందాల సభ్యులు నివేదికలను చదివి వినిపించారు. ఆయా గ్రామాలలో జరిగిన ఈజీఎస్ గ్రామసభల్లో ప్రత్యేక అధికారులు,ఇతర అధికారులు గైరాజరైనట్టు తెలిసింది.గ్రామ సభలను పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో నిర్వహించారు.జాతీయ ఉపాధి హామీ పథకంలో ప్రతి పేద కుటుంబానికి వంద రోజుల పనిని కల్పించడం జరుగుతుందని తెలిపారు.ఉపాధి హామీ పనుల కోసం జాబ్ కార్డు కావాలనుకునే వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు.మండల స్థాయిలో ఈనెల 26న ఉపాధి హామీ సామాజిక తనిఖీ సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపిడిఓ తెలిపారు.వెల్దిలో ప్రత్యేక అధికారి డాక్టర్ అరవింద రెడ్డి,పంచాయతీ కార్యదర్శి వెంకటరమణ పాల్గొన్నారు.




## ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

**కమలాపూర్, ప్రభాత వార్త:**

స్వర్గీయ, మాజీ ప్రధాన మంత్రి ఇందిరాగాంధీ 108వ జయంతి సందర్భంగా కమలాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల కేంద్రంలో ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలాలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఆదేశాల మేరకు జయంతి వేడుకలు నిర్వహించారు. కమలాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మార్కెట్ వైస్ చైర్మన్, కాంగ్రెస్ సేవాదళ్ మండల అధ్యక్షులు, అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు. ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇందిరాగాంధీ సేవలు, దేశానికి చేసిన కృషిని గుర్తు చేసుకున్నారు. ఇందిరాగాంధీ ఆదర్శాలను, సిద్ధాంతాలను కొనసాగించాలని, దేశాభివృద్ధికి కృషి చేయాలని పిలువునిచ్చారు.



# కరీంనగర్ వార్త



## ఐడిఓసి నిర్మాణ పనులు పరిశీలించిన కలెక్టర్

**కరీంనగర్ కలెక్టరేట్,ప్రభాతవార్త:**

సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం(ఐడిఓసి) నూతన కలెక్టరేట్





బిల్డింగ్ నిర్మాణ పనులను కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. బుధవారం కార్యాలయం చుట్టూ చేపట్టిన మౌలిక సదుపాయాలను పర్యవేక్షి ంచారు. వసతులు, సదుపాయాల కల్పనలో అధికారులకు పలు సలహాలు ఇచ్చారు. సూచనలు చేశారు. పనులు వేగవంతంగా, నాణ్యంగా చేయాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, డిఆర్ఓ వెంకటేశ్వర్లు ఉన్నారు.

## మొంథా మిగిల్చిన విషాదం... గండ్లు పూడ్చండి

**చిగురుమామిడి, ప్రభాత వార్త :**

చిగురుమామిడి మండల వ్యాప్తంగా మెంథా అకాల వర్ష దాటికి వందలాది ఎకరాల్లోని వరి పంట పూర్తిగా నాశనం అయింది. ఆరుగాలం శ్రమించిన కన్నీరే మిగిలింది. ఎన్నో ఆశలు పెట్టుకున్న వరి పంట రైతులందరూ నట్టేట మునిగిపోయారు. మొంథా విధ్వంసం అంతా ఇంతా కాదు. కేంద్రాల్లో ఆరబోసిన వరి ధాన్యం వర్షపు దాటికి చెల్లా చెదురైంది. పశువులు చనిపోయాయి, చెట్లు కూలిపోయాయి, కరెంటు స్థంబాలు విరిగిపోయాయి. వరి పంట తో పాటుగా కూరగాయలు, పత్తి, మొక్కజొన్న ఇతర పంటలు సైతం వర్షపు నీటి వేగానికి వరదకు కొట్టుకుపోయాయి. చాలా గ్రామాల్లోని చెరువులకు సైతం గండ్లు పడ్డాయి. కాలువలు తెగిపోయి వరి పంట చాలా చోట్లలో మునిగిపోయింది. బొమ్మనపల్లి గ్రామంలోని చెరువు సమీప మత్తడి ప్రాంతంలో చాలా చోట్లలో పెద్ద పెద్ద గండ్లు పడ్డాయి. గండ్లు ప్రమాదకర స్థాయిలో ఉండడం వలన రైతులు వ్యవసాయ పంట పొలాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పొద్దంతా రైతులు నడవడానికి కొంచెం ఇబ్బంది అయినా రాత్రిపూట మాత్రం పొలాల దగ్గరికి వెళ్లాలంటే రైతులు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. అయ్యా అధికారులారా, మాజీ తాజా ప్రజా ప్రతినిధులారా ప్రమాదకర స్థాయిలో ఉన్నటువంటి ఈ గండ్లను వీలైనంత తొందరలో పూడ్చివేయాలని బొమ్మనపల్లి గ్రామ రైతులు ప్రభాతవార్త ద్వారా మొరపెట్టుకుంటున్నారు. చెరువు చుట్టూ దట్టంగా ఏపుగా పెరిగిన పెద్ద పెద్ద చెట్లను కూడా తొలగించాలని లేదంటే ఆ చెట్ల వేర్ల ద్వారా చెరువు కట్ట తెగిపోయే ప్రమాదం కూడా పొంచి ఉందని రైతులు ఆరోపిస్తున్నారు.





# బిజెపికి ఓటేసి గెలిపిస్తే.. పంచాయితీలు బాగుంటాయి..

**కేంద్ర నిధుల కోసమే పంచాయితీ ఎన్నికలు నిర్వహిస్తున్నారు..**

**బండి సంజయ్ నోటి నుండి హిందూత్వం ఆగిపోతే..**

**నా శ్వాస ఆగిపోయినట్లే... కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్**

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త: చీ

ఎవరమేనకున్న హిందూత్వం మాట్లాడుతునే ఉంటానని, నా నోటి నుండి హిందూత్వం ఆగిపోతే.. నా శ్వాస ఆగిపోయినట్లేనని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. బుధవారం కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పట్టణంలోని మధువాని గార్డెన్‌లో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి పోలింగ్ బూత్ అధ్యక్షులు, నాయకుల సమావేశానికి ముఖ్య అతిథిగా బండి సంజయ్ కుమార్, రాష్ట్ర సంఘటన మంత్రి చంద్రశేఖర్ జీ, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, కరీంనగర్ ఇంచార్జి గంగాడి కృష్ణారెడ్డి, రెడ్డబోయిన గోపి, మాజీ ఎమ్మెల్యే బొడిగే శోభలు హాజరైయ్యారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ కాంగ్రెస్ రెండేళ్ల పాలన, బిఆర్‌ఎస్ పాలన వైఫల్యాలపై ఈ నెల 26న కరీంనగర్ పరిధిలో ఇంటింటికి వెళ్లి సంతకాల సేకరణ చేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పంచాయితీ ఎన్నికలు నిర్వహించడానికి చిత్తశుద్ధి లేదని, కేవలం కేంద్ర నిధుల కోసమే ఎన్నికలు నిర్వహిస్తుందని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రెండేళ్లలో ఏ ఒక్క గ్రామ పంచాయితీకైన నయాపైసా ఇచ్చిందా..? రేపు సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులకు ఓట్లేస్తే పైసలు ఎక్కడి నుండి తీసుకువస్తారు..? అని ఆయన సుటిగా ప్రశ్నించారు. ఎమ్మెల్యేకు కూడా సొంతంగా నిధులు లేవని, 15వ సంఘం నిధులు, ఎంపి లాడ్స్, జాతీయ ఉపాధి హామీ, సడక్ యోజన గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులన్నింటిని కేంద్రమే నిధులిస్తుందన్నారు. కాంగ్రెస్ ఓటేస్తే ఎం లాభంలేదని, బిజెపిని గెలిపిస్తే.. గ్రామాలు అభివృద్ధి చెందుతాయన్నారు. విద్య, వైద్య రంగాలకు అత్యధిక

ప్రాధాన్యతనిస్తున్నామని, కేంద్ర నిధులతో ఆయా రంగాల అభివృద్ధి జరుగుతుందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులకు ఎన్‌హెచ్‌ఎం నిధులిస్తున్నామని, సిఎస్సా ఆర్ నిధులతో అవసరమైన మెడికల్ పరకరాలను కొనుగోలు చేసి అందిస్తున్నామన్నారు. హుజురాబాద్, జమ్మికుంట, హుస్నాబాద్, వేములవాడ ప్రభుత్వ ఆసుపత్రులకు ఐదు కోట్ల సిఎస్సార్ నిధులతో మెడికల్ పరికరాలను అందించామన్నారు. హుజురాబాద్‌లో స్టేడియం కోసం 10కోట్లు విడుదల చేస్తామన్నారు. తెలంగాణ సిఐఆర్‌ఎఫ్ కింద 1200కోట్లు తీసుకువస్తే.. అందులో 500 కోట్లు కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గానికి తీసుకువచ్చి ఖర్చు చేస్తున్నామన్నారు. ముస్లింలకు మోది ప్రభుత్వం అన్ని సంక్షేమ పథకాలు అందిస్తోంది కదా..? ఉచితంగా బియ్యం హిందువులకే కాదని, ముస్లింలకు సైతం అందిస్తుందని, జాతీయ రహదారులు, కిసాన్ సమ్మాన్ నిధులు సహా సంక్షేమ పథకాలన్ని హిందు, ముస్లిం, క్రైస్తవులు అనే తేడా లేకుండా అందరికి ఇస్తున్నారు కాదా..? ముస్లింలు బిజెపికి ఓటు ఎందుకు వేయారు అని ఆయన సూటిగా ప్రశ్నించారు. ఎన్నికలు జరిగినప్పుడు ఇమామ్‌లు, మౌలానాలు మసీదుల్లో మీటింగ్ పెట్టి ముస్లింలంతా ఒక్కటై బిజెపి వ్యతిరేకంగా ఓటు వేయాలని ప్రతిజ్ఞ ఎందుకు చేస్తున్నారు అని కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. 15నిమిషాలు టైమిస్తే హిందువులను కాల్చి చంపుతామని బెదిరించిన ఓవైసిని అరెస్టు చేయకుండా ఆయనతో కలిసి అంటకాగుతుంటే ఏమనాలి..? ఎక్కడైన మసీదులు కూల్చుమా..? కానీ దేవాలయాలను ఎందుకు కూలుస్తున్నారు..? గో హత్యలు ఎందుకు జరుగుతున్నాయి..? ముస్లిం మహిళలు మా ఆడబిడ్డలుగా భావించి కాంగ్రెస్, బిఆర్‌ఎసన ఏంఐఎం వ్యతిరేకించిన ట్రిపుల్ తలాక్ తీసుకువచ్చిన ఘనత మోదిదే. ముస్లింలు మహిళలు సంతోషంగా ఉండడం ఆ పార్టీలకు ఇష్టం లేదన్నారు. అయిన ఆ పార్టీలు సెక్యూలర్ పార్టీలట. మేం మాట్లాడితే మతతత్వవాది అంటారా..? అట్లయితే మేం బరాబర్ మతతత్వవాదినే. ఇది హిందూత్వ వాదంతో గడప గడపకు తిరుగుతూ తెలంగాణలో రామరాజ్యాన్ని తీసకువచ్చి తీరుతామని కేంద్ర హోం శాఖ

సహాయ మంత్రి బండి సంజయ్ తేల్చిచెప్పారు. తెలంగాణలో గత ఎన్నికల ముందు వరకు అధికారంలోకి వచ్చినంత వాతవరణం ఏర్పడిందని, ఎట్ల ఏర్పడిందో తెలుసా.. హిందూత్వం వల్లే. నేను హిందుత్వం కోసం, ప్రజల కోసం పొరాటం చేయాలని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా నాకు బిజెపి రాష్ట్ర అధ్యక్ష పదవి అప్పగించారు. హిందువులను ఓటు బ్యాంకుగా మార్చాం కాబట్టే జిహెచ్‌ఎంసిలో నాలుగు కార్పోరేటర్లుంటే 48స్థానాలకు గెలిపించగలిగామన్నారు. హిందుగాళ్లు.. బొందుగాళ్లు అంటూ కేసిఆర్ హేళన చేస్తే హిందువులంతా ఒక్కటై బిఆర్‌ఎస్‌ను ఓడించి హిందువుల సత్తా చూపారు. గల్లా ఎగరేసి చెబుతున్న కరీంనగర్‌లో హిందూ ఓటు బ్యాంకు ద్వారానే నేను ఎంపిగా గెలిచానన్నారు. దుబ్బాక, హుజురాబాద్, మునుగోడులో వేలాది మంది హిందుత్వం కోసం కార్యకర్తలు కష్టపడి పనిచేసి రామరాజ్యం ఏర్పాటుచేయాలని కష్టపడి పనిచేసారన్నారు. ముస్లింలను పొగుడుతున్న పార్టీల నుండి సైతం జై శ్రీరాం అని రావాలనే కసితో పనిచేస్తున్నామన్నారు. ఎన్నికలకు ముందు ప్రకటించిన వరంగల్ డిక్లరేషన్, యూత్ డిక్లరేషన్, ఎస్సి, ఎస్టి డిక్లరేషన్, కామారెడ్డి డిక్లరేషన్ 42శాతం బిసిలకు రిజర్వేషన్ అమలు చేస్తామని హామీలు గుప్పించి వీటిలో ఏ ఒక్క డిక్లరేషన్ అయిన అమలు చేసారా..? అని ప్రశ్నించారు. జూబ్లిహిల్స్ ఉప ఎన్నికల్లో గెలిచారని కాంగ్రెస్ సంబరపడుతుందన్నారు. ముస్లింల ఓట్లతో, డబ్బులను నీళ్లలా ఖర్చు చేసి గెలిచారే తప్ప.. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల తీవ్ర వ్యతిరేకత ఉందన్నారు. పంచాయితీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గుణపాఠం తప్పదన్నారు. బిజెపి కార్యకర్తలంతా కచ్చితంగా ఏదో ఒక ఎన్నికల్లో గెలిచి ప్రజప్రతినిధులుగా గెలవాలని కోరుకుంటున్నానని, గ్రామాలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న ప్రభుత్వం కేంద్రంలోని మోది ప్రభుత్వమన్నారు. రైతులకు రెట్టింపు గిట్టుబాటు ధరను అందిస్తామని మాట ఇచ్చి నిలుపుకున్నామన్నారు. క్రమం తప్పకుండా కిసాన్ సమ్మాన్ నిధులను అందిస్తున్న ఘనత బిజెపి పార్టీదేనని ఆయన తేల్చిచెప్పారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా సీనియర్ నాయకులు ఆకుల రాజేందర్, నర్సింహారాజు, పుప్పాల రఘు, మాజీ మేయర్ సునీల్‌రావు, మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిళ రమేష్, మాడ వెంకట్ రెడ్డి, గుర్రాల వెంకట్ రెడ్డి, బోయినపల్లి ప్రవీన్‌రావు, బాస్ సత్యనారయణ, తాళ్లపెల్లి శ్రీనివాస్‌గౌడ్, రాజేష్ ఠాకూర్, జమ్మికుంట పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు, హుజురాబాద్ పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజులతో పాటు పలు మండలాల, పట్టణాల అధ్యక్షులు, బూత్ అధ్యక్షులు వందలాది మంది పాల్గొన్నారు.



## రాజ్యాంగపరంగా బిసి రిజర్వేషన్లు అమలు చేయండి

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

రాజ్యాంగపరంగా బిసిల రిజర్వేషన్లు అమలు చేయాలని రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవులు అన్నారు. బుధవారం హుజూరాబాద్ మండలం శాలపల్లి – ఇందిరానగర్ గ్రామంలోని దినేష్ కన్వెన్షన్ సెంటర్ లో మానవ హక్కుల వేదిక ఆధ్వర్యంలో బిసిల హక్కులు బిసిలకే దక్కాలి అనే నినాదంతో సదస్సు జరిగింది. ఈ సదస్సులో ఆయన మాట్లాడుతూ రిజర్వేషన్లు బిక్ష కాదని, ఇది బిసిల ప్రజాస్వామిక హక్కు అని, దీనిని సాధించడానికి బిసిలంతా ఐక్యంగా ఉద్యమించాలన్నారు. విద్య, ఉద్యోగ ఉపాధి రంగాలతో పాటు స్థానిక సంస్థలు చట్టసభల్లో కూడా బిసిల జనాభా ప్రకారం రిజర్వేషన్లు ఇవ్వాలని అన్నారు. రిజర్వేషన్లు కల్పించేందుకు కోర్టులు అడ్డు రాకుండా రాజ్యాంగ బద్దంగా చట్టం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. అన్ని రాజకీయ పార్టీలు ఏకమై పెంచిన రిజర్వేషన్ల చట్టబద్ధత కోసం పోరాడాలన్నారు. ఈ సదస్సులో మానవ హక్కుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ తిరుపతయ్య, రిటైర్డ్ ప్రొఫెసర్ మురళి మనోహర్, హెచ్‌ఆర్‌ఎఫ్ నాయకులు రంగు రాజేశం, తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముక్కెర రాజు, జీవన్ కుమార్, పలు బిసి ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.



# హుజూరాబాద్ వార్త



## రిజర్వేషన్ల పై ప్రభుత్వం మాట మార్చడం సరికాదు

హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త:

స్థానిక సంస్థల ఎన్నికలలో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడంలో ప్రభుత్వం మాట మార్చుడం సరికాదని హుజురాబాద్ బిసి జేఏసి నాయకులు అన్నారు. బుధవారం హుజురాబాద్ పట్టణంలోని బిఎస్‌ఆర్ గార్డెన్ లో రిజర్వేషన్ల సాధన కోసం బిసి జేఏసి ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పలువురు బిసి జేఏసి నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తాను ఇచ్చిన మాటను నీటి



మూటగా మార్చి బిసిలకు పాత రిజర్వేషన్ పద్ధతిని స్థానిక సంస్థల ఎన్నికలలో అమలు చేస్తామని ఇటీవల రాష్ట్ర క్యాబినెట్ నిర్ణయం తీసుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత కామారెడ్డి డిక్లరేషన్ లో చెప్పిన విధంగా బిసిలకు స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్ చట్ట ప్రకారము అమలు చేసిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని అన్నారు. బిసిలకు స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్ సాధించుకునే అంత వరకు అంతం కాదు... ఇది ఆరంభం అనే మాదిరిగా తమ పోరాటాన్ని రోజురోజుకు ఉధృతం చేస్తామని అన్నారు. బిసిల రాష్ట్ర నాయకత్వం బిసిల రిజర్వేషన్ మద్దతుగా రాష్ట్రమంతటా పర్యటించి బిసిల అందరిని చైతన్య పరచాలని అన్నారు. ఈ సమావేశంలో బిసి జేఏసి కన్వీనర్ చందుపట్ల జనార్ధన్, సందేల వెంకన్న, నాయకులు చిలకమారి శ్రీనివాస్, ఇప్పకాయల సాగర్, ఆకుల సదానందం, ఉప్పు శ్రీనివాస్, ఇప్పలపల్లి చంద్రశేఖర్, ఎర్రబొజ్జ నారాయణ, తడికమల శేఖర్, కట్కూరి రాజేందర్, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, బండారి సదానందం, తాళ్లపల్లి రమేష్ గౌడ్, ఎనగందుల వెంకటేశ్వర్లు, తొగరు బిక్షపతి, సొల్లు బాబు, మాడుగుల ఓదెలు, చల్లూరి రఘు చారి, దేవునూరి రవీందర్, రామ్ సారయ్య, చిట్యాల భాను, తాటిపాముల కనకయ్య, బొంగోని వెంకటయ్య, చీకట్ల సమ్మయ్య, దొంత హరికిషన్, గాజర్ల బుచ్చిరాజం, ఓడ్నాల ప్రభాకర్, కే. రామచంద్రం, గోస్కుల నాగమణి, మధుకర్, జూపాక శివమణి, గరవేణి శ్రీకాంత్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ లో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

మాజీ ప్రధాని, భారతరత్న, స్వర్గీయ ఇందిరాగాంధీ 108 వ జయంతి సందర్భంగా బుధవారం హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా ఇందిరానగర్ లోని ఇందిరా గాంధీ విగ్రహానికి, పార్టీ కార్యాలయంలో ఇందిరాగాంధీ చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు, పండ్లు పంచిపెట్టారు. అనంతరం ఇందిరా గాంధీ దేశానికి చేసిన సేవల గురించి వారు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మేకల తిరుపతి, పట్టణ మహిళా అధ్యక్షురాలు యేముల పుష్పలత, జిల్లా అధికార ప్రతినిధి సొల్లు బాబు, బ్లాక్ అధ్యక్షురాలు ఆలేటి సుశీల, మండల అధ్యక్షురాలు పుల్ల రాధ, మైనార్టీ నాయకులు ఎండి. అప్సర్, నాయకులు పంజాల రామ్ శంకర్ గౌడ్, నర్సింగ్, కిరణ్ రెడ్డి, సునీత, కరీమ రియాజ్, మధుకర్, రిబ్కా, విల్సన్, రఘుపతి, తిరుమల, రాధ, కల్పన తదితరులు పాల్గొన్నారు.



# వయో వృద్ధుల సమస్యల పరిష్కారానికి కృషి

### అదనపు(రెవిన్యూ) కలెక్టర్ డి.వేణు



పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

వయోవృద్ధుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అదనపు(రెవిన్యూ)కలెక్టర్ డి.వేణు అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవంలో అదనపు కలెక్టర్ డి.వేణు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ, కుటుంబంలోని పిల్లలు మంచి మార్గంలో నడిచేలా గైడ్ చేయడంలో వయోవృద్ధులు కీలక పాత్ర పోషిస్తారని అన్నారు. వయో వృద్ధులు తెలియజేసిన సమస్యలలో జిల్లా యంత్రాంగం పరిధిలోని సమస్యలను సంపూర్ణంగా పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ తెలిపారు. వయో వృద్ధులు ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలని, నలుగురితో స్నేహ పూర్వకంగా ఉండాలని, వీలైనంత వరకు తమ పనులు తామే చేసుకోవాలని నవ్వుతూ ఉండాలని అదనపు కలెక్టర్ కోరారు. సీనియర్ సిటిజన్స్ సంరక్షణ చట్టంపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. అంతకుముందు జిల్లా సీనియర్ సిటిజన్స్ ఆర్గనైజేషన్ ద్వారా గత సంవత్సరం నుండి ఇప్పటి వరకు నిర్వహించిన కార్యక్రమాల వివరాలను, వృద్ధులకు చట్టాలపై సంఘం అధ్యక్షులు, కార్యదర్శులు వివరించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న వృద్ధులు చట్టాలలో చేయవలసిన మార్పులపై, సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై తమ అభిప్రాయాలను సభా దృష్టికి తీసుకొని వచ్చారు. అనంతరం వయో వృద్ధులను అదనపు కలెక్టర్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్, అదనపు డిఆర్‌డిఓ రవీందర్, వయోవృద్ధులు, వయో వృద్ధుల ఆశ్రమాలు నిర్వహించు నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

---

# అధికార మదంలో అర్ధరాత్రి 46 హిందూ ఆలయాలను కూల్చివేశారు

### బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



గోదావరిఖని జిఎం కాలనీ ఆటో స్టాండ్ వద్ద కూల్చిన చోటే పలువురి సహకారంతో బిజెపి జనగామ మండల అధ్యక్షుడు గుండబోయిన భూమయ్య, ఆటో యూనియన్ నాయకుల ఆధ్వర్యంలో మైసమ్మ ఆలయాన్ని తిరిగి నిర్మించారు. ఆలయ పున:ప్రతిష్టాపన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ అధికార మదంలో రామగుండం కార్పొరేషన్ పరిధిలో అర్ధరాత్రి 46 హిందూ ఆలయాలను కూల్చివేశారని, ప్రజల భక్తి భావాలను అవమానించిన ఈ చర్యను హిందూ సమాజం తీవ్రంగా ఖండిస్తోందని అన్నారు. దేవాలయాల కూల్చివేత హిందూ భావజాలంపై చేసిన దాడి అని, భక్తుల నమ్మకాన్ని ఎవరూ దెబ్బతీయలేరని తెలిపారు. కూల్చివేత జరిగిన అదే ప్రదేశంలో తిరిగి ఆలయ నిర్మాణానికి ముందుకు వచ్చిన భక్తులను, ఆటో యూనియన్ నాయకులను ఈ సందర్భంగా అభినందించారు. ప్రజలతో కలిసి, దేవాలయాల పునర్నిర్మాణం కోసం బిజెపి ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు. ఆలయాల కూల్చివేత సంఘటనపై తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భక్తుల హక్కులను కాపాడే దిశగా బిజెపి పోరాటాన్ని కొనసాగిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో చిందం భాస్కర్, రమేష్, నాయకులు మచ్చ విశ్వాస్, బండారి శ్యామ్, ఓంకారి భరత్, గంగరాజు, కొమురవెల్లి విశ్వనాథ్, కాలనీ వాసులు పుట్ట నాగరాజు, శ్రీను, కొండా రవి, సాంకే లింగయ్య, ఉదరి తిరుపతి, రాజశేఖర్ తదితరులున్నారు.

---

# ఆయిల్ ఫామ్ సాగుతో అధిక లాభాలు

### ఎమ్మెల్యే విజయరామారావు

కాల్వశ్రీరాంపూర్ ప్రభాతవార్త:





ఆయిల్ ఫామ్ పంటతో అధిక లాభాలు పొద్దవచ్చని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరామారావు అన్నారు మండల కేంద్రంలోని రైతు వేదికలో బుధవారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో 72వ అఖిల భారత సహకార వారోత్సవాల సందర్భంగా ఆయిల్ ఫామ్ సాగు పై రైతులకు అవగాహన సదస్సు కార్యక్రమాని నిర్వహించారు సింగిల్ విండో కార్యాలయం వద్ద తొలి మహిళ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి పురస్కరించుకొని ఆమె చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు అనంతరం రైతుల నిర్దేశించి మాట్లాడుతూరైతుల అభివృద్ధే సహకార సంఘాల అసలైన లక్ష్యమన్నారు. పండిట్ జవహర్ లాల్ నెహ్రూ సన్న, చిన్న కారుల రైతుల కోసం సహకార సంఘాలు ఏర్పాటు చేసి సబ్సిడీ ద్వారా విత్తనాలు, వ్యవసాయ పనిముట్లు అందించి రైతుల ఆర్థికంగా బలోపేతం చేయడానికి కృషి చేస్తున్నాయన్నారు. రైతులు ఆయిల్ ఫామ్ సాగు చేస్తే ఖర్చు తక్కువగా ఉండి ఆదాయం ఎక్కువగా వస్తుందని పేర్కొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు ఆయిల్ ఫామ్ మొక్కలను ఉచితంగా అందిస్తుందని 90 శాతం సబ్సిడీపై డిప్ ఇరిగేషన్ అందిస్తుందని పేర్కొన్నారు. చీడ పీడల బెడద ఉండదని తుఫాను లాంటి వాటిని సైతం తట్టుకుంటుందని, మొదటి మూడు సంవత్సరాలు అంతర్ పంటలు వేసుకోవచ్చు అని సూచించారు. రైతులు వరితో పాటు ఆరుతడి పంటలకు ప్రాధాన్యతను ఇవ్వాలని ఆరుతడి పంటల ద్వారా అధిక లాభాలు అర్జించవచ్చునని పేర్కొన్నారు. నిత్యం వరి వేయడం ద్వారా భూమిలో ఉన్న సారవంతం పూర్తిగా పోయి భూములు సౌడు భూములుగా మారుతున్నాయని అన్నారు. సేంద్రియ ఎరువుల ద్వారా భూములు సారవంతంగా మారే అవకాశాలు ఉన్నాయని అధిక యూరియా వాడడం ద్వారా దిగుబడులు సైతం తగ్గుతున్నాయని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం పత్తి రైతులు పండించిన పంటను రైతుల వద్ద నుంచి సిసిఎస్ ద్వారా 6,7 క్వింటాళ్ల పత్తి మాత్రమే తీసుకుంటామని నిబంధన పెట్టడం కేంద్ర ప్రభుత్వ నియంత్రణ పాలకు నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్, సహకార సంఘం జిల్లా అధికారి శ్రీమల, సింగిల్ విండో చైర్మన్లు, చదువు రామచంద్రం రెడ్డి,మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గజనవేన సదయ్య, మండల వ్యవసాయ అధికారి నాగార్జున, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ సబ్బని రాయమల్లు రైతులు మాజీ సర్పంచ్లు, ఎంపీటీసీలు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మహిళలు పలు గ్రామాల ప్రజలు ఉన్నారు.

---

## పెద్దపల్లి వార్త

# 29న జిల్లా కేంద్రంలో సదర్ ఉత్సవాలు

**యాదవుల సంప్రాదాయాలను**

**ప్రపంచానికి తెలిపేలా ఉత్సవాలు నిర్వహిస్తాం**

**సదర్ ఉత్సవ సమితి**

**పెద్దపల్లి జిల్లా చెర్మన్ మేకల విజయ్ కుమార్ యాదవ్**

పెద్దపల్లి, ప్రభాతవార్త:



ఈ నెల 29న పెద్దపల్లి జిల్లా కేంద్రంలో సదర్ ఉత్సవాలను చేపట్టనున్నట్లు సదర్ ఉత్సవ సమితి పెద్దపల్లి జిల్లా చైర్మన్ మేకల విజయ్ కుమార్ యాదవ్ తెలిపారు. యాదవుల సంప్రదాయాలను ప్రపంచానికి తెలిపేలా సదర్ ఉత్సవాలను చేపడుతామన్నారు. పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సదర్ ఉత్సవాలకు భారీ ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. జిల్లాలోని యాదవ సంఘాల నేతలు, కులబాందవులు, యువజన కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి సదర్ ఉత్సవాన్ని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. సదర్ ఉత్సవంతో యాదవుల శక్తి, సామర్థ్యాలను చాటి చూపాలని తెలిపారు. ఈ సమావేశంలో సభ్యులు రాజం మహంతక్రిష్ణ యాదవ్, పెంజర్ల రాకేష్, ఆవుల సంతోష్, కొమ్మ సతీష్, నర్ర సాయిక్రిష్ణ, పోలురాజు, మానుక శ్రీనివాస్, కత్తెర్ల కొమురయ్య, రాజం శివరామక్రిష్ణ, శిలారపు మహేష్, చిటవేన ప్రణయ్ తదితరులున్నారు.

# ఎల్ఐసి రామగుండం శాఖకు 38 ఏళ్లసేవ

**నమ్మకం - సంస్థకు ఆధారం**

గోదావరిఖని, ప్రభాతవార్త:



భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్ఐసి) రామగుండం శాఖ ఆవిర్భావ దినోత్సవం బుధవారం ఘనంగా జరిగింది. శాఖ స్థాపించి 38 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేసి ఉద్యోగులు, ఏజెంట్లు ఉత్సాహంగా పాల్గొన్నారు.కరీంనగర్ సీనియర్ డివిజనల్ మేనేజర్ శివనాగ ప్రసాద్ జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, "జీవిత బీమా సంస్థ దేశంలో అగ్రగామిగా నిలదొక్కుకుంది. కోట్లాది కుటుంబాలకు ఆర్థిక భద్రతనిచ్చే ప్రజల నమ్మక సంస్థగా ఎల్ఐసి ప్రాధాన్యం సాధించింది. ప్రతి ఉద్యోగి, ఏజెంట్ అనూహ్యమైన కృషి చేస్తున్నందునే సంస్థ ఈ స్థాయికి వచ్చింది" అని అన్నారు.కార్యక్రమంలో అధికారులు బట్టారి ఆంజనేయులు, కట్టా శ్రీనివాస్, శంకరయ్య, బత్తుల మహేష్, వర్దినేని అవినాష్‌రావు, శివకుమార్, వికాసాధికారులు ఎల్వీ రమణారెడ్డి, పి. రవీందర్ రెడ్డి, పి. శ్రీనివాస్, డి. లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఏజెంట్ల సంఘం నాయకులు జనగామ సదయ్య, కటకం సతీష్, అంబాల బాబు, చింతల శ్రీనివాస్, జె.వి. రమణారావు, గుడికందుల రవి, భాస్కర్ల కుమారస్వామి, ఎస్. రమేష్, చింతం శ్రీనివాస్, మిట్ట సత్యం, కందుల శ్రీనివాస్, ఐ. శ్రీనివాస్, వి. తిరుపతిరెడ్డి, ఆర్. రవి, పి. నగేష్, కే. శ్రీధర్, ఎండి నిజాముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఉద్యోగులు కేక్ కట్ చేసి పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

# రైతు సమస్యలతో రాజకీయం చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ

రాజకీయ లబ్ధి కోసం ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్న బిఆర్ఎస్ నాయకులు

రైతు సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

కురిక్యాల సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిర్మల్ రావ్



**గంగాధర,ప్రభాత వార్త:** తమ రాజకీయ లబ్ధి కోసం బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్, మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ అధికార కాంగ్రెస్ ప్రభుత్వంపై పనిగట్టుకొని అబద్ధపు ఆరోపణలు చేస్తున్నారని కురిక్యాల సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిరుమలరావు పేర్కొన్నారు. ప్రభుత్వం ఆధ్వర్యంలో నడుస్తున్న కొనుగోలు కేంద్రంలో రైతులు ఇబ్బంది పడకుండా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సహకారంతో ఇబ్బందులు లేకుండా చూస్తున్నామని తెలిపారు. కేంద్రాల్లో ఉన్న చిన్న చిన్న సమస్యలను బిఆర్ఎస్ నాయకులు భూతద్దంలో పెట్టి చూపించి రైతులను ఆందోళనకు గురి చేస్తున్నారని నాటి పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో రైతులు అరిగోసపడ్డ పట్టించుకున్న నాధుడే లేడని, క్వింటాలకు ఆరు కిలోల వరకు కట్ చేసి రైతులను ఇబ్బందులకు గురిచేసిన విషయాన్ని మర్చిపోలేదని గుర్తు చేశారు. కేంద్రాల్లో ఉన్న చిన్న చిన్న సమస్యలను ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నారని తెలిపారు. 20 ఏళ్లుగా పరిహారం కోసం ఎదురు చూస్తున్న నారాయణపూర్ నిర్వాసితుల ఎదురుచూపుకు తెరదించుతూ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం రూ.23.50 కోట్లు మంజూరు చేయించారని తెలిపారు. పదేళ్లపాటు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ నారాయణపూర్ నిర్వాసితులను పట్టించుకోలేదని గుర్తు చేశారు. నారాయణపూర్ రిజర్వాయర్ పై పూర్తి అవగాహన ఉన్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి పరిహారం మంజూరు చేశారని గుర్తు చేశారు. అబద్దాలతో కాలం గడుపుతున్న బిఆర్ స్ పార్టీ నాయకులు ఇప్పటికైనా కళ్ళు తెరిచి, అభివృద్ధికి సహకరించా లని సూచించారు. ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు పురుమల్ల మనోహర్, దుబ్బాసి బుచ్చన్న,తోట కరుణాకర్,గునుకొండ బాబు, రాజగోపాల్ రెడ్డి,పడితపల్లి కిషన్, కర్ర బాపురెడ్డి, సాగి అజయ్ రావు ,బూరుగు గంగన్న,రేండ్ల రాజిరెడ్డి,రోమాల రమేష్,వంగల శ్రీనివాస్,ముద్దం నగేష్, కనకట్ల తిరుపతి,దోమకొండ మహేష్,జితేందర్ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇందిరాగాంధీ పరిపాలన చరిత్ర పుటల్లో నిలుస్తుంది

కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాసరెడ్డి



**చొప్పదండి ప్రభాతవార్త,** స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ పరిపాలన సేవలు చరిత్రపుటల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటాయని కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి అన్నారు ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఇప్ప శ్రీనివాస్ రెడ్డి పట్టణశాఖ అధ్యక్షులు నిజానపురం చందు ఆధ్వర్యంల ఇందిరాగాంధీ 108వ జయంతి సందర్భంగా పాల్గొని మాట్లాడారు ఈ సందర్భంగా ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు అత్యవసర పరిస్థితులలో కూడా దేశాన్ని సమర్థవంతంగా పరిపాలించి ప్రజలకు వెన్నుదన్నుగా నిలిచిన ఘనత ఇంద్ర గాంధీకి దక్కుతుందన్నారు పేదరి కాలనీ నిర్మూలించాలని దృఢ సంకల్పంతో ఆమె చేసిన సంస్కరణలు చిరస్థాయిగా ఉంటాయన్నారు ఈ కార్యక్రమంలో డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగయ్య గౌడ్ అధికార ప్రతినిధి కొట్టే అశోక్ కిసాన్ మోర్చా అధ్యక్షులు పురం రాజేశం మాజీ అధ్యక్షులు తిరుపతి గౌడ్ మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షురాలు మునిగాల విజయ చందు గౌడ్ నాయకులు గుర్రం రమేష్ గౌడ్ గుర్రం రాజేందర్రెడ్డి కులమల్ల రాజశేఖర్ కేతిరెడ్డి మణిశంకర్ రెడ్డి మాజీ ఎంపీపీ వల్లాల కృష్ణ హరి సత్తు శ్రీనివాస్ వెంకట్ రాములు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## మంచికట్ల శ్రీనివాస్‌ను సన్మానించిన జిల్లా కలెక్టర్ పమేల సత్పతి

రామడుగు,ప్రభాత వార్త:



రామడుగు మండలం వెలిచల గ్రామం లో గత కొన్ని సంవత్సరాలు గ స్పందన అనాధ వృద్ధుల ఆశ్రమం న్ని నిర్వహిస్తు ఎందరో అనాధ లను చెరదిసి అబుగ్యులకు అండగా ఉంటున్న స్పందన అనాధ ఆశ్రమం నిర్వాహకులు మంచికట్ల శ్రీనివాస్ ను బుధవారం అంతర్జాతీయ వయో వృద్దుల దినోత్సవం సందర్భంగా కరీంనగర్ కలెక్టరెట్ ఆడిటోరియంలో మంచికట్ల శ్రీనివాస్ ను కలెక్టర్ పమేల సత్పతి శాలువా తో సన్మానం చేశారు ఈ కార్యక్రమం లో ఆర్ డి ఓ మహేశ్వర్,డబ్ల్యూ ఓ సరస్వతి పాల్గొన్నారు

## పలు పాఠశాలలను సందర్శించిన డీఈవో

**కథలాపూర్, ప్రభాత్తవార్త :** కథలాపూర్ మండలంలో ని పలు పాఠశాలల ను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండలంలోని సిరికొండ గ్రామంలో గలమండల పరిషత్ ప్రాథమిక ఉర్దూ మీడియం పాఠశాలలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు తరగతి లను పరిశీలించి తగు సలహాలు, సూచనలు అందజేశారు. పిల్లలకు నాణ్యమైన విద్య, మధ్యాహ్న భోజనం అందించాలని, ఇందులో ఎటువంటి అలసత్వం వహించిన తగు చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఎఫ్ ఆర్ ఎస్ ఉపాధ్యాయులు , విద్యార్థులు సకాలంలో వేయాలని తెలిపారు. ప్రాథమిక పాఠశాలలో జరుగుతున్నటువంటి సివిల్ వర్క్స్ ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కో ఆర్డినేటర్ రాజేష్, ప్రధానోపాధ్యాయురాలు వసంత, ఉపాధ్యాయులు సిఆర్పి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## శివమార్కండేయ కోటినవదుర్గ ఆలయంలో అంగరంగ వైభవంగా అభిషేకాలు



**కోరుట్ల,ప్రభాతవార్త :** కోరుట్ల పట్టణంలోని శివమార్కండేయ కోటినవదుర్గ ఆలయంలో పరమేశ్వరునికి ప్రీతిపాత్రమైన మాసశివరాత్రి సందర్భంగా స్పటిక లింగానికి భక్తులచే అభిషేకాలు అర్చకులు శ్రీధర్ శర్మ ఆధ్వర్యంలో బుధవారం ఆలయంలో అంగరంగవైభవంగా నిర్వహించారు. కార్తీకమాస సామూహిక సహస్త్ర దీపోత్సవం మహిళలు కుటుంబ సభ్యులతో కలిసి దీపాలను వెలిగించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ జిల్లా ధనుంజయ్, పద్మశాలి కులోన్నతి సంక్షేమ సంఘ అధ్యక్షులు గుంటుక ప్రసాద్, ప్రధాన కార్యదర్శి బండ్ల రవికుమార్, సహాయ కార్యదర్శి గోసికొండ కుమార స్వామి, ఆలయ కార్యవర్గ సభ్యులు అందె రాజేంద్ర ప్రసాద్, ఆడెపు నరేష్ కుమార్, కట్కం రవికుమార్, అందె సురేష్, రుద్ర సురేష్, యువత ఉపాధ్యక్షులు బండి సురేష్, సంఘ నాయకులు గడ్డం మధు, చెన్న విశ్వనాథం, ఎక్కలదేవి గంగాధర్, రుద్ర సుధాకర్ , మాసం శంకర్, గోనె ఉమాపతి, అరిసెల్ల నరేష్ , మచ్చ కవిత, భీమనాతి రమేష్, ఎక్కలదేవి ఆనంద్ , వేముల రవి,శ్రీనివాస్ రాజ్ (పులి స్వామి), జమున, శ్రీధర్, గంగాధర్,కైరంకొండ కిషన్, తుమ్మనపల్లి మహేష్ తదితరులు పాల్గొన్నారు.




## మల్యాల లో ఇందిరా గాంధీ జయంతి

మల్యాల,, ప్రభాత వార్త

భారత దేశ మొట్టమొదటి మహిళా ప్రధాని ఇందిరాగాంధీ జయంతి వేడుకలను బుదవారం మల్యాల మండల కేంద్రంలో నీ సోనియా గాంధీ గుడివద్ద కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆనంద రెడ్డి ఆధ్వర్యం లో నిర్వహించారు, ఈ సందర్భంగా ఇందిరా గాంధీ చిత్ర పటం కు పూలమాలలు వేసిన అనంతరం పండ్లు పంపిణీ చేశారు, కార్యక్రమంలో మండలం లోని పలువురు కాంగ్రెస్ నాయకులు, శ్రేణులు పాల్గొన్నారు,

## ఘనంగా మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ జయంతి వేడుకలు

రామడుగు ప్రభాతవార్త,



మండల కేంద్రంలో రామడుగు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాజా మాజీ ఎంపీపీజవ్వాజి హరీష్ ఆధ్వర్యంలో స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ 108వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి పండ్లను పంపిణీ చేశారుఈకార్యక్రమం లోమాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొమ్మరవేని తిరుపతి,మాజీ సర్పంచులు కోల రమేశ్, కాడే శంకర్ ,బాబు లక్ష్మణ్, మాణిక్యం, మారుతి, సత్యం, వేణుగోపాల్, సంజివి నర్సింగ్ బాబు,శీను ,లక్ష్మణ్ ,అజయ్ ,వేణు ,మనిష్ ,సాయి, జగన్, మండలం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ జవ్వాజి అజయ్, జిల్లా నాయకులు ,మండల నాయకులు ,వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు, సోషల్ మీడియా కోఆర్డినేటర్లు , యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు ,కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## రుక్మాపూర్ ప్రభుత్వ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం వేడుకలు

చొప్పదండి ప్రభాతవార్త,



మండలంలోని రుక్మాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాల ప్రధానో పాధ్యాయులు తుమ్మనపల్లి విద్యాసాగర్ రావు మాట్లాడుతూ, జవహర్లాల్ నెహ్రూ జన్మదిన సందర్భంగా బాలల దినోత్సవాన్ని జరుపు కుంటున్నామని తెలిపారు. పండిత జవహర్లాల్ నెహ్రూ గారికి చిన్నపిల్లలంటే ఇష్టమని అందుకే ఆయన పుట్టినరోజు బాలల దినోత్సవం గా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో కళాశాలలో జరుపుకుంటారని తెలిపారు. సందర్భంగా ఉపాధ్యాయులుగా మారి పాఠాలు బోధించిన విద్యార్థులను అభినందిస్తూ, బహుమతి ప్రధానం చేశారు. నేటి బాలురే రేపటి పౌరులని క్రమశిక్షణతో కూడిన విద్య బోధనను అభ్యసించాలని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు తుమ్మనపల్లి విద్యాసాగర్ రావు, ఉపాధ్యాయులు పసుపు నూరి శ్రీధర్, సముద్రాల అంజయ్య, గట్టు శ్రీ వాణి, సంగనభట్ల సురేందర్, మాధవరపు శారద, సుంకే ఉమాదేవి, బండ పెల్లి మల్లికార్జున్, జూనియర్ అసిస్టెంట్ ఉదయ్ కుమార్ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఈ కేవైసీ ఉంటేనే రేషన్



- ⦿ఆధార్ అప్డేట్ లేక ఇబ్బందులు
- ⦿కొత్త రేషన్ కార్డుదారులకు ఈ కేవైసీ సమస్య
- ⦿కేంద్రాల చుట్టూ తిరుగుతున్న లబ్దిదారులు

కొనరావుపేట ప్రభాతవార్త

నూతనంగా రేషన్ కార్డులు పొందిన లబ్ధికారుల్లో కొందరికి ఈ కేవైసీ లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. రేషన్ కార్డులో పేరు ఉన్న కుటుంబ సభ్యులందరూ సమీపంలోని రేషన్ దుకాణాలకు వెళ్లి ఈపాస్ యంత్రం ద్వారా బయోమెట్రిక్ వేలిముద్రలు అప్ డేట్ చేయించుకోవాలని సంబంధిత అధికారులు సూచిస్తున్నారు. ప్రతి ఒక్కరూ ఈ కేవైసీ నమోదు చేయించుకోవాలని సంవత్సరం నుంచి అదికారులు సూచిస్తూనే ఉన్నారు. ఈ ప్రక్రియ కోసంప్రభుత్వం ఎప్పటికప్పుడు గడుపు పెంచుకుంటూ పోతుంది. ఈ కేవైసీ చేయించుకోని యెడల రేషన్ సరుకులు బంద్ చేస్తామని ప్రకటించింది. ఆధార్ ఈ పాస్ యంత్రానికి అనుసంధానం చేయడం వల్ల బియ్యం పంపిణీ దుర్వినియోగం కాకుండా ఉండేందుకు ఈ ప్రక్రియ చేపట్టామని చెబుతున్నారు.

### అప్ డేట్ లేక ఇబ్బందులు

ఆధార్ కేంద్రాలకు వెళ్లి అప్డేట్ చేయించుకున్నప్పటికే ఈ కేవైసీ ప్రక్రియలో కొందరి వేలిముద్రలు రావడం లేదు. దీంతో ఆధార్ కేంద్రాలకు వెళ్లి ప్రశ్నిస్తే ఆధార్ అప్డేట్ కాకపోవడంతో ఈ కే వైసీకి కావడంలేదనిపేర్కొంటున్నారు. దీంతో బాధితులు అటు ఆధార్ కేంద్రాలకు చుట్టూ తిరగాల్సి వస్తుంది.

### ఆధార్ కేంద్రాలకు పరుగులు

కోనరావుపేట మండలంలో ఆధార్ కేంద్రం లేకపోవ డంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. శాశ్వత ఆధార్ కేంద్రం లేకపోవడంతో సిరిసిల్ల జిల్లా కేంద్రానికి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది..

### ఈ కేవైసీ తప్పనిసరి : తాసిల్దార్ వరలక్ష్మి

నూతనంగా రేషన్ కార్డు పొందిన వారు తప్పనిసరిగా ఈ కేవైసీ చేయించుకోవాలి సంవత్సరం పొడుగునా సూచిస్తున్న కొందరు ఇప్పటివరకుచేయించుకోలేదు. ఈ కేవైసీ చేయించుకునే వారి రేషన్ కార్డు నిలిపివేయడం జరుగుతుందని కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే.. ఇప్పటికి కోనరావుపేట మండలంలో మొత్తం 15467 రేషన్ కార్డులు ఉన్నాయి. ఇందులో కొత్తగా 1685 రేషన్ కార్డు వరకు వచ్చాయి. కొందరు అప్డేట్ చేసుకున్నారు. మిగతావారు అప్ డేట్ చేసుకుంటే ఇబ్బంది లేకుండా ఉంటుంది. వెంటనే అప్డేట్ చేసుకోవలి

---

# కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర

**కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు కల్గించవద్దు**

**మండలంలో కొనుగోలు కేంద్రాల పరిశీలన**

**అదనపు కలెక్టర్ నగేష్**



కోనరావుపేటరూరల్,ప్రభాతవార్త

రైతులు పండించిన పంటలను ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ సూచించారు. కోనరావుపేట మండలంలోని అజ్మీరా తండా, భూక్యా రెడ్డి తండా, గొల్లపల్లి, గోవిందరావుపేట తండా, జై సేవాలాల్ తండాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ బుధవారం పరిశీలించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం ఏ గ్రేడ్ ధాన్యానికి క్వింటాలుకు రూ. 2389, సాధారణ రకానికి రూ. 2369 గా నిర్ణయించిందని తెలిపారు. రైతులు తమ సమీపంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించి, మద్దతు ధర పొందాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అన్ని వసతులు కల్పించాలని నిర్వాహకులను ఆదేశించారు. సరైన తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేసి, కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలని సూచించారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు.ఆయన వెంట తహసీల్దార్ వరలక్షి ్మ ఉన్నారు.

---

# కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో

ముదిరాజ్ సంఘ సభ్యులు,మహిళలు,

యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరిక



రుద్రంగి ప్రభాతవార్త :

రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలంలో మానాల గ్రామం భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరికలు.కాంగ్రెస్ పార్టీలో చేరిన ముదిరాజ్ సంఘ సభ్యులు,మహిళలు, యువకులు.మూకుమ్మడిగా కుటుంబ సభ్యులతో కలసి కాంగ్రెస్ పార్టీలో చేరిన ముదిరాజ్ కులస్తులు.కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ యూనియన్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రాష్టంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నాం.రాష్టంలో అమలు చేస్తున్న పథకాలు చూసి కాంగ్రెస్ పార్టీలో వివిధ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు. కాంగ్రెస్ పార్టీలోచేరిన వారు నేటి నుంచి కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు.రాష్టంలో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అండగా ఉన్నారు.బడుగు బలహీన వర్గాలకు అండగా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది.రాష్టంలో శ్రీరామ్ సాగర్ జూరాల ఓఆర్ఆర్ ఎయిర్పోర్ట్ వంటి అనేక ప్రాజెక్టులు కాంగ్రెస్ పార్టీ నిర్మించింది.మానాల గ్రామంలో మక్కల కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశాం.మక్కల కొనుగోల్లో పోడు భూముల పై వెసులు బాటు కల్పించాం.రాష్టంలో అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాం.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు పక్షపాతి.సుమారు 60 వేల కోట్లు రైతులకు వివిధ రూపాలలో అందించడం జరిగింది.ముదిరాజాలకు రాష్ట ప్రభుత్వం అండగా ఉంటుంది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముదిరాజ్ బిడ్డ వాకిటి శ్రీహరికి మంత్రి పదవి ఇచ్చారు.ముదిరాజాలకు ఉచిత చేప పిల్లల పంపిణీ చేస్తున్నాం.రానున్న రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ యూనియన్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, ఏఎంసి చైర్మన్ చేలుకల తిరుపతి, కాంగ్రెస్ పార్టీ రుద్రంగి మండల అధ్యక్షుడు తుమ్ జలపతి, బైరి గంగ మల్లయ్య, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, గట్ల మీనయ్య, గండి నారాయణ, ఎర్రం గంగ నరసయ్య, తుము జలపతి, కొమ్ము రవీందర్, జూల దిలీప్,జక్కుల లక్షీ ్మనారాయణ, కొమ్ము రవీందర్, తిక్క భూమయ్య,ముదిరాజ్ సంఘ సభ్యులు, మహిళలు, పలువురు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

---

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ప్రభుత్వ విప్

చందుర్తి నవంబర్ 19 ప్రభాతవార్త

చందుర్తి మండలం బండపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఏనుగుల లచ్చిరెడ్డి మాతృమూర్తి రామవ్వ అనారోగ్యంతో మంగళవారం రాత్రి మృతి చెందగా బాధిత కుటుంబాన్ని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ బుధవారం పరామర్శించారు. ఏనుగుల లచ్చిరెడ్డి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడిగా, రుద్రంగి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా పనిచేస్తున్నారు, లచ్చిరెడ్డి కి మాతృవియోగం జరగగా ఎమ్మెల్యే ఓదార్చారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి మాజీ జెడ్పిటిసి నాగం కుమార్, రుద్రంగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చేలకల తిరుపతి, వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం నాయకులు బాణాల రవీందర్ రెడ్డి, ఇందూరి మధు, నర్సారెడ్డి, సంతోష్ రెడ్డి, పొద్దుపొడుపు లింగారెడ్డి, ముస్కు ముకుంద రెడ్డి, ఎనగంటి శంకర్,ముస్కు పద్మ మల్లారెడ్డి తదితరులు ఉన్నారు.



---

# వేములవాడ వార్త



## ఘనంగా మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి వేడుకలు

వేములవాడ టౌన్,ప్రభాతవార్త



స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి వేడుకలు వేములవాడ పట్టణంలోని మహంకాళి గుడి దగ్గర బుధవారం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ భారత నారీ శక్తిని చాటి చెప్పిన గొప్ప నాయకత్వం విప్లవాత్మక నిర్ణయాలతో దేశాన్ని నడిపిన ధీరత్వం మాజీ ప్రధాని ఇందిరా గాంధీ ది అని అన్నారు. సంక్షోభాలను సవాళ్లగా స్వీకరించి గెలిచిన సంకల్పం దేశ ప్రగతి పేదల అభ్యున్నతి చెరగని ధీర వనితగా పేరు తెచ్చుకున్నారని కొనియాడారు. బ్యాంకులను జాతీయకరణ చేసి ధనికులే బ్యాంకులో దాచుకోవడం కాకుండా ప్రతి ఒక్కరూ బ్యాంకులో డబ్బులు దాచుకునే విధంగా చేసిన గొప్ప వ్యక్తురాలు ఇందిరాగాంధీ అని అన్నారు. ప్రతి ఒక్క పేదల కళ్ళల్లో ఆనందం చూడాలనే ఉద్దేశంతో ప్రతి ఒక్కరికి ఇండ్లు ఇస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీదని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి, నాయకులు బింగి మహేష్, కూరగాయల కొమురయ్య, చిలుక రమేష్, పులి రాంబాబు, ఇప్పపుల అజయ్, ముప్పిడి శ్రీధర్, కోయల్ కార్ మస్తాన్, కట్కూరి శ్రీనివాస్, న్యాత నవీన్, బొందిల మహేష్, మైలారం రాము, తదితరులు ఉన్నారు.

## పెండింగ్ బిల్లులు,పీఆర్సీని వెంటనే అమలు చేయాలి

టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు

కోనరావుపేటరూరల్,ప్రభాత వార్త:

పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయడంతో పాటు, పీఆర్సీ ని అమలు చేయాలనీ టీఎస్ యూటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జంగిటి రాజు డిమాండ్ చేశారు. మండలంలోని అన్ని పాఠశాలలో సంఘ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జంగిటి రాజు మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయులకు పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం 2023 జూలై 1 నుండి అమలు చేయాల్సిన పిఆర్సి, ఇప్పటికీ రెండు సంవత్సరాలు గడిచినా నివేదిక వెలువరించకపోవడం అన్యాయమన్నారు. వెంటనే పిఆర్సి నివేదికను బహిర్గత పరిచి ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాలతో చర్చించాలన్నారు. అందరికీ ఆమోదయోగ్యమైన ఫిట్మెంట్తో వెంటనే అమలు చేయాలన్నారు. అదేవిధంగా పెండింగ్లో ఉన్న రిటైర్మెంట్ అయినా ఉద్యోగుల బెనిఫిట్స్ వెంటనే రిలీజ్ చేయాలని, జిపిఎఫ్ లోన్స్ పార్ట్ ఫైనాన్స్, టి జి జి ఎల్ ఐ ఫైనల్ పేమెంట్స్, సరెండర్ లీవ్స్ తదితర పెండింగ్ బిల్లుల అన్నింటిని రిలీజ్ చేయాలని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీ మేరకు ఈ ప్రయత్నం జరగాలని,అన్ని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రి ప్రైమరు తరగతులు ప్రారంభించాలని రాజు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టి ఎస్ యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు గుండమనేని మహేందర్ రావు,జిల్లా కార్యదర్శి వంగ మల్లేశం,మండల అధ్యక్షుడు గాలిపెల్లి సంతోష్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయిని ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మంథని వార్త

# వాస్తవాలను న్యాయస్థానం నిర్ణయిస్తుంది



మంథని ప్రభాతవార్త:

వాస్తవాలను నిర్ణయించే అధికారం న్యాయ వ్యవస్థలకు ఉందని వాస్తవాలను నిర్ణయించి దోషులను శిక్షిస్తుందని మంథని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. బుధవారం మంథని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరులలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఏగోలపు శంకర్ గౌడ్, సీనియర్ నాయకులు తగరం శంకర్ లాల్, మంథని మండలం మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కనవేన శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పై గట్టు వామన్ రావు తండ్రి కిషన్ రావు చేసిన వ్యాఖ్యలను వారు తీవ్రంగా ఖండించారు. న్యాయవాద దంపతుల హత్య కేసు విషయంలో సిబిఐ ని ఆహ్వానించింది తమ నాయకుడు పుట్ట మధుకర్ అని వారు గుర్తు చేశారు. న్యాయవాద దంపతుల హత్య కేసులో సిబిఐ క్షుణ్ణంగా విచారణ జరుగుతుందని వారు పేర్కొన్నారు. భారత న్యాయ స్మృతి ప్రకారం వందమంది దోషులు తప్పించుకున్న పర్లేదు కానీ ఒక్క నిర్దోషికి శిక్ష పడవద్దు అనే సిద్ధాంతాన్ని మేము బలంగా నమ్ముతామని వారు తెలిపారు. న్యాయస్థానాలు నిజ నిజాలు ఏంటో తెలుసుకొని దోషులను శిక్షి స్తుందని వారు గుర్తు చేశారు. న్యాయవాదుల హత్య కేసులో తనకు రూ. 100 కోట్లు ఇస్తానని ఏ న్యాయవాది అన్నారో, ఆ న్యాయవాది పేరు బహిరంగంగా ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మండల యూత్ అధ్యక్షుడు కొండ రవీందర్, మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు పెగడ శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ కాయితి సమ్మయ్య, నాయకులు జంజర్ల శేఖర్, పుప్పాల తిరుపతి, పిల్లి సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు భరోసానిచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే

**- మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్**

మంథని రూరల్ ప్రభాతవార్త:



రైతు సంక్షేమ పథకాలను అమలు చేస్తూ రైతులకు భరోసానిచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. మంథని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని మల్లారం, వెంకటాపూర్, నాగెపల్లి, భట్టుపల్లి వరి ధాన్యం కేంద్రాలను ఏఎంసి చైర్మన్ కుదుదుల వెంకన్న, ఆరెంద, స్వర్ణపల్లి, అడవిసోమన్ పల్లి, చిల్లపల్లి, మల్లేపల్లి, పోతారం, సిరిపురం కేంద్రాలను సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ నాయకులు, రైతులు, హమలిలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ రైతు పండించిన ప్రతీ గింజను కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేస్తామని, రైతుకు మద్దతు ధరతో పాటు క్వింటాల్ కు రూ.500 బోనస్ ప్రభుత్వం ద్వారా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమవుతుందని అన్నారు. ఆరుగాలం శ్రమించి పంట పండించిన రైతులు దళారుల బారినపడి మోసపోకుండా ఉండేందుకు, ధాన్యం అమ్ముకోవడానికి వెళ్లే దూర భారాన్ని తగ్గించేందుకు వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలోనే అప్పటి పౌర సరఫరాల శాఖ మంత్రి, ప్రస్తుత ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఊరూర వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయించడం జరిగిందని అన్నారు. ఏఎంసి చైర్మన్ కుదుదుల వెంకన్న మాట్లాడుతూ గత ప్రభుత్వం తాలు, తప్ప పేరిట వరి ధాన్యంలో కోత విధించేదని, కాంగ్రెస్ ప్రభుత్వం లో ఒక్క గింజ కూడా కటింగ్ లేకుండా రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేస్తున్నామని అన్నారు. రైతులకు రైతు భరోసా, రూ.2లక్షల రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500లకే గ్యాస్ సిలిండర్లు. ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు ప్రభుత్వం మంజూరు చేసిందని అన్నారు. ఈ కార్యక్రమాల్లో సంఘ డైరెక్టర్లు ఆకుల రాజబాపు, పెద్దిరాజు ప్రభాకర్, రావికంటి సతీష్ కుమార్, సిరిముర్తి ఓదెలు, లెక్కల కిషన్ రెడ్డి, కొత్త శ్రీనివాస్, దాసరి లక్షి ్మమొండయ్య, దేవల్ల విజయ్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రు రమాదేవి, మాజీ ఎంపిపి కొండ శంకర్, ఏఎంసి మాజీ చైర్మన్ ఆకుల కిరణ్, నాయకులు బూడిద శంకర్, ఊట్ల అనిల్, ఎరుకల ప్రవీణ్, అక్కపాక సంపత్, బిబ్బర కిషన్, తాళ్ల సత్యనారాయణ, గుమ్మడి రాజయ్య, రాజేంద్ర ప్రసాద్ తిరుపతి రెడ్డి, మానేం రాజేందర్, సత్యనారాయణ, జక్కు బాపు, చాట్లపల్లి శ్రీనివాస్, పందిళ్ళ నర్సయ్య, కాసిపేట వెంకటస్వామి, పొట్ల రవి, గూడ సత్యనారాయణ, గూడ మల్లారెడ్డి, కొండ మహేందర్, దబ్బేట శ్రీశైలం, మండపు మధు, కొటారి బాపు, కుంభం సమ్మిరెడ్డి, కనవేన కిష్టస్వామి, అప్పాల కుమార్, గట్టు శివ శంకర్, కుదుదుల మహాదేవ్, రవికుమార్, ఎరుకల రవి, శశికళ, ఎడ్ల ప్రమీల, కారెంగుల తిరుపతి, ఇసంపల్లి సత్యనారాయణ, తమ్మిశెట్టి సదయ్య, ఆత్కూరి రాజేశం, అనిల్, సాగర్, రాజేందర్, సంఘ కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్, నాయకులు, కార్యకర్తలు, రైతులు, హమాలీలు, మహిళలు, ఐకెపి అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పంట అవశేషాలు కాల్చితే తీవ్ర దుష్ప్రభావాలు

**పెద్దపల్లి మండల వ్యవసాయాధికారి కాంతాల అలివేణి**

పెద్దపల్లి, ప్రభాతవార్త:

పంట చేలలు కాల్చడం వలన నేలకు, పర్యావరణానికి తీవ్ర దుష్ప్రభావాలు ఉంటాయని పెద్దపల్లి మండల వ్యవసాయ అధికారి కాంతాల అలివేణి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పంట అవశేషాల దహనం వలన భూసారం తగ్గుతుందని, భూమిలో ఉండేటువంటి అన్ని రకాల సూక్ష్మక్రిములు, వానపాములు లాంటి రైతు నేస్తం అయిన జీవులు దహించబడతాయని తెలిపారు. దీని వలన పంటలకు మేలు చేసేటువంటి సూక్ష్మజీవులు చనిపోతాయని, భూమిలో ఉండే పోషకాలు నిరుపయోగంగా మారుతాయని, పర్యావరణం దెబ్బతింటుందని పేర్కొన్నారు. పంట అవశేషాలకు నిప్పు పెట్టినప్పుడు చాలా రకాలుగా ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని, విద్యుత్తు సరఫరా జరిగే వైర్లెన్లో కింద పంట



అవశేషాలను కాలబెట్టడం వల్ల ఎన్నో రకాల ప్రమాదాలు గతంలో జరిగాయని గుర్తు చేశారు. సారవంతమైన మృత్తిక ఏర్పడాలంటే ఎన్నో వేల సంవత్సరాల సమయం పడుతుందని, అలాంటి నేలను రైతు సోదరులు కేవలం పంటల అవశేషాలను కాల్చడం వల్ల వెంటనే మృత్తిక క్రమక్షయం జరుగుతుందన్నారు. ఉష్ణోగ్రతలు ఎక్కువ కావడం వలన వేసిన పంట ఎదుగుదల మీద ప్రభావం చూపెడుతుందని తెలిపారు. రైతులు పంట అవశేషాలను కాల్చకుండా పంటను కలియ దున్నడం వలన, వేస్ట్ డీకంపోజర్ లాంటివి వినియోగించి కలియ దున్నినప్పుడు తొందరగా పంట అవశేషాలు కుళ్ళిపోయి తర్వాత పంటకి కావలసినటువంటి పోషకాలు అన్ని అందుతాయని తెలిపారు. దీని వలన రసాయనిక ఎరువుల వినియోగం చాలా వరకు తగ్గించుకోవచ్చని, పర్యావరణ సమతు ల్యతను కాపాడుకోవచ్చని వివరించారు.

## రంగోలి, మెహందీ పోటీలు

పెద్దపల్లి, ప్రభాతవార్త:

58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకొని 6వ రోజు బుధవారం పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు అంతటి అన్నయ్య గౌడ్ ఆధ్వర్యంలో విద్యార్థినీ, విద్యార్థులకు, గ్రంథాలయ పాఠకులకు రంగోలి, మెహందీ పోటీలు జడ్పిహెచ్ఎస్ బాయ్స్ పాఠశాల ఆవరణలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎంఇఓ టి.సురేందర్ కుమార్ హాజరై పోటీలను ప్రారంభించారు. దాదాపు 150 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలకు న్యాయ నిర్ణేతలుగా టీచర్లు ఆర్.వాణి శ్రీ, పి.శ్రీలీల వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో టీచర్లు ఎండి. హుస్సేన్, ఎ.అం జయ్య, గ్రంథాలయ జూని యర్ అసిస్టెంట్ గఫార్, గ్రంథాలయ సిబ్బంది వై.మోళి, యూనుస్ ఖాద్రీ స్వరూప, భారతి, దీప తదితరులున్నారు.



## వడ్ల కొనుగోలు కేంద్రంలో కాంటాల వ్యత్యాసం

ఓదెల, ప్రభాతవార్త:



ఓదెల మండలం కనగర్తి లో ఐకెపి ద్వారా ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రంలో బుధవారం తూకం లోపాలు బయట పడ్డాయి ఐకెపి కాంటా-సొసైటీ కాంటా మధ్య 1 కిలో వరకు తేడా కనిపిం చడంతో రైతు తుడి కిరణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కిరణ్ చేసిన తనిఖీలో ధాన్యం బస్తాలు, బాటు బరువుల్లో భారీ వ్యత్యాసం తేలడంతో రైతులు ఆందోళనకు దిగారు ప్రస్తుతం కొనుగోలు కేంద్రంలో తీవ్ర చర్చలు వాగ్వాదాలు కొనసాగుతున్నాయి వరి ధాన్యం అమ్మే విషయంలో మోసాలకు గురి కాకుండా జాగ్రత్తగా ఉండాలని రైతులకు కిరణ్ విజ్ఞప్తి చేస్తున్నారు.

## ప్రమాదాల నివారణే ప్రజల శ్రేయస్సు లక్ష్యం

**రామగుండం అండర్‌బ్రిడ్జిలో లైటింగ్ ఏర్పాటు**

గోదావరిఖని, ప్రభాతవార్త:



రామగుండం రైల్వే స్టేషన్‌కు వెళ్లే మార్గంలోని అండర్‌బ్రిడ్జ్‌లో లైటింగ్ లేక ప్రజలు ఎడా పెడా ప్రమాదాలను ఎదుర్కొం టున్న నేపథ్యంలో సమస్య పరిష్కారమైంది. గత కొన్ని సంవత్సరాలుగా ఆ ప్రాంతంలో కాంతి సదుపాయం లేక పోవడంతో వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు ఎప్పటినుంచో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ అంశాన్ని డివిజనల్ రైల్వే మెంబర్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు అనుమాస శ్రీనివాస్ జీన్స్ మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే స్పందించిన కమిషనర్ రైల్వే అధికారులతో సంప్రదించి అవసరమైన అనుమతులు పొందారు. ఆ తరువాత బుధవారం అండర్‌బ్రిడ్జ్‌లో లైటింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయించారు. తన సూచనకు తక్షణ స్పందన ఇచ్చి ప్రజలకు ఊరట కల్పించినందుకు మున్సిపల్ అధికారులు, రైల్వే అధికారులకు ధన్యవాదాలు తెలిపారు అనుమాస శ్రీనివాస్. "ప్రజల భద్రతే మా ప్రధాన కర్తవ్యం. ఇలాంటి సమస్యలు గుర్తించి తక్షణమే పరిష్కరించడం మున్సిపల్ యంత్రాంగం బాధ్యత" అని అన్నారు. స్థానిక ప్రజలు లైటింగ్ ఏర్పాటుతో సాయంత్రం, రాత్రి వేళల్లో రాకపోకలు సులభమైనందుకు సంతోషం వ్యక్తం చేశారు.

## పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చెర్ పర్సన్‌కు జర్నలిస్టుల పరామర్శ

పెద్దపల్లి ప్రభాతవార్త:

పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఈర్ల స్వరూప సురేందర్ దంపతుల కుమారుడు విశ్వతేజ ఇటీవల మరణించాడు. బుధవారం ఈర్ల స్వరూప సురేందర్ కుటుంబ సభ్యులను పెద్దపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో పలువురు జర్నలిస్టులు పరామర్శించారు. ముందుగా ఈర్ల విశ్వతేజ చిత్రపటానికి పూలు వేసి, శ్రద్ధాంజలి ఘటించారు. ఈర్ల స్వరూప సురేందర్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్త పరిచారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, సాక్షి స్టాఫ్ రిపోర్టర్ గుడ్ల శ్రీనివాస్, కోశాధికారి, వార్త స్టాఫ్ రిపోర్టర్ ఆరెల్లి మల్లేష్, నమస్తే తెలంగాణ స్టాఫ్ రిపోర్టర్ అంకరి ప్రకాష్, సాక్షి టీవీ రిపోర్టర్ వైలెసెట్టి రాజు, సిటీ న్యూస్ రిపోర్టర్ దుర్గం లక్ష్మణ్, సిటీ న్యూస్ బిఆర్ఎస్ న్యూస్ రిపోర్టర్ తిర్రి సుధాకర్ గౌడ్, 6 టీవీ రిపోర్టర్ మారుపాక అంజి, మహా న్యూస్ రిపోర్టర్ సంకె రాజు, మెగా 9 రిపోర్టర్ ఆవునూరు సంపత్, ఐ న్యూస్ రిపోర్టర్ వంశీ తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరాగాంధీ సేవలు చిరస్మరణీయం

### మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

ధర్మపురి, ప్రభాతవార్త.

భారతదేశ దివంగత మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ధర్మపురి నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంత్రి లక్ష్మణ్ కుమార్ ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ జయంతి వేడుకల్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ఇందిరాగాంధీ హయాంలో భారతదేశం శక్తివంతమైన దేశంగా నిలిచిందని, పేద ప్రజలకు ఆమె చేసిన



సేవలు చిరస్మరణీయమని అన్నారు. గ్రామీణ అభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి, దేశ చరిత్రలో ఒక ప్రత్యేక గుర్తింపు పొందారని కొనియాడారు. ప్రస్తుత యువకులు ఇందిరాగాంధీని ఆదర్శంగా తీసుకొని తమ వృత్తుల్లో ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన పిఆర్సిని వెంటనే అమలు చేయాలి

ధర్మపురి, ప్రభాతవార్త



ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు చెల్లించాల్సిన ఐదు డి ఏ లను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని అలాగే నూతన పిఆర్సి ని అమలు చేయాలని టి ఆర్ టి ఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గజభీంకర్ గోవర్ధన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ధర్మపురి పట్టణంలో తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ మండల శాఖ కార్యవర్గం బుధవారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ ఈ సమావేశంలో గోవర్ధన్ మాట్లాడుతూ ప్రభుత్వం గతంలో ప్రకటించిన డిఏలు అన్ని పెండింగ్ లో ఉన్నాయని, వాటిని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే 317 జీవో సంబంధించి ఉపాధ్యాయ ఉద్యోగుల సమస్యల్ని పరిష్కరించాలని, ఏ హెచ్ ఎస్ పథకాన్ని అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఆర్టిఎఫ్ నాయకులు విజయానందరావు,దాసరి భీమయ్య, బండారి సతీష్, మెరుగు రమేష్,వెంకటరమణ, నితిన్, శ్రీకాంత్, మహేష్, రాజన్న,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు మాజీ మంత్రి పరామర్శ

పెగడపల్లి, ప్రభాతవార్త:



బాధిత కుటుంబ సభ్యులను మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్ బుధవారం పరామర్శించి వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మండల కేంద్రానికి చెందిన గంధ్ర దేవేందర్ రావు, నంచర్ల గ్రామానికి చెందిన మాజీ డైరెక్టర్ వేల్పుల రామక్క, రాములపల్లి గ్రామానికి చెందిన అమీర్ శెట్టి అంజయ్య ఇటీవల అనారోగ్య కారణాలతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను మాజీమంత్రి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోలి సురేందర్ రెడ్డి, లోకమల్లారెడ్డి, ఉప్పు గండ్ల నరేందర్ రెడ్డి, మాదారపు కరుణాకర్ రావు, ఉప్పులంచ లక్ష్మణ్, మడిగల తిరుపతి, బొమ్మన స్వామి, కాసెట్టి వీరేశం, పలుమార్ విజయ్, కుంటాల శ్రీనివాస్, నాగుల రాజశేఖర్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## కొనుగోళ్ల ను వేగవంతం చేయాలి

### అదనపు కలెక్టర్ నగేష్

చందుర్తి నవంబర్ 19 ప్రభాతవార్త

కొనుగోలు కేంద్రాల్లో దాన్యం కొనుగోళ్ల ను వేగవంతం చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా అడిషనల్ కలెక్టర్ గడ్డం నగేష్ నిర్వాహకులకు సూచించారు. చందుర్తి మండలం లోని మర్రిగడ్డ, కట్ట లింగంపేట, లింగంపేట గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం ఆయన పరిశీలించారు ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలకు లారీల కొరత ఉన్నట్లు తెలిపారు. లింగంపేట నుండి కొత్తపేట కు లారీలు వెళ్లేందుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ లారీల కొరత లేకుండా చూస్తామని, ధాన్యం కొనుగోళ్ల కు సంబంధించిన రైతుల వివరాలను వెంటవెంటనే డాటా ఎంట్రీ చేయాలన్నారు. ఆయన వెంట రెవెన్యూ సిబ్బంది, ఐకెపి సిబ్బంది ఉన్నారు.

## సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

### ఎస్సై కిరణ్ కుమార్

పెగడపల్లి, ప్రభాతవార్త:



ఆన్లైన్ మోసాలపై విద్యార్థుల అప్రమత్తగా ఉండాలని పెగడపల్లి కిరణ్ కుమార్ విద్యార్థులకు సూచించారు. మండల కేంద్రంలోని వైష్ణవి పాఠశాలలో సైబర్ నేరాలపై బుధవారం విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మొబైల్ ఫోన్లో వచ్చే అనుమానస్పద మెసేజ్, వాట్సాప్ లింక్ లను ఓపెన్ చేయవద్దని, వ్యక్తిగత సమాచారాన్ని అనుమానస్పద వ్యక్తులతో పంచుకోవద్దని, బ్యాంక్ అధికారులు ఎవరు కూడా వ్యక్తిగత సమాచారాన్ని ఫోన్లో సేకరించారని, డిజిటల్ అరెస్ట్ మోసాల వలలో పడకూడద ని, ్ధక అప్రమత్తగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. కుటుంబ సభ్యులకు సైబర్ నేరాలపై విద్యార్థులు అవగాహన కల్పించారని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, పాఠశాల కరస్పాండెంట్ రాజశేఖర్, డైరెక్టర్ వేణుగోపాల్, ఉపాధ్యాయులు, ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం, మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం

పెగడపల్లి, ప్రభాతవార్త:



మహిళలకు ఉచిత చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ , మంత్రి సీతక్క ,టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ చిత్రపటాలకు నాయకులు బుధవారం పాలాభిషేకం చేసి సంతోషం వ్యక్తం చేశారు. మార్కెట్ కమిటీ చైర్మన్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర రాములు గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ఆడబిడ్డలకు ఉచిత చీరల పంపిణీ కార్యక్రమం ప్రారంభించడం సంతోషకరమని ,తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళల అభివృద్ధి కోసం మహిళా సంఘాలకు, ఉచిత బస్సు సర్వీసు, పెట్రోల్ బంకులు, ఇందిరా క్రాంతి పేరుతో హోటల్ నిర్వహణ కోసం కృషి చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు ఓరగల శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు చాట్ల విజయభాస్కర్, చెట్ల కిషన్, లింగంపల్లి మహేష్, అడుప తిరుపతి ,మండల నాయకులు సంధి మల్లారెడ్డి ,తడగొండ రాజు , కడారి తిరుపతి ,ఐలేని వంశీధర్ రావు, ముదుగంటి పవన్ రెడ్డి , శ్యాం సుందర్ రెడ్డి, కృష్ణ హరి, మూల రాంరెడ్డి, తోట మల్లేశం, కల్లేపల్లి రాజు, లింగాల తిరుపతి, కుంటాల బాబు, ముంజ మహిపాల్ గౌడ్, బొడ్డు రమేష్, బుర్ర సంపత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురి వార్త

## ఘనంగా మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

పెగడపల్లి, ప్రభాతవార్త:



పెగడపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి వేడుకను ఘనంగా బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పేద నిర్మూలన, భూ పంపిణీ, జల ప్రాజెక్టులు ,సంస్కరణ తీసుకు వచ్చిన ఉక్కుమనిషి ఇందిరాగాంధీ అని కొనియాడారు ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి చాట్ల విజయభాస్కర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు చెట్ల కిషన్ ,లింగంపల్లి మహేష్ ,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కడారి తిరుపతి, వంశీధర్ రావు, చాట్ల ప్రశాంత్, కొండం మధుసూదన్ రెడ్డి ,వడ్లూరు ప్రవీణ్ కుమార్, ముంజ మహిపాల్ గౌడ్, మాడిశెట్టి లక్ష్మీ మ్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు

వెల్గటూర్ ప్రభాతవార్త



వెల్గటూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాటిపర్తి శైలేందర్ రెడ్డి ఆధ్వర్యంలో భారత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ 108వ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వెల్గటూర్ ఉమ్మడి మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## గొర్రెలు,మేకలు పంట పొలాలలో ధాన్యం కల్లాల వద్ద వడ్లు తినకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



పశు వైద్య పశుసంవర్ధక శాఖ ఉన్నత అధికారుల ఆధ్వర్యంలో జగిత్యాల మండలం రూరల్ పొలాస పశు వైద్య సబ్ సెంటర్ క్రింద గ్రామాలైన పొలాస హైదర్ పల్లి పోరండ్ల బాల పెల్లి హనుమాజపేట కండ్లపల్లి చర్లపల్లి వివిధ గ్రామాలలో రైతులు వరి పంట పొలాలు కోస్తున్నందున వడ్లు వరి పంట పొలాల భూముల లో వరి ధాన్యం కల్లాల వద్ద వడ్ల గుళికలు పడి ఉండటంతో గొర్రెలు మేకలు మేస్తూ జీర్ణం కాక కడుపు ఉబ్బి చనిపోయే ప్రమాదం ఉందని అధికారులు గొల్ల కురుమ యాదవ పెంపకం దారులు కు సూచిస్తున్నారు గొర్రెలను మేకలను వడ్లు తినకుండా వరి పంట కోసిన పొలాల్లో మేపకుండా చూడాల్సిన బాధ్యత పెంపకం దారులపై ఉందని పొలాస వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ కందుకూరి పూర్ణచందర్ గొర్రెల మేకల పెంపకం దారులకు విజ్ఞప్తి చేశారు.

# టార్పాలిన్‌కు టా.. టా..!



❖ సబ్సీడికి మంగళం

❖ ఏడు సంవత్సరాలుగా అందని కవర్లు

కోనరావుపేట, ప్రభాతవార్త :

రైతులు ఏ పంట పండించిన తడువకుండా ఉండటానికి టర్పాలిన్ కవర్లు అవసరం. అందుకు రైతులు వ్యవసాయ శాఖ ద్వారా 50 శాతం సబ్సిడీ పై అందించేవారు. కానీ ఇప్పుడు టార్పాన్ లు ప్రభుత్వం అందించకపోవడంతో రైతులు ప్రయివేట్ దుకాణాల్లో వాయిదా పద్దతిలో కొంటున్నారు. దీంతో రైతులకు రూ.3000 నుంచి రూ. 4 వేల వరకు భారం పడుతుంది. వర్షం నుంచి వంటను కాపాడుకోవడానికి అన్నదాతలు నానా తిప్పలు పడుతున్నారు.

❖ జిల్లాలో రైతులు

రాజన్న సిరిసిల్ల జిల్లాలో పదమూడు మండలాల పరిధిలో రూ. లక్ష 40 వేల మంది రైతులు ఉన్నారు. లక్ష 67 వేల 300 ఎకరాల్లో వరి పంట సాగు చేశారు. వర్షాలు కురిసినప్పుడు పంటనుకాపాడుకోవడానికి చార్పాలిన్ కవర్లు. అవసరమవుతాయి. జిల్లాలోని రైతులు భారీగా టార్పాలిస్ కవర్లు కొనుగోలు చేస్తున్నారు.ఉదాహరణకు జిల్లాలోని ఒక అనంత పల్లి గ్రామంలో 60 వరకు శవర్లను రైతులు వాయినా పద్దతిలోతీసుకులటున్నారు. జిల్లా వ్యాప్తంగా దాదాపుగా 11 వేల 250 వరకు రైతులు టార్పాలిన్ కొనుగోలు చేశారని చెప్పవచ్చు.

❖ రైతులపై పెను భారం

రైతుకు పంట కోసిన తర్వాత అరబెట్టడానికి ఇరవై రోజులు పడుతుంది. కానీ వర్షాల కారణంగా నెల రోజులు గడిసిన ధాన్యం మ్యాదర్ రాకపోవడంతో కంలోనే ధాన్యం నెలల తరుబడి ఉంటుంది. అందుకు పంటను వర్షం నుంచి శాపాడుకోవడానికి టార్పాలిన్ అవసరం దీంతో డబ్బులు చెల్లించి అద్దెకు తెచ్చుకువడంతో ఇదనవు అన్నదాత పై పడుతుంది. దీంతో టార్పాలిను ప్రభుత్వం మంగళం పాడింది. గత ప్రభుత్వంలో సబ్సీడీ ఎత్తివేస్తే ఈ ప్రభుత్వం కూడాపట్టించుకోకపోవడం లేదని పలువురు రైతులు వాపోతున్నారు.

❖ ప్రయివేట్ దుకాణాల్లో కొంటున్నా

యాస రాజాం రైతు, కోనరావుపేట

సర్కార్ కవర్లు ఇయ్యక పోవడంతో ప్రయివేట్ దుకాణాల్లో రూ. 7వేలు పెట్టి రెండు టార్పాలిన్ తెచ్చుకున్న సబ్సిడీ ఇస్తే మాకు కొంత వరకు లాభం ఉండు కానీ సర్కార్ కవర్లు ఇచ్చుడు బందు చేసింది.

❖ ప్రభుత్వం నుండి వస్తే అందజేస్తాం

ఏవో సందీప్ కొనరావుపేట

గత ప్రభుత్వం 2018 వరకు టార్పాలిన్ కవర్లు ఇచ్చింది. కానీ ప్రస్తుతం టార్పాలిన్ ప్రభుత్వం అందించగా పోవడంతో రైతులకు సబ్సిడీ లేక కొంత వరకు నష్టమే. టార్పాలిన్ కోసం ప్రభుత్వానికి నివేదిక అందజేసాం.

# ఆయిల్ ఫామ్ సాగుతో రైతులకు లాభాలు

## చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే. విజయ రమణారావు

ఒదెల,ప్రభాతవార్త:



ఓదెల మండలం పోత్కపల్లి ప్రాధమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో 72వ అఖిల భారత సహకార వారోత్సవాల సందర్భంగా ఆయిల్ ఫామ్ సాగు పై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే విజయ రమణారావు ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు అవగాహన కల్పించారు ముందుగా సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి పుష్ప గుచ్ఛంతో ఎమ్మెల్యే కు స్వాగతం పలికి సన్మానించినారుఅలాగే మండలంలోని పలు గ్రామాలకు సంబంధించిన 35 మంది కల్యాణ లక్ష్మి, షాదిముబారక్ లబ్ధిదారులకు ..35,04,060/ లక్షల రూపాయల విలువ గల చెక్కులను స్థానిక నాయకులతో అధికారులతో కలిసి అందజేసిన ఎమ్మెల్యే విజయ రమణారావు ఈ సందర్భంగా మాట్లాడుతూరైతుల అభివృద్ధే సహకార సంఘాల అసలైన లక్ష ్యమన్నారు. పండిట్ జవహర్ లాల్ నెహ్రూ సన్న, చిన్న కారుల రైతుల కోసం సహకార సంఘాలు ఏర్పాటు చేసి సబ్సిడీ ద్వారా విత్తనాలు, వ్యవసాయ పనిముట్లు అందించి రైతుల ఆర్థికంగా బలోపేతం చేయడానికి కృషి చేస్తున్నాయన్నారు వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఐకెపిల ద్వారా వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారని తర్వాత సహకార సంఘాల ద్వారా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడంతో రైతులకు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చూసిందే కాంగ్రెస్ ప్రభుత్వం అలాగే రైతులు ఆయిల్ ఫామ్ సాగు చేస్తే ఖర్చు తక్కువగా ఉండి ఆదాయం ఎక్కువగా వస్తుందని అన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు ఆయిల్ ఫామ్ మొక్కలను ఉచితంగా అందిస్తుందని 90 శాతం సబ్సిడీపై డిప్ ఇరిగేషన్ అందిస్తుందని చీడ పీడల బెడద ఉండదని తుఫాను లాంటి వాటిని సైతం తట్టుకుంటుందని, మొదటి మూడు సంవత్సరాలు అంతర్ పంటలు వేసుకోవచ్చు అని సూచించారు. రైతులు వరితో పాటు ఆరుతడి పంటలు వేసుకోవడం వలన అధిక లాభాలు అర్జించవచ్చునని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్, సహకార సంఘం జిల్లా అధికారి శ్రీమల, తహసిల్దార్ ధీరజ్ కుమార్ ఆయిల్ ఫామ్ కంపెనీ సీఈవో కేశు కళ్యాణి కర్,సింగిల్ విండో చైర్మన్లు ఆళ్ల సుమన్ రెడ్డి, ఓదెల ఆలయ చైర్మన్ చీకట్ల మొండయ్య ఏఎంసి మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ మాజీ వైస్ ఎంపీపీలు అంబాల కొమురయ్య పిట్టల రవికుమార్ మాజీ సర్పంచులు ఆకుల మహేందర్ డాక్టర్ డి రాజన్న అంకం రమేష్ పడాల రాజు పుప్పాల శంకర్ మాజీ ఎంపిటిసిలు బోడకుంట లక్షి ్మ చిన్న స్వామి రవీందర్ రెడ్డి తిప్పారపు శారదా సంపత్ చొప్పరి సారమ్మ రాజయ్య సింగిల్ విండో వైస్ చైర్మన్ తాళ్లపల్లి సదయ్య మండల వ్యవసాయ అధికారి బి భాస్కర్ సిఓ అంజిరెడ్డి రైతులు, సింగిల్ విండో, మార్కెట్, ఓదెల ఆలయ కమిటీ డైరెక్టర్లు, మాజీ సర్పంచ్లు, ఎంపీటీసీ లు మహిళలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# రైతులపై మిల్లర్ల చెడుగుడు సహించడం

## వెంటనే కొనుగోళ్లు వేగవంతం చేయాలి

### ఎమ్మెల్యే సత్యం

కొడిమ్యాల, ప్రభాతవార్త:

చొప్పదండి నియోజకవర్గంలోని కొడిమ్యాల మండలం నాచుపల్లి కొండగట్టు జేఎన్టీయూలో రైస్ మిల్లర్లతో కీలక సమీక్ష సమావేశం నిర్వహించిన చొప్పదండి ఎమ్మెల్యే డా. మేడిపల్లి సత్యం స్పష్టమైన హెచ్చరిక జారీ చేశారు. కొడిమ్యాల, మల్యాల మండలాల్లో ధాన్యం కొనుగోళ్లలో రైతులను తప్ప, తాలు పేరుతో వేధించడం, అనవసర జాప్యాలు సృష్టించడం ఏ పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని మిల్లర్లకు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలను ఇచ్చినప్పటికీ కొన్నిచోట్ల కొనుగోళ్లు మందగించడంపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. తేమ శాతం, నాణ్యత పేరుతో ఇబ్బందులు పెట్టకుండా, కేంద్రాలకు వచ్చిన రైతుల ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతుల శ్రమను గౌరవించి, వారికి న్యాయం చేయడం మిల్లర్ల బాధ్యత అని గుర్తుచేస్తూ ఆలస్యం కొనసాగితే కఠిన చర్యలు తప్పవని ఎమ్మెల్యే సత్యం స్పష్టం చేశారు.



# అపెరల్ పార్క్‌లో పరిశ్రమలు సందర్శించిన ఇంచార్జి కలెక్టర్

సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త :



సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని అపెరల్ పార్క్ లో ఏర్పాటు చేసిన గ్రీన్ నీడిల్, టెక్స్ పోర్ట్ పరిశ్రమలను ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా పరిశ్రమల్లో వస్త్ర తయారీ దశలను మొత్తం పరిశీలించారు. ఎక్కడికి ఎగుమతి చేస్తారో వివరాలు తెలుసుకున్నారు.వాటిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అక్కడ పనిచేస్తున్న కార్మికులతో మాట్లాడారు. ఎంత మంది పనిచేస్తున్నారు, ఎక్కడి నుంచి వస్తున్నారు, ఎన్ని గంటలు పని చేస్తారు, ఎంత వేతనం అందుతుంది, ఇక్కడి దాకా ఎలా వస్తారు తదితర అంశాలపై వారిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం అపెరల్ పార్క్ లో ఉన్న వీవింగ్ షెడ్లను పరిశీలించారు. ఎంత విస్తీర్ణంలో కట్టారో చేనేత జౌళి శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో చేనేత జౌళి శాఖ ఏడీ రాఘవరావు, తహసిల్దార్ మహేష్ కుమార్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడింది

## రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

వెల్గటూర్ ప్రభాతవార్త ,



మండలంలోని స్తంభం పెల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 100 సబ్సిడీపై ఉచిత చేప పిల్లలను రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష ్మణ్ కుమార్, అధికారులతో కలిసి బుధవారం చేప పిల్లలను గ్రామ చెరువులో నేరుగా విడుదల చేశారు , ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్స్యకారుల సంక్షేమం కోసం గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో చేపల పెంపకం కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు, రాష్ట్ర ప్రభుత్వం 100 సబ్సిడీతో చేప పిల్లల పంపిణీ కార్యక్రమం చేపడుతుందని తెలిపారు, చెరువుల పునరుద్ధరణ, నీటి నిల్వ సామర్థ్యాల పెంపు , మార్కెట్ సదుపాయాల విస్తరణ దిశగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు, మత్స్యకార కుటుంబాల ఆదాయాన్ని పెంచేందుకు ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రతి గ్రామానికి విస్తరించేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు , స్తంభంపల్లి గ్రామం మత్స్య ఉత్పత్తిలో మరింత అభివృద్ధి చెందాలని ప్రభుత్వం అన్ని విధాల సహకరిస్తుందని అన్నారు , గ్రామంలోని వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించుకుని మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం వెల్గటూర్ మండలానికి చెందిన 29 మంది లబ్ధిదారులను ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన ప్రొసీడింగ్స్ అధికారులతో కలిసి అందజేశారు, ఈ కార్యక్రమంలో వెల్గటూర్ , ఎండపల్లి ,మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు,

# కలెక్టర్‌కు మాజీ మంత్రి జీవన్ రెడ్డి వినతి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



గతంలో ఇందిరమ్మ ఇల్లు పొందిన లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు అందజేయాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ కు మాజీ మంత్రి జీవన్ రెడ్డి బుధవారం వినతిపత్రం అందజేశారు. 2025 చివరి తేదిగా ప్రకటించి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో చేరలేక పోయిన వారిని అనర్హులుగా భావించి, వారి స్థానాన, కేటాయింపునకు, మిగిలిపోయిన ఇతర ఇళ్లను, జగిత్యాల పట్టణంలోని నిరుపేదలను గుర్తించి, వారికి కేటాయింపు చేయుటకు తగు చర్యలు చేపట్టాలని మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి కోరారు.

## గ్రామ దేవతలకు మొక్కలు చెల్లించుకొన్న పాడి సుధాకర్ రెడ్డి వారసులు

**వీణవంక, ప్రభాత వార్త:**

వీణవంక మండల కేంద్రంలో అదే మండల కేంద్రానికి చెందిన మాజీ సర్పంచ్, స్వర్గీయ పాడి సుధాకర్ రెడ్డి వారసులు బుధవారం గ్రామంలోని



శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం, శివాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అంతేకాకుండా గ్రామంలోని బొడ్రాయి, పోచమ్మ, మైసమ్మ లకు నైవేద్యాన్ని సమర్పించి మొక్కలు చెల్లించుకొన్నారు. అనంతరం వీణవంక ప్రధాన రహదారి ప్రక్కన గల స్వర్గీయ పాడి సుధాకర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ

**వీణవంక, ప్రభాత వార్త:**

వీణవంక మండలంలోని 8 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, కస్తూర్బా,



మోడల్ స్కూల్, వీణవంక ప్రభుత్వ పాఠశాలలోని 266 మంది పదవ తరగతి విద్యార్థులకు హుజురాబాద్ కు చెందిన రిటైర్డ్ ప్రభుత్వ ఉపాధ్యాయుడు గంగిశెట్టి జగదీశ్వర్ తన తల్లి గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్టు పేర బుధవారం ప్యాడ్లు ప్రధాన ఉపాధ్యుల చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## లైబ్రరీల ద్వారా పొందే జ్ఞానం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాదు

ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా జాతీయ లైబ్రరీ వారోత్సవం

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**



లైబ్రరీల ద్వారా పొందే జ్ఞానం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాదని, వ్యక్తిత్వాభివృద్ధి, పరిశోధన, ఆవిష్కరణలకు లైబ్రరీలు ప్రధాన కేంద్రాలుగా నిలుస్తాయని వక్తలు విద్యార్థులకు తెలియజేశారు. పెద్దపల్లిలోని ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ లైబ్రరీ వారోత్సవాలలో భాగంగా ఇండియన్ అసోసియేషన్ ఫెడరేషన్ వారి పిలుపుమేరకు లైబ్రరీ ఎగ్జిబిషన్‌తో పాటు పుస్తకాల ప్రదర్శన, అవగాహన కార్యక్రమాలు, ఎలక్యూషన్ పోటీలు వంటి అనేక కార్యక్రమాలు విద్యార్థుల్లో జ్ఞానపిపాసను పెంచే విధంగా చేపట్టారు. ఈ కార్యక్రమంలో పలువురు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. అనంతరం లైబ్రరీ యొక్క అవసరం, ప్రాధాన్యత, విద్యార్థుల కెరీర్ అభివృద్ధిలో దాని పాత్ర వంటి అంశాలపై నిర్వాహకులు విస్తృతంగా వివరించారు. ప్రతిరోజూ లైబ్రరీకి హాజరై నిరంతరం చదవడాన్ని అలవాటుగా చేసుకున్న విద్యార్థులను గుర్తించి, వారికి ప్రత్యేక బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకాడమీ డైరెక్టర్ అశోక్ కుమార్, ప్రిన్సిపాల్ డాక్టర్ మణి గణేష్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సురేష్, లైబ్రేరియన్ విజయ, బెనసిర్ ప్రధాన అతిథులుగా పాల్గొనగా, వివిధ విభాగాల అధిపతులు డాక్టర్ ఆరి ఫరాఫత్, పద్మిని, స్వాతి, లక్షి ్మ, అశోక్ రాజు రెడ్డి, చొప్పరి వంశీ, రామ్మూర్తి, వెంకటస్వామి, చంద్రశేఖర్, శ్రీనివాస్, నాగలక్షి ్మ, మమత, శ్రావణి, తదితరులున్నారు.

## సమాజ నిర్మాణానికి ఆధారస్తంభం పురుషులు

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

సమాజనిర్మాణానికి, కుటుంబ అభివృద్ధికి పురుషులు ఆధారస్తంభం లాంటివారని స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఆలియా మక్సుద్ అన్నారు. బుధవారం కళాశాలలో అంతర్జాతీయ పురుషుల దినోత్సవాన్ని నిర్వహించారు. కేకును కోసి, పురుష సిబ్బందిని సన్మానించారు. పురుష సిబ్బంది సేవలను అభినందిస్తూ ప్రిన్సిపాల్ వారికి బహుమతులను అందించారు. మహిళా సిబ్బందికి స్నేహితులుగా, మార్గదర్శకులుగా ఉంటూ కళాశాల అభివృద్ధిలో కీలక బాధ్యతలను నిర్వర్తిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు తిరుపతి, తిరుపతిరెడ్డి, రాజయ్య, జగన్, మజీద్, సాజీద్, మహిళా సిబ్బంది పాల్గొన్నారు.

## ఇందిరా గాంధీ జయంతి

**ఓదెల, ప్రభాతవార్త:**



ఓదెల మండలం కోలనూరు రైల్వే గేటు వద్ద ఇందిరా గాంధీ జయంతి ఘనంగా నిర్వహించినారు ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ఆమె ఫోటోకు పూలమాల వేసి నివాళులర్పించారు అనంతరం పెద్దపెల్లి మాజీ మార్కెట్ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ ఆనాడు ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో ఉత్తర తెలంగాణకు గుండెకాయ వంటి శ్రీరాంసాగర్ ప్రాజెక్టు స్థాపించి కాలువల ద్వారా రైతులకు ఎస్సారెస్పీ నీళ్లు ఇచ్చి రైతుల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిపోయిన గొప్ప వ్యక్తి ఇందిరా గాంధీ స్థానిక శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు నాయకత్వంలో ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి చెందుతుందని వారన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బొంగుని రాజయ్య గౌడ్ ఓదెల మల్లికార్జున స్వామి దేవస్థానండైరెక్టర్ జంగం కొమురయ్య యాదవ్ గాజుల శివశంకర్ జంగా తిరుపతి రెడ్డి కర్కా మోహన్ రెడ్డి వీర శంకరయ్య బండారి చంద్రయ్య ఒంటెల మోహన్ రెడ్డి రమణ రెడ్డి బైరి సంతు గాజుల వెంకటేష్ గుడి సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ను కలిసిన కరీంనగర్ అర్బన్ బ్యాంకు చైర్మన్ రాజశేఖర్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ని వారి నివాసం లో మర్యాదపూర్వకంగా కలిసిన కరీంనగర్ అర్బన్ బ్యాంక్ ఛైర్మెన్ కే.రాజశేఖర్,డైరెక్టర్ సాయి కృష్ణ. సందర్భంగా ఎమ్మెల్యే అర్బన్ బ్యాంక్ నూతన కార్యవర్గ సభ్యులకి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కుసరి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌ను కలిసిన అయ్యప్ప సమితి సభ్యులు

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

జగిత్యాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ని కలిసిన అయ్యప్ప సేవా సంఘం ట్రస్టు జగిత్యాల సభ్యులు. అయ్యప్ప దేవాలయంలోని మండల పూజా మరియు మకర జ్యోతి పూజలకు జగిత్యాల మున్సిపల్ తరపున లైటింగ్ సౌండ్ టెంట్ మరియు శానిటేషన్ ఏర్పాట్లు చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేయాగ సానుకూలంగా స్పందించారు ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో నాయకులు అడువల లక్ష ్మణ్, తిరుమలయ్యా, మనాల కిషన్, బండారు లక్షీ ్మ నారాయణ,తదితరులు పాల్గొన్నారు.

## సొసైటీలు సేవే లక్ష్యంగా పనిచేయాలి

ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

సొసైటీలు సేవే లక్ష ్యంగా పనిచేయాలని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారుఇస్లామిక్ వెల్ఫేర్ సొసైటీ సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ జమాత్ ఏ ఇస్లామీ హింద్ జగిత్యాల ఆద్వర్యం లో ఫారన్ క్లినిక్ ను ఫ్యామిలీ హెల్త్ కేర్ ను ప్రారంభించిన తెలంగాణ మైనార్టీ కమిషన్ చైర్మన్ తారీక్అన్వర్,జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి సొసైటీ సేవ లక్ష ్యం గా పని చేయాలి...మానవ సేవే మాధవ సేవ...ఉచిత వైద్య సేవలు చేయడం ద్వారా సమాజం లో గుర్తింపు..నియోజకవర్గం లో అందరి సంక్షేమం కోసం పని చేస్తా..హిందూ ముస్లిం బేధం లేకుండా అందరూ సమాజ అభివృద్ది కోసం పని చేయాలి..జగిత్యాల పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కోసం కృషి చేస్తున్న నిధులు కూడా మంజూరు అయ్యాయి..ఫారన్ క్లినిక్ అభివృద్ది కి తన వంతుగా కృషి చేస్తా అన్నారు ఎమ్మెల్యే.ఈ కార్యక్రమంలో జమాతే ఇస్లామీ స్టేట్ సభ్యులు అజారుద్దీన్,,డా. వేణు డా.సుమన్ నాయకులు అబ్దుల్ ఖాదర్ ముజాహిద్,ముస్లిం కమిటీ సభ్యులు బారీ మైనార్టీ నాయకులు జమాతే ఇస్లామీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


## ఘనంగా స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

**వీణవంక, ప్రభాత వార్త:**

వీణవంక మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎక్కటి రఘుపాల్ రెడ్డి ఆధ్వర్యంలో దేశ మాజీ ప్రధాని, స్వర్గీయ ఇందిరా గాంధీ 108 వ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలంతా ఇందిరా గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం పలువురు నేతలు మాట్లాడుతూ ఆమె ప్రధానిగా పని చేసిన కాలములో గరీబ్ హటావో పేరుతో పేదలకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిందని కొనియాడారు. అంతే కాకుండా ఆమె మన మధ్యలో లేక పోయిన కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రములో ఆమె పేరుతో ఇందిరమ్మ గృహాల నిర్మాణాలు కొనసాగిస్తున్నారని, ఆమె ఆశయ సాధనకు కార్యకర్తలంతా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ పిసిసి మెంబర్ కర్ర భగవాన్ రెడ్డి, మాజీ విండో చైర్మన్ గంగాడి తిరుపతి రెడ్డి, మాజీ మండల అధ్యక్షలు సాహెబ్ హుస్సేన్, చిన్నాల ఐలయ్య, సీనియర్ నేత గంగాడి రాజిరెడ్డి, మార్కెట్ డైరెక్టర్ లు సునీల్, శ్రీపతి రెడ్డి, రషీద్, ధర్మకర్త మధుకర్ రెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కో కోర్డినేటర్ బొంగోని ప్రశాంత్, నేతలు పత్తి సమ్మిరెడ్డి, శ్రీపాల్ రెడ్డి, జగన్ రెడ్డి, చొక్కారావు, గుంపుల గట్టయ్య, కొమురయ్య, సంపత్, గట్టయ్య, మోటం శ్రీనివాస్, సేవాదళ్ అధ్యక్షుడు ఆవాల రామకృష్ణ తో పాటు తదితరులు పాల్గొన్నారు

**-- అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పండ్ల పంపిణీ...**

వీణవంక మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు స్వర్గీయ దేశ ప్రధాని జయంతిని పురస్కరించుకొని అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు గోనెల సమ్మన్న పండ్లు పంపిణీ చేశారు.



## నిధుల మంజూరుకు కృషి చేయాలి

మైనార్టీ కమిషన్ చైర్మన్ కు వినతి

జగిత్యాల, బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణంలోని పురాతన మస్జీద్ ఏ పురాణిపేట కు నిధుల మంజూరుకు కృషి చేయాలని కోరుతూ మస్జీద్ కమిటీ అధ్యక్షులు ముజహిద్ ఆదిల్ రాష్ట్ర మైనార్టీ కమిషన్ చైర్మన్ తారిఖ్ అన్సారికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయనతో మాట్లాడుతూ గత 12 ఏళ్లుగా మస్జీద్ ఏ పురాణిపేట కు నిధుల మంజూరుకు ప్రభుత్వానికి, ప్రజాప్రతినిధులు, అధికారులు, మైనార్టీ కమిషన్ కు విన్నవించామని, మైనార్టీ కమిషన్ ప్రభుత్వానికి నిధుల మంజూరుకు ప్రతిపదించిన ఇప్పటికి నిధులు మంజూరు కాలేదన్నారు. ఇప్పటికైనా స్పందించి నిధులు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే జగిత్యాల పట్టణంలోని తీన్ ఖని చౌరస్తాలో 35 ఏళ్ల క్రితం మోలానా అబుల్ కలాం ఆజాద్ స్మారక చిహ్నాం ఏర్పాటుకు టెండర్లు కాగా, ఇప్పటికి ఎలాంటి ముందడుగు పడలేదని, స్మారక చిహ్నాం ఏర్పాటుకు కృషి చేయాలని, జాతీయ విద్యా దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించేలా చర్యలు చేపట్టాలని కోరారు.

## జగిత్యాల జిల్లా గౌడ సంఘం సభ్యుల వనభోజనాల కార్యక్రమం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





జగిత్యాల పట్టణంలోని శ్రీ గుట్ట రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో అత్యంత పవిత్రమైన కార్తీకమాసం చివరి వారంలో జిల్లా మాజీ గ్రంధాలయం సంస్థ చైర్మన్ గౌడ్ సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రముఖ వైద్యుడు డాక్టర్ గొల్లపల్లి చంద్రశేఖర్ మాదవి లత గౌడ్ దంపతులు భక్తులు లకు బుధవారం భోజనాలు ఏర్పాటు చేశారు. అనంతరం డాక్టర్ మాట్లాడుతూ కార్తీకమాసం శుభ సందర్భంగా నేల రోజుల నుండి భక్తులు అత్యంత భక్తి శ్రద్దలతో భగవంతుని ఆరాధలో నిమగ్నమైన ఉన్న సందర్భంగా భోజనాలు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. జిల్లాలో ఉన్న గౌడ సంఘం నాయకులు ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్నవారు ్ఛ రామచంద్రం గౌడ్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆనంద్ గౌడ్, రిటైర్డ్ సిఐ రాజమోళి గౌడు, డాక్టర్ జయంతి గౌడ్, డాక్టర్ రాజేందర్, డాక్టర్ గాయత్రి గౌడ్,సత్యనారాణ గౌడ్,శ్రీనివాస్ గౌడ్, మల్లేశం గౌడ్,సాయి గౌడ్,కొత్తకొండ గంగాధర్ గౌడ్,గొల్లపల్లి తిరుపతి గౌడ్,గొల్లపల్లి శ్రీకాంత్ గౌడ్ సల్లూరి రాజ గౌడ్

## హర్షవర్ధన్ కు మెరుగైన చికిత్స అందించాలని నిమ్స్ డైరెక్టర్ ను కోరిన మాజీ మంత్రి రాజేశం గౌడ్


జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త;



కరీంనగర్ జిల్లా మాజీ జెడ్పీ చైర్పర్సన్ తులా ఉమా బంధువు హర్షవర్ధన్ అనారోగ్యంతో బాధపడుతూ ప్రస్తుతం నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నేపథ్యంలో, వారి ఆరోగ్య పరిస్థితిని వ్యక్తిగతంగా తెలుసుకోవడం కోసం మాజీ మంత్రివర్యులు మరియు తెలంగాణ తొలి ఆర్థిక సంఘం చైర్మన్ జి. రాజేశం గౌడ్ , మాజీ జెడ్పీ చైర్పర్సన్ తులా ఉమా తో కలిసి నేడు నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ బీరప్ప ని వారి చాంబర్లో కలిసి మాట్లాడడం జరిగింది. ఈ సందర్భంగా హర్షవర్ధన్ చికిత్సలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా, అవసరమైన వైద్య సేవలను వెంటనే అందించాల్సిందిగా జి. రాజేశం గౌడ్ డాక్టర్ బీరప్ప ని కోరగా, డైరెక్టర్ బీరప్ప అత్యంత సానుకూలంగా స్పందించారు. హర్షవర్ధన్ ఆరోగ్యంపై వైద్య బృందం ప్రత్యేక దృష్టి పెట్టేలా తక్షణ చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. తరువాత, ఆసుపత్రి చికిత్స ఖర్చులకు అవసరమైన ఎల్.ఓ.సి మంజూరుపై కూడా జి. రాజేశం గౌడ్ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ ని ఫోన్ ద్వారా సంప్రదించి, హర్షవర్ధన్ పరిస్థితిని వివరించి త్వరితగతిన ఎల్.ఓ.సి జారీ చేయాల్సిందిగా అభ్యర్థించారు. దీనికి మంత్రి పొన్నం ప్రభాకర్ సానుకూలంగా స్పందించి, సంబంధిత అధికారులను వెంటనే ఆదేశించి వీలైనంత తొందరలో ఎల్.ఓ.సి మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజల ఆరోగ్య, అత్యవసర అవసరాల విషయంలో ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుండి స్పందిస్తోందని, ఈ సందర్భంలో కూడా అధికారులు మరియు ప్రభుత్వం చూపిన సహకారం అభినందనీయమని జి. రాజేశం గౌడ్ గారు తెలిపారు. ఈ సమావేశంలో తులా ఉమా , కుటుంబ సభ్యులు మరియు పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## జగిత్యాల జిల్లాను సందర్శించిన మైనారిటీ కమిషన్ చైర్మన్ తారిఖ్ అన్సారీస్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ఈ సందర్భంగా మైనార్టీ కమిషన్ చైర్మన్ మైనార్టీ రెసిడెన్సియల్ స్కూల్ లకు కావాల్సిన అన్నిరకాల మోళిక వసతుల కల్పన పైన మరియు మైనార్టీ స్కూల్లలో విద్యా, ప్రీ , పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్ లు, ఓవర్సీస్ పథకం, మైనార్టీ రెసిడెన్సియల్స్ స్కూల్లలో అందించే విద్యా, ఆహారం మరియు ఇతర వసతులపై, మైనార్టీ లకు సంబందించిన ఉపాధి అంశాలు, వివిధ పథకాల పారదర్శక అమలు పై వివరంగా చర్చించడం జరిగింది. మైనార్టీ ల సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్నా సంక్షేమ మరియు అభివృద్ధి పథకాలపైన, అభివృద్ధి పనులపై సమీక్షి ంచడం జరిగింది. పైన మరియు మైనార్టీ ల అభివృద్ధికి మైనార్టీ కమిషన్ ద్వారా అన్నిరకాల మద్దతుంటుందని చైర్మన్ తెలిపారు. అర్హులైన మైనార్టీ మహిళలకు కుట్టు మిషన్ లు అందిస్తామని చైర్మన్ తెలిపారు. మసీదులు, గ్రేవీ యార్డ్ ల పరిరక్షణ కోసం అన్ని రకాల మోళిక వసతులు వెంటనే కల్పించాలని మరియు మోజన్, ఇమామ్ ల జీతాలు సరైన సమయంలో అందేవిధంగా తగిన చర్యలు తీసుకోవాలని కోరడమైనది. మైనార్టీ ల సంక్షేమ మరియు అభివృద్ధి కోసం జగిత్యాల జిల్లాలో తీసుకుంటున్న చర్యలపై జిల్లా కలెక్టర్ ను ప్రత్యేకంగా ప్రశంసించి, జిల్లా యంత్రాంగం ను అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమం లో జిల్లా అదనపు కలెక్టర్ లు, జిల్లా అడిషనల్ ఎస్పీ, జిల్లా మైనార్టీ అధికారి మరియు తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ సిటిజన్స్ సంరక్షణ చట్టంపై సమగ్ర అవగాహన కలిగి ఉండాలి

అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే,జిల్లా కలెక్టర్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



సీనియర్ సిటిజన్స్ సంరక్షణ చట్టంపై సమగ్ర అవగాహన కలిగి ఉండాలనీ జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పేర్కొన్నారుబుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవంలోజగిత్యాల శాసనసభ్యులు సంజయ్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూవయో వృద్ధుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, వారికి అన్నివేళలా అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే తెలిపారు. జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ కుటుంబంలోని పిల్లలు మంచి మార్గంలో నడిచేలా గైడ్ చేయడంలో వయోవృద్ధులు కీలక పాత్ర పోషిస్తారని అన్నారు. వయో వృద్ధులు తెలియజేసిన సమస్యలలో జిల్లా యంత్రాంగం పరిధిలోని సమస్యలను సంపూర్ణంగా పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామనిజిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు బి. ఎస్ లత, బి. రాజ గౌడ్, జిల్లా సంక్షేమ అధికారి బోనగిరి నరేష్, డి.ఆర్.డి.ఓ రఘువరన్, డిప్యూటీ డి ఏం ఎచ్ వో శ్రీనివాస్,వయోవృద్ధులు, వయో వృద్ధుల ఆశ్రమాలు నిర్వహించు నిర్వాహకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి క్రీడాపోటీల్లో పతకాల పంట

ఈఏంఆర్ఎస్ మరిమడ్ల విద్యార్థుల ప్రతి అభినందించిన ప్రిన్సిపల్ రామ్ సూరత్ యాదవ్

కోనరావుపేటరూరల్, ప్రభాత వార్త:



జాతీయస్థాయి ఈఎంఆర్ఎస్ క్రీడా పోటీల్లో కోనరావుపేట మండలం మరిమడ్ల ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి 42 పతకాలను సాధించారు. ఒడిస్సా లోని రౌర్కెల్లో లో జరిగిన నాలుగవ జాతీయ ఈఎంఆర్ఎస్ క్రీడా మహోత్సవంలో తెలంగాణ జట్టు క్రీడా పోటీల్లో అదరగొట్టింది. దేశవ్యాప్తంగా 23 రాష్ట్రాల నుంచి వచ్చిన జట్ల మధ్య జరిగిన పోటీలో తెలంగాణ జట్టు ఈవెంట్స్ ఇండివిజువల్ ఈవెంట్స్ లో అద్భుతంగా రాణించి ఛాంపియన్షిప్ సైతం కైవసం చేసుకుందని పీఈటీ సుధాకర్ తెలిపారు. ఈ విజయాల్లో ఈ ఎం ఆర్ ఎస్ మరిమండ్ల స్కూల్ నుండి 37 మంది విద్యార్థులు పాల్గొనగా అందులో 21 పతకాలు మరిమడ్ల స్కూల్ విద్యార్థులు అందుకోవడం అని ప్రశంసనీయమనీ, ఈ పథకాల్లో 12 గోల్డ్,4 సిల్వర్,5 బ్రోన్జ్ మెడల్స్ సాధించారన న్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచి పత కాలను సాధించినా విద్యార్థులను ప్రిన్సిపల్ రామ్ సూరత్ యాదవ్, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## విద్యుత్ సర్క్యూట్ కాలిన పది క్వింటాల్ల పత్తి

**చిగురుమామిడి ప్రభాత వార్త :** చిగురుమామిడి మండలంలోని బొల్లోనిపల్లి గ్రామానికి చెందిన కౌలు రైతు గట్టు రాజేందర్ 2 ఎకరాలలో పత్తి పంట వేసుకున్నాడు. పంట చేతికి రాగానే పత్తి అంతా తీసుకొని వ్యవసాయ పొలం వద్ద భద్రపరుచు కున్నాడు. మొత్తం పత్తి అంతా ఒకేసారి కొనుగోలు చేయడానికి నిల్వ ఉంచుకున్నాడు. ఎప్పటిలాగే మంగళవారం రోజున వ్యవసాయ పొలం వద్ద ఉన్నటువంటి పత్తిని తగు రక్షణ జాగ్రత్తలు తీసుకొని ఇంటికి వచ్చాడు. బుధవారం ఉదయం రైతు వ్యవసాయ పొలం వద్దకు వెళ్లి చూడగా విద్యుత్ స్తంభం మీద మంటలు చెలరేగి సమీప దూరంలో ఉన్నటువంటి పత్తి మీద పడి కాలిపోతున్న దృశ్యం కనబడింది. అలా కాలుతూ కాలుతూ కరెంటు స్తంభం కూడా విరిగిపడింది. చూస్తుండగానే తను శ్రమించి పండించిన దాదాపు పది క్వింటాల్ల పత్తి కాలి బూడిద అయిపోయిందని రైతు గోళ్లుమన్నాడు. సంఘటన స్థలాన్ని విద్యుత్ శాఖ అధికారులు సిబ్బంది సందర్శించారు. రైతుకు జరిగిన నష్టాన్ని, ప్రమాదాన్ని అంచనా వేశారు. తాను శ్రమించి కౌలు తీసుకున్నటువంటి పత్తి పంట ద్వారా వచ్చిన దాదాపు పది క్వింటాల్ల పత్తి కాలి బూడిదైపోయిందని, తనకు నష్టపరిహారాన్ని అందించాలని, విద్యుత్ శాఖను సదరు రైతు, బొల్లోనిపల్లి గ్రామస్తులు కోరుతున్నారు.

## ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ఉచిత వైద్య సేవలు

మెట్ పల్లి,ప్రభాతవార్త:



కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ 108వ జయంతి సందర్భంగా పట్టణంలోని సాయి శ్రీనివాస హాస్పిటల్ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత వైద్య సేవలు అందించారు.ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేసారు.అనంతరం ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఆమె సేవలను కొనియాడారు.ఈకార్యక్రమంలో సాయి శ్రీనివాస హాస్పిటల్ చైర్మన్ అండ్ ఫౌండర్,రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ బిజ్జారపు శ్రీనివాస్, హాస్పిటల్ మేనేజ్మెంట్ అవుట్ల లక్ష్మణ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అబ్దుల్ హఫీజ్, కంభ సురేష్, డాక్టర్ వెంకట సాయి,ఆసుపత్రి సిబ్బంది నితిన్ కుమార్, శ్రీకాంత్, మణింద్ర ,మనిషా, సింధుజ,దీపిక, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంక్షేమానికి ఇందిరాగాంధీ కృషి చిరస్మరణీయం

జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి.




**మెట్ పల్లి,ప్రభాతవార్త:** భారత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ దేశంలో మహిళా సంక్షేమానికి చేసిన కృషి చిరస్మరణీయం అని జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి అన్నారు.ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా మహిళా కాంగ్రెస్ నూతనంగా ప్రవేశ పెట్టిన నారి న్యాయ్ పథకంలో భాగంగా జగిత్యాల జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి ఆధ్వర్యంలో,కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు ఆదేశానుసారం.. పట్టణంలోని 24వ వార్డులో మెటుపల్లి పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు 24వ ఇంచార్జ్ ఆదుర్తి హరిత ఆధ్వర్యంలో విద్యార్థినులకు బుధవారం సానిటరీ ప్యాడ్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ పథకం ద్వారా చదువుకునే విద్యార్థినులకు ప్రతి నెల సానిటరీ ప్యాడ్స్ పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.ఈకార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ నాయకులు అనిత,వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## సబ్ స్టేషన్ నిర్మాణానికి స్థల పరిశీలన

మెట్ పల్లి,ప్రభాతవార్త:



మండలంలోని రంగారావుపేట గ్రామంలో నూతన సబ్ స్టేషన్ నిర్మాణానికి విద్యుత్ శాఖ ఏడీఈ అమరెంధర్ పర్యవేక్షణలో బుధవారం స్థల పరిశీలన చేశారు.రంగారావుపేట,కేసీఆర్ తండా, ఏయస్సార్ తండా మూడు గ్రామాలను కలిపి సబ్ స్టేషను ఏర్పాటు కొరకు విన్నవించగా విద్యుత్ అధికారులు భూ పరిశీలన చేశారు.ఈకార్యక్రమంలో రంగారావు పేట మాజీ సర్పంచ్ యెల్ల చంద్రయ్య ,నాయకులు తెడ్డు వెంకటేష్ ,రాజు ,సంగెపు రమేష్,బందెల శంకర్,తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు

మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త :

టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు ఆదేశాల మేరకు పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో భారతదేశ ప్రథమ మహిళా ప్రధానమంత్రి, ఉక్కు మహిళ, స్వర్గీయ శ్రీమతి ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా కాంగ్రెస్ నాయకులు బుధవారం ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతు ఇందిరా గాంధీ నవంబర్ 19, 1917 సంవత్సరం భారతదేశంలోని అలహాబాద్ లో జన్మించారు చిన్నతనంలోనే తన తండ్రి జవహర్లాల్ నెహ్రూ సహకారం తో దేశ రాజకీయాల్లోకి ప్రవేశించి తనదైన ముద్ర వేశారని తెలిపారు. ఆమె బలమైన, దృఢ సంకల్పం కలిగిన నాయకురాలు జాతీయ కాంగ్రెస్ పార్టి తరపున ఆమె న్యాయకత్వంలో దేశ ప్రధాన మంత్రి పదవి లో ఉన్నప్పుడు బ్యాంకుల జాతీయీకరణ, హరిత విప్లవం , బంగ్లాదేశ్ విముక్తి యుద్ధంలో ఆమె పోషించిన పాత్ర వంటి ముఖ్యమైన సంఘటనలు ఆమె ధైర్యానికి సాహసానికి నిదర్శనం అన్నారు. 1984 అక్టోబర్ 31 న ఆమె హత్యకు



గురయ్యే వరకు దేశ చరిత్ర అత్యంత ప్రభావ వంతమైన నాయకులలో ఒకరిగా భారతదేశ భవిష్యత్తు ను రూపొందించడంలో ఆమె కీలక పాత్ర పోషించారన్నారు. దేశ ప్రజల మనసులో ఇప్పటికి ఎప్పటికి శాశ్వతంగ నిలిచి పోయారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ సేల్ జాయింట్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి, కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందే మారుతి,మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబ్బుదిన్ పాషా,మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ముల చిన్నారెడ్డి,మామిడి రాజశేఖర్ రెడ్డి,ఇప్పపెల్లి గణేష్, గోపిడి నరేష్,మొగిలి రాజేందర్,చిలువేరి గంగాధర్,కోరే రాజ్ కుమార్,శ్రీలోక్, సమీర్ సర్కార్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలపై అవగాహన సదస్సు సిడిపిఓ మణేమ్మ.

మెట్పల్లి అర్బన్,ప్రభాతవార్త :




బాల్య వివాహాలపై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఐసిడిఎస్ సీడీపీవో మణెమ్మ అన్నారు.మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలల్లో గర్ల్స్ హై స్కూల్, ఉర్దూ మీడియం, ఎన్ యు పి ఎస్ స్కూళ్లలో బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో భాగంగా ఐసిడిఎస్ సిడిపిఓ మణెమ్మ, జిల్లా బాలల పరిరక్షణ విభ్భాగ, అంగన్వాడి సూపర్వైజర్ లు అందరూ కలిసి బాల్య వివాహంపై అవగాహన కల్పించడం జరిగింది. బాల్య వివాహ చట్టం 2006, పోక్సో చట్టం 2012, మత్తు పదార్థాలు మాదకద్రవ్యాల పై అవగాహన కల్పించడం జరిగింది. బాల్య వివాహాల నిరోధక చట్టం 2006 ప్రకారం 18 సంవత్సరాల లోపు అమ్మాయికి 21 సంవత్సరంలోపు అబ్బాయికి వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని అందుకు రెండు సంవత్సరాల జైలు శిక్ష మరియు లక్ష రూపాయల వరకు జరిమానా విధించబడునని అదేవిధంగా బాల్యవివాహాల వల్ల పిల్లలకు భవిష్యత్తులో మానసిక శారీరక ఎదుగుదల ఆగిపోతుందని బాల బాలికలు మత్తు కి బానిస అవ్వడం, మొబైల్ ఫోన్స్ కి దూరంగా ఉండాలని అలాగే 18 సంవత్సరాల లోపు బాల బాలికలకి రక్షణ మరియు సంరక్షణ అవసరమైన పిల్లల కొరకు 24 గంటలు పనిచేసే ఉచిత అత్యవసర ఫోన్ సేవా సౌకర్యం చైల్డ్ హెల్ప్ లైన్1098,పోలీస్ 100, సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బాల్య వివాహాలు లేని భారత దేశం కోసం ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ పరిశీలకులు ప్రతిభ,స్కూల్ ప్రధానోపాధ్యాయులు కాంతార, అంగన్వాడీ టీచర్ నజీమా,పద్మ, శ్రీదేవి, సి హెచ్ విజయ లక్ష్మి, చైత్ర, విజయలక్ష్మి , తదితరులు పాల్గొన్నారు.

## ఆడపిల్లలు అన్నిరంగాల్లో ముందుండాలి

మండల వైద్యాధికారిని తాటిపర్తి శివాని.

**మెట్ పల్లి,ప్రభాతవార్త:**ఆడపిల్లలు అన్నిరంగాల్లో ముందుండాలని,విద్యార్థినిలకు ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు చేపడుతుందని మండల వైద్యాధికారిని తాటిపర్తి శివాని అన్నారు.మండలంలోని జాగ్గాసాగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మండల వైద్యాధికారి 2 డాక్టర్ తాటిపర్తి శివాని ఆధ్వర్యంలో బాల్య వివాహాలపై బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జగిత్యాల నుండి వచ్చిన జిల్లా బాలల పరి రక్షణ విభాగం నుండి చైల్డ్ లైన్ 1098 అధికారి రజిత గ్రామ ప్రజలకు, స్కూల్ లోని పిల్లలకు బాల్య వివాహంపై అవగాహన కల్పించడం జరిగింది.అలాగే పిల్లలకి బాల్య వివాహ చట్టం 2006, పోక్సో చట్టం 2012,మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల పై అవగాహన కల్పించడం జరిగింది.బాల్య వివాహాల నిరోధక చట్టం 2006 ప్రకారం 18 సంవత్సరాల లోపు అమ్మాయికి,21 సంవత్సరం లోపు అబ్బాయికి వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని ,అందుకు రెండు సంవత్సరాల జైలు శిక్ష, లక్ష రూపాయల వరకు జరిమానా విధించబడునని తెలిపారు.మండల వైద్యాధికారి శివాని మాట్లాడుతూ.. బాల్యవివాహాల వల్ల పిల్లలకు భవిష్యత్తులో మానసిక శారీరక ఎదుగుదల ఆగిపోతుందని, అలాగే ప్రభుత్వం నుంచి ఇచ్చే ప్రోత్సాహాలు కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ వంటి పథకాలు వర్తించవని,గ్రామపంచాయతీ పరిధిలో బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు చేసి పిల్లల సమస్యలను గురించి చర్చించి పిల్లలకు సమస్య ఉంటే



ఈ కమిటీ దృష్టికి తీసుకురావాలని కోరారు.అలాగే బాలబాలికలు మత్తు కి బానిస అవ్వడం, మొబైల్ ఫోన్స్ కి దూరంగా ఉండాలని, అలాగే 18 సంవత్సరాల లోపు బాలబాలికలకి రక్షణ, సంరక్షణ అవసరమైన పిల్లల కొరకు 24 గంటలు పనిచేసే ఉచిత అత్యవసర ఫోన్ సేవా సౌకర్యం చైల్డ్ హెల్ప్ లైన్1098, పోలీస్ 100, సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అనంతరం బాల్య వివాహాలు లేని భారతదేశ కోసం ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఐసీడీస్ సూపర్వైజర్ హేమలత ,జిల్లా పరిషత్ స్కూల్ హెడ్మాస్టర్ ప్రభాకర్, పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్,హెల్త్ సూపర్వైజర్ మహేశ్వరి,ఏఎన్ఎం లావణ్య, అంగన్వాడీ టీచర్స్ పూలమ్మ,శారద,ఆశ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## దేశ ప్రజలకోసం స్వపరిపాలన అందించిన గొప్ప నేత ఇందిరా గాంధీ

**.కోరుట్ల, ప్రభాతవార్త :** దేశ ప్రజలకోసం స్వపరిపాలన అందించిన గొప్ప నేత ఇందిరా గాంధీ అని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కృష్ణారావు అన్నారు. పట్టణంలోని జువ్వాడి భవన్ లో ఇందిరా గాంధీ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ భారత మాజీ ప్రధాని, భారతరత్న , ఉక్కు మహిళ, దేశాన్ని నడిపించిన చరిష్మా గల వివాదాస్పద రాజకీయ నాయకులలో ఇందిరా గాంధీ అగ్రగణ్యులన్నారు. 1959 లో భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షురాలు గా మొదలైన వారి ప్రస్థానం పేదరిక నిర్మూలన కోసం 20 సూత్రాల పథకాన్ని ప్రవేశపెట్టి దేశ ఆర్థిక పరిస్థితిని చక్కబెట్టిన గొప్ప సంఘ సంస్కర్త ఇందిరా గాంధీ అన్నారు . ప్రజా సంక్షేమం కోసం ప్రణాళికలు రూపొందించుకొని దేశ ప్రజల కోసం స్వపరి పాలన అందించిన గొప్ప నేత ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేసిన మహానీయురాలని,



.1984 అక్టోబర్ 31 న ఇందిరా గాంధీ తుది శ్వాస విడిచారన్నారు. భారతీయుల మహిళ కి రాజకీయ రంగంలో వారి శక్తి సామర్థ్యాలను తెలియజేస్తూ ,నాటికి , నేటికి దశ , దిశ చూయించిన గొప్ప మహిళా నాయకురాలని, ఇందిరా గాంధీ లేని లోటు తీర్చలేనిది అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అక్రమ పట్టా రద్దు చేయాలి

కలెక్టర్ కార్యాలయం ముందు సిపిఎం ధర్నా.

పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలి.

సిపిఎం పార్టీ ములుగు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు

తుమ్మల వెంకట్ రెడ్డి




**గోవిందరావుపేట ప్రభాతవార్త.** అక్రమ పట్టాను రద్దు చేయాలని, పేదలు నిర్మించుకున్న గుడిసెలకు వెంటనే పట్టాలి ఇవ్వాలని, సిపిఎం పార్టీ ములుగు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తుమ్మల వెంకట్ రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం ములుగు కలెక్టర్ కార్యాలయం ముందు సిపిఎం పార్టీ గోవిందరావుపేట మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా. తుమ్మల వెంకట్ రెడ్డి మాట్లాడుతూ గోవిందరావుపేట మండలం పసర నాగారం రెవెన్యూ పరిధిలో 40 ఎకరాల ప్రభుత్వ భూమిని ఓ మహిళ పేరున అక్రమంగా పట్టా చేయించుకున్నారని ఆరోపించారు. 30 ఎకరాల భూమిలో చిన్న సన్న కారు రైతులు సాగులో ఉండగా మిగిలిన 10 ఎకరాల భూమిలో 570 మంది నిరుపేదలు గుడిసెలు వేసుకొని గత ఐదు సంవత్సరాలుగా నివాసం ఉంటున్నారని తెలిపారు. ఈ భూమికి ఆ మహిళకు ఎలాంటి సంబంధం లేదని తెలిపారు. ఈ భూమిని కాజేయడం కోసం దొంగ డాక్యుమెంట్లు సృష్టించి ఏజెన్సీ చట్టాలను తుంగలో తొక్కి స్థానిక రెవిన్యూ అధికారులను ప్రలోభ పెట్టి అక్రమ పట్టా చేసుకున్నారని తెలిపారు. ఈ భూమిపై ఎవరికి ఎలాంటి హక్కు లేదని ఇది ప్రభుత్వ భూమి అని అన్నారు. పట్టా భూమి రికార్డులలో ఉన్న మహిళ ఏ ఒక్కరోజు కాస్తూ కబ్జాలో లేదని తెలిపారు. రెవిన్యూ అధికారులు పంచనామ నిర్వహించి ఇది ప్రభుత్వ భూమి అని ప్రకటించారని తెలిపారు. గతంలో ఉన్న కలెక్టర్ ఇన్చార్జి ఐటీడీఏ పీవో కృష్ణ ఆదిత్య ఇది ప్రభుత్వ భూమిగా ప్రకటించారని తెలిపారు . ఈ భూమిపై ప్రస్తుత పట్టాదారుకు ఎలాంటి సంబంధం లేదని జడ్జిమెంట్ ఇవ్వడం జరిగిందని అన్నారు. అంతేకాకుండా హైకోర్టులో సైతం కబ్జాదారులు వేసిన పిటిషన్ కొట్టివేశారని పేర్కొన్నారు. లాయర్ వృత్తిని అడ్డం పెట్టుకొని పేదలను రైతులను ఇబ్బందులు పెడుతూ చట్టాలకు విరుద్ధంగా ప్రభుత్వ భూమిని అక్రమంగా సొంతం చేసుకున్న కబ్జాదారుపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టపరంగా శిక్షి ంచాలని డిమాండ్ చేశారు. అలాగే పేదలు నిర్మించుకున్న గుడిసెలకు వెంటనే పట్టాలు జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ భూమి కోసం సిపిఎం ఇప్పటికే ఎన్నో సార్లు ఆందోళనలు చేసిన విషయాన్ని నాయకులు గుర్తు చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని అక్రమ పట్టాను రద్దుచేసి పేదలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు పొదిల్ల చిట్టిబాబు, తీగల ఆగిరెడ్డి, గొంది రాజేష్ ,రత్నం ప్రవీణ్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కలవల రవీందర్ ,మండల కమిటీ సభ్యులు కడారి నాగరాజు, బుర్ర శ్రీనివాస్ గౌడ్, శాఖ కార్యదర్శి శ్రీరామోజు సువర్ణ, చిన్నపెల్లి అశోక్, తిప్పర్తి సరళ ,కోయిల సులోచన, మన్సోజు బ్రహ్మాచారి, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భారత రత్న ఇందిరాగాంధీ జయంతి వేడుకలు



**మేడిపల్లి, ప్రభాతవార్త :** మండలకేంద్రంలోని మార్కెట్ కమిటీ కార్యాలయం లో ప్రభుత్వ విప్ ఆది శ్రీను ఆదేశాల మేరకు మండల అధ్యక్షుడ్డు రమేష్ రెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మెన్ మాధం వినోద్ ఆధ్వర్యంలో భారతరత్న ఇందిరాగాంధీ జయంతి వేడుకలు ఘనంగానిర్వహించారు. ముందుగా ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయ చరిత్రలో అద్భుత నాయకత్వగుణాలు ప్రదర్శించివిప్లవత్మకా నిర్ణయాలు తీసుకుందని, బ్యాంకుల జాతీయి కరణ, బంగ్లా విముక్తి, పేదరికనిర్మూలన కోసం చేసిన కృషి యువతకు స్ఫూర్తి దా యకమన్నారు. ఈ కార్యక్రమం లో మండల ప్రధానకార్యదర్శి చేపూరి నాగరాజు, మేదరి లాజర్, మార్గం నర్సా రెడ్డి, జలందర్ గౌడ్, స్వామిగౌడ్, ఉముల లింబాద్రి, ప్రేంసాగర్, రాజేష్, వేణు, స్వామి, జాఫర్, యూసుఫ్ లు పాల్గొన్నారు..

# వయోవృద్ధులే మనదేశానికి వెలకట్టలేని సంపద

జిల్లా సంక్షేమ అధికారి తుల.రవి.

హక్కులను ప్రతీ ఒక్కరు గౌరవించాలని సూచన.





**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం 2025 ను పురస్కరించుకొని "వయోవృద్ధులు స్థానిక ప్రపంచ చర్యను నడిపిస్తున్నారు. మా ఆశయాలు, మా శ్రేయస్సు, మా హక్కులు" అనే థీమ్ తో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ వారోత్సవాలు నిర్వహించడం జరుగుతున్నది. ఈ వారోత్సవాల్లో భాగంగా మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వయోవృద్ధులు ట్రాన్స్జెండర్ల సంక్షేమ శాఖ ములుగు ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ఏరియా ఆస్పత్రి నుండి కలెక్టరేట్ వరకు వయోవృద్ధుల హక్కులు, సంక్షేమం పై అవగా ర్యాలీని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా సంక్షేమ అధికారి తుల రవి పచ్చ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించడం జరిగింది. అనంతరం జిల్లాలోని వివిధ ప్రాంతాలనుండి విచ్చేసిన వయోవృద్ధులు, వివిధ సమన్వయ శాఖల సిబ్బంది ర్యాలీ పూర్తిచేసిన అనంతరం కలెక్టరేట్ ముందు మానవహారం ఏర్పాటుచేసి అంతా వయోవృద్ధుల సంక్షేమానికి కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేయడం జరిగింది. అనంతరం సంక్షేమాధికారి కార్యాలయం సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా సంక్షేమ అధికారి తుల రవి మాట్లాడుతూ... వయోవృద్ధులే మనదేశానికి వెలకట్టలేని సంపద అని, వారే మన భవిష్యత్తుకు బలమైన పునాది అని, అలాంటి వారిని బలహీనులుగా చూడకుండా వారి హక్కులను ప్రతీ ఒక్కరు గౌరవించాలి అని అన్నారు. ఉమ్మడి కుటుంబ వ్యవస్థ ఉన్న కాలంలో పెద్దలు అంటే సమాజంలో ఎంతో గౌరవం ఉండేదని, ప్రస్తుతం నేటి ఉరుకుల పరుగుల సమాజంలో వయోవృద్ధులు వృద్ధాశ్రమాల్లో ఉండే పరిస్థితి రావడం బాధాకరం అని అన్నారు. మన ములుగు జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవతో వయో వృద్ధులైన తల్లితండ్రులను పట్టించుకోని వారసుల నుండి పట్టాలను రద్దు చేసి మళ్లీ తిరిగి ఆ వయోవృద్ధులైన తల్లితండ్రుల పేరు మీదనే పట్టాలను మంజూరీ చేయడం జరిగిందని అన్నారు. వయోవృద్ధులపై ఎవరైనా వేధింపులకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తప్పవని అన్నారు. అనంతరం వయోవృద్ధుల సంక్షేమ ఫోరం జిల్లా అధ్యక్షులు పాశం రామ్మూర్తి మాట్లాడుతూ మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ ములుగు జిల్లాలో వయోవృద్ధుల సంక్షేమానికి తగిన చర్యలు తీసుకోవడం ఎంతో సంతోషకరం అని, వయో వృద్ధుల రక్షణ, పోషణ చట్టం ఏర్పాటులో కూడా వారి యొక్క సహకారం ఇదేవిధంగా ఉండాలని కోరారు. జిల్లా వయోవృద్ధుల సంక్షేమ శాఖ తరపున వయోవృద్ధులకు వివిధ అంశాల్లో క్రీడా పోటీలు, కవితా పోటీలు వంటివి ఏర్పాటుచేయడం జరిగిందని, వీటివల్ల వయోవృద్ధుల శారీరక, మానసిక ఉల్లాసానికి ఈ క్రీడలు,పోటీలు చాలా ఉపయోగపడతాయని అన్నారు. మాకు అన్ని విధాలుగా సహకరించి ఈ అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ వారోత్సవాలను జిల్లాలో విజయవంతంగా నిర్వహిస్తున్న జిల్లా సంక్షేమ అధికారి తుల రవి కి ఈ సందర్భంగా వయోవృద్ధుల సంక్షేమ ఫోరం ములుగు తరపున ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ముందుగా జిల్లా వైద్య.ఆరోగ్య సంక్షేమ శాఖ తరపున మెడికల్ క్యాంపు ఏర్పాటుచేసి వయోవృద్ధులకి నాడి పరీక్షలు నిర్వహించి అనంతరం మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వయోవృద్ధుల జిల్లా ఫోరం నాయకులు, డి సి పి ఓ ఓంకార్, వయోవృద్ధుల శాఖ ఇంచార్జ్ నాగేంద్ర, ఎఫ్ ఆర్ ఓ గణేష్, డి ఎం సి రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను పరమార్శ

మేడిపల్లి, ప్రభాతవార్త :



మండలంలోని దమ్మన్నపేట, కల్వకోట, తొంబర్ రావు పేట గ్రామాల్లోని పలు బాధిత కుటుంబాలను టిఆర్ఎస్ టిఆర్ఎస్పార్టీ వేములవాడ నియోజక వర్గ ఇంచార్జ్ చల్మెడ లక్ష్మీ ‌నరసింహారావు బుధవారం పరామర్శించారు. తొంబర్రావు పేట గ్రామంలో ఇటీవలా అనారోగ్యంతో మృతి చెందిన యాల రాజరెడ్డి, కల్వకోట లో రఫాహాద్ సతీమణి రహీంబీ మృతి చెందగా, దమ్మన్నపేట మాజీ సర్పంచ్ కాచర్ల సురేష్ కిడ్నీ సంబంధిత ఆపరేషన్ జరిగి ఇంట్లో విశ్రాంతి తీసుంటున్న వారిని పరామర్శించారు. ఆయన వెంట మండల అధ్యక్షులు క్యాతం సతీరెడ్డి, సీనియర్ నాయకులు నెల్లూట్ల ప్రభాకర్, అజితరావు, రాజేశ్వేరెడ్డి మాజీ ఎంపీటీసీ మకిలీ దాసు, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ ఆదిరెడ్డి,రాజేందర్, దేశావేణి కృష్ణలున్నారు.

# మద్యం దుకాణాలను జనావాసాల మధ్యలో ఏర్పాటు చేయవద్దు

అడ్డగూడూరు, నవంబర్ 19 ప్రభాత వార్త: నూతన టెండర్ల ద్వారా పొందిన మద్యం దుకాణలను పట్టణ కేంద్రంలోని జనావాసాల మధ్యలో ఏర్పాటు చేయవద్దని బిజెపి మండల పార్టీ అధ్యక్షులు ననుబోతు సైదులు యాదవ్ డిమాండ్ చేశారు. బుధవారం అడ్డగూడూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తహాశీల్దార్ కార్యాలయం ఎదురుగా మద్యం షాపులు ఏర్పాటు చేయడం వలన మండల కేంద్రానికి నిత్యం వివిధ గ్రామాల నుండి తహాశీల్దార్ కార్యాలయానికి, మీసేవ, సి.ఎస్.సి కేంద్రాలకు ప్రభుత్వ పనుల మీద వచ్చే ప్రజలు, విద్యార్థులు, మహిళలు అసౌకర్యాలకు గురవుతున్నారని, మందు బాబులు రోడ్లపై వాహనాలను నిలిపి, మద్యం సేవించి ప్రజలను, ఈ దారిలో వెళ్లే వారిని తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తూన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మద్యం దుకాణం వల్ల ప్రజలకు ఇబ్బందులు ఎదురవు తున్నాయని, ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయని వాపోయారు. మద్యం షాపులను జనావాసాలకు, ప్రభుత్వ కార్యాలయాలకు దూరంగా ఊరికి చివరన ఏర్పాటు చేసేలా ఎక్సైజ్ అధికారులు చర్యలు తీసుకోవాలని బిజెపి పార్టీ తరుపున డిమాండ్ చేస్తున్నామని అన్నారు.



# మాచన" కు గవర్నర్ ఎక్స్ లెన్స్ అవార్డు?

రాజ్ భవన్ కు ఆన్లైన్ నామినేషన్

**నల్గొండ టౌన్ నవంబర్ 19, ప్రభాతవార్త:** పొగాకు నియంత్రణ లో అసాధారణ కృషి కి గాను పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్మెంట్ డిటీ మాచన రఘునందన్ కు గవర్నర్ ఎక్సెలెన్స్ అవార్డు కు ఎంపిక అయ్యారు. 2020 నుంచి 2025 వరకు ఆయా రంగాల్లో విశేష కృషి చేసిన వారికి రాజభవన్ అవార్డుల ను ప్రకటించింది. ఇందులో భాగంగా..మాచన ను ఆన్లైన్ నామినేషన్ సమర్లించాల్సిందిగా రాజభవన్ అధికార వర్గాలు తనకు ఫోన్ చేసి చెప్పారని రఘునందన్ బుధవారం తెలిపారు. పొగాకు నియంత్రణ లో భాగంగా చేసిన, చేస్తున్న అసాధారణ కృషి తాలుకు సమగ్ర వివరాలను రఘునందన్ రాజభవన్ అధికారిక పోర్టల్ లో సమర్పించారు. రెండు దశాబ్దాల కు పైగా పొగాకు నియంత్రణ లో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన మాచన రఘునందన్ కు తెలంగాణ గవర్నర్ చేతుల మీదుగా 2026 జనవరి 26 న ఎక్స్ లెన్స్ అవార్డు ప్రదానం చేసే అవకాశం ఉంది.

